వైఎస్ జగన్‌పై మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

జగన్‌పై ఎన్నికల కమిషన్ సుమోటో కేసు పెట్టాలి : మంత్రి దేవినేని ఉమా డిమాండ్

చంద్రబాబు అభివృద్ధి కలలోకి వస్తే జగన్ చావడం ఖాయం : ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

మేం తలచుకుంటే ఒక్క రోజు కూడా

నడిరోడ్డుపై తిరగలేవ్




జగన్ దిష్టిబొమ్మను ఊరేగిస్తూ నిరసన తెలుపుతున్న చంద్రదండు నాయకులు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు పరిటాల సునీత, దేవినేని ఉమా మహేశ్వరరావు, జవహర్ మండిపడ్డారు. జగన్ ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

12

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 అనంతపురం

శనివారం 5 ఆగస్టు 2017



నేల తల్లి ఒడిలోకి చేరాల్సిన వేరుశనగ విత్తనాలు.. అంగళ్లకు చేరుతున్నాయి. వర్షాలు సకాలంలో కురిసి ఉంటే విత్తనం పడి.. పొలాలు పచ్చని పైర్లతో కళకళలాడేవి. కానీ తీవ్ర వర్షాభావంతో పొలాలు బీళ్లుగా మారాయి. ఆకాశం మేఘావృతం కావడమే కాని వర్షం మాత్రం కురవలేదు. రోజు మేఘాలను చూసి వర్షాలు పడతాయని పంట సాగుచేద్దామని ఖరీఫ్‌కు సిద్ధమైన రైతులకు చివరికి నిరాశే మిగిలింది. జూన్‌లో కురిసిన వానలకు అక్కడక్కడ విత్తనాలు వేసినా.. ఆ పంట కూడా ఎండిపోతోంది. విత్తనం వేసి కొందరు, వేయక కొందరు రైతులు నష్టపోతున్నారు. ఇక వేరుశనగ విత్తనం వేయడానికి అదునెళ్లిపోవడంతో వాటిని విక్రయించే పనిలో రైతులు పడ్డారు. గడచిన రెండు రోజులుగా వేరుశనగ విత్తనాన్ని సంచుల్లో నింపి పట్టణాల్లోని వ్యాపారుల వద్దకు తీసుకెళ్లి అమ్మేస్తున్నారు. ఈ దుస్థితికి వరుణుడు ముఖం చాటేయడమే కారణం.

ఏమిటీ దుస్థితి?



వర్షాభావంతో వేరుశనగకు ముగిసిన గడువు

విత్తనాలను అంగళ్లలో అమ్ముకుంటున్న రైతులు

కొన్న ధర కంటే తక్కువకే విక్రయం

వానలొచ్చి.. ఇప్పుడు విత్తినా ప్రయోజనం శూన్యం

12

విత్తనాలు అమ్ముతుంటే కళ్లలో నీళ్లు తిరిగాయి

గత యేడాది ఆగస్టు తర్వాత వానల్లేక వేరుశనగ పంట దెబ్బతిని, తీవ్రంగా నష్టపోయాను. ఈ యేడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురవడంతో ఆశలు పెంచుకున్నాం. అయితే జూలైలోనే వరుణుడు ముఖం చాటేయడంతో నిరాశే ఎదురైంది. వేరుశనగ సాగుకు సిద్ధం చేసుకుని గడువు ముగిసేంత వరకు వేచి చూసినా వర్షం కురవకపోవడంతో పొలంలో వేయాల్సిన విత్తనాలను అంగట్లో అమ్ముకునే పరిస్థితి వచ్చింది. నాలుగెకరాల పొలం ఉంటే ప్రారంభంలో కొద్దిపాటి వానకు రూ.20 వేలు ఖర్చు చేసి రెండెకరాలలో వేరుశనగ విత్తనం వేశాను. మరో రెండెకరాలలో వేయడానికి చదునుచేసుకుని విత్తనాలను సిద్ధం చేసుకున్నా వర్షాలు కురవకపోవడంతో సాగుచేయలేని పరిస్థితి నెలకొంది. వేరుశనగకు గడువు ముగియడం వల్ల విత్తనాలకు ఊజీపడుతుండడంతో ఇంటిలో ఉంచుకోలేక అంగట్లో విక్రయించాల్సి వచ్చింది. క్వింటాల్ విత్తనాలు రూ.8 వేలకు విక్రయించాను. పొలంలో వేయాల్సిన విత్తనాలను అంగట్లో అమ్ముకుంటుంటే కళ్లలో నీళ్లు తిరిగాయి. ఇక ప్రత్యామ్నాయ పంటలు సాగుచేద్దామన్నా ఇంత వరకు వాన పడలేదు.

\- లక్ష్మీనరసప్ప, రైతు, మడకశిర



వేరుశనగ విత్తనాన్ని తూకం వేసి అమ్ముతున్న దృశ్యం

మణికంఠ ఫ్రూటీ ఫ్రూటీ ఫ్యాక్టరీపై

విజిలెన్స్ ఆకస్మిక దాడులు



దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి...

దుర్గంధం నడుమ కలర్ చిప్స్ (చెర్రీ) తయారీ

అనధికారికంగా పరిశ్రమ నిర్వహణ

ఫ్యాక్టరీ సీజ్

వివరాలు 14 లో

పలువురు సీఐల బదిలీ 6

పొంచి ఉన్న..

తాగునీటి సమస్య



ఎస్ఎస్ ట్యాంకులో తగ్గిన నీరు

- 20 రోజుల్లో ఖాళీ కానున్న ఎస్ఎస్ ట్యాంకు
- ఇప్పటికే మూడు రోజులకొకసారి నీటి సరఫరా
- మున్ముందు మరింత ఇబ్బంది
- తుంగభద్ర జలాల విడుదలపైనే ఆశలు

రాయదుర్గం: పట్టణానికి సరఫరా అయ్యే తాగునీళ్లు కొన్ని రోజుల్లో పూర్తిగా ఖాళీ కానున్నాయి. దీంతో తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం కనిపిస్తోంది. మున్సిపల్ యంత్రాంగం మేల్కొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే రోజుకోసారి స్థానే మూడు రోజులకొకసారి నీళ్లు వదులుతున్నారు. పైగా గంట పాటు వదలాల్సిన చోట 40 నిమిషాలే వదులుతున్నారు. దీంతో తాగునీటి సమస్య సమీపిస్తోందనే సంకేతాలను అధికారులు పంపిస్తున్నారు.

135కు గాను 45 లీటర్లే..

70 వేల మంది వరకు నివాసముంటున్న రాయదుర్గం పట్టణంలో ఒక మనిషికి రోజుకు 135 లీటర్ల ప్రకారం ...మిగతా 6లో


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి ఆర్‌ఎం అంగీకారం

నేషనల్ మజ్దూర్ యూనియన్

అనంతపురం ప్రెస్‌క్లబ్ : జిల్లాలోని ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్‌ఎం అంగీకరించారని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి తెలిపారు. ఇటీవల అనంతపురం రీజినల్ ఆధ్వర్యంలో ఆర్‌ఎంకు సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. దీంతో ఆయన స్పందించి చర్చలకు పిలిచారని, ఈ సందర్భంగా ఈ మేరకు అంగీకరించారని తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించిన యూనియన్ రీజినల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాద కేసుల్లో సస్పెన్షన్ లిఫ్ట్ అయిన డ్రైవర్లను అదే డిపోల్లో పనిచేసేందుకు ఒప్పుకున్నారని తెలిపారు. డ్రైవర్లకు ఇచ్చిన సిక్ లీవులకు జీతాలివ్వనున్నారని, డబుల్ డూటీ చేసిన ఉద్యోగులకు బకాయిలతో సహా డబ్బు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అక్రమ సస్పెన్షన్లు విచారించి సంబంధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని తెలిపారన్నారు. మహిళా ఉద్యోగులకు నెలలో మూడు రోజులు లీవులు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. కారుణ్య నియామకాల ద్వారా చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు 15 రోజుల్లో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. సమావేశంలో నాయకులు ఏకే ఖాన్, చెన్నారెడ్డి, నాగరాజు, కర్నూలు రీజినల్ కార్యదర్శి మద్దిలేటి, అనంతపురం రీజినల్ కార్యదర్శి భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు ఎస్‌ఎస్ ట్యాంకు

ఎస్‌ఎస్‌ఆర్‌ను మార్చిన మంత్రిమండలి

గుంతకల్లు: పట్టణానికి తాగునీటిని అందిస్తున్న కొత్త సమ్మర్ స్టోరేజి(ఎస్‌ఎస్)ట్యాంకు నిర్మాణానికి సంబంధించి అదనపు ఖర్చును కాంట్రాక్టరుకు చెల్లించాలని రాష్ట్ర మంత్రి మండలి గురువారం నిర్ణయం తీసుకుంది. విజయవాడలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండాలో గుంతకల్లు సమ్మర్ స్టోరేజి ట్యాంకుకు సంబంధించిన ఓ అంశం చోటుచేసుకుంది. 2007లో కాంగ్రెస్ హయాంలో గుంతకల్లు పట్టణానికి తాగునీటి అవసరాలు తీర్చేందుకు 3,800 మిలియన్ లీటర్ల (380 కోట్ల లీ.) నీటి సామర్థ్యం కలిగిన ఎస్‌ఎస్ ట్యాంకు నిర్మాణానికి సంబంధించి రూ. 63 కోట్ల పనిని మెసర్స్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ (ఇండియా) లిమిటెడ్ అనే సంస్థకు అప్పగించారు. కాగా, పనుల నిర్వహణలో జాప్యం ఏర్పడడంతో ఇసుక కొనుగోలుకు సంబంధించి అదనపు మొత్తం తాము చెల్లించాల్సి వచ్చిందని, ఆ మొత్తం తమకు మంజూరుచేయాలంటూ ఆ నిర్మాణ సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు పబ్లిక్ హెల్త్ సీఈ సంబంధిత కాంట్రాక్టరుకు అదనంగా బిల్లు చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వానికి సిఫార్సుచేశారు. 2007-08 స్టాండర్డ్స్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్‌ఎస్‌ఆర్)కు అనుగుణంగా కాకుండా 2008-09 ఎస్‌ఎస్‌ఆర్ ప్రకారం బిల్లు చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. దీనిపై పరిశీలించిన మంత్రిమండలి ఆ మేరకు డబ్బు చెల్లించడానికి అంగీకారం తెలిపింది.



కుటుంబసభ్యులను ఓదారుస్తున్న మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యే ఉన్నం, భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పార్థసారథి

కన్నీటిసంద్రం నడుమ బాదన్న అంత్యక్రియలు

అంతిమ యాత్రకు తరలివచ్చిన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు

పరామర్శించిన మంత్రులు కాలవ, పరిటాల సునీత

గోళ్ల గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు

కళ్యాణదుర్గం టౌన్ : టీడీపీ నేత, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదన్న (63) అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామం కళ్యాణదుర్గం మండలం గోళ్లలో కన్నీటిసంద్రం నడుమ నిర్వ హించారు. గురువారం ఉదయం ఆయన గ్రా మంలో దారుణహత్యకు గురైన సంఘటన తెలి సిందే. అభిమాన నాయకుడి కడసారి చూపు కోసం జనం అంతిమయాత్రకు తరలివచ్చారు. ఉదయం నుంచే టీడీపీ శ్రేణులు, కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులతో పాటు మంత్రులు హాజరై బాదన్న భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, పార్టీ ముఖ్య నాయకులు ఉదయమే గోళ్ల గ్రామానికి చేరుకుని అంత్యక్రియల ఏర్పాట్లు పరిశీలించారు. మంత్రి కాలవ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పెనుగొండ ఎమ్మెల్యే పార్థసారధి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు, డైరెక్టర్ మద్దిలేటి, గడ్డం సుబ్రమణ్యం అంతిమయాత్రలో పాల్గొని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని బాదన్న కుటుంబీకులను ఓదార్చారు. అనంతరం గ్రామంలో అశేష జనవాహిని మధ్య అంతిమయాత్ర సాగి... అంత్యక్రియలు నిర్వహించారు. సాయంత్రం మంత్రి పరిటాల సునీత గోళ్ల గ్రామానికి చేరుకున్నారు. బాదన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. చిన్న కారణంతో హతమార్చడం దురదృష్టకరమన్నారు. కాగా అంత్యక్రియల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అంతిమయాత్రలో టీడీపీ నాయకులు మా రుతి చౌదరి, చౌళం మల్లికార్జున, ఆర్జీ శివ శంకర్, పాపంపల్లి రామాంజినేయులు, వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

బాదన్న కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి పరిటాల సునీత

కళ్యాణదుర్గం టౌన్ : ప్రశాంతతకు మారుపేరైన కళ్యాణదుర్గం ప్రాంతంలో టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదన్న హత్యకు గురికావడం దురదృష్టకరమని మంత్రి పరిటాల సునీత విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం బాదన్న కుటుంబాన్ని గోళ్ల గ్రామంలో పరామర్శించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. 30ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యేకు చేదోడు వాదోడుగా ఉన్న బాదన్న మృతి పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోతే ఆ బాధ ఎలా ఉంటుందన్నది తనకు తెలుసని, తన భర్తను కూడా కాంగ్రెస్ నాయకులు పొట్టన పెట్టుకున్నారన్నారు. ఇలాంటి తరుణంలోనే ధైర్యంగా ఉంటూ కుటుంబసభ్యులందరూ సమష్టిగా ముందుకు సాగాలన్నారు. టీడీపీ ప్రభుత్వం హత్యా సంఘటనలను ప్రోత్సహించదని, పదేళ్ల ప్రతిపక్షంలో బాదన్న లాంటి వారిని కాపాడుకున్నా... అధికారంలో ఉన్నప్పుడు కోల్పోవడం బాధాకరమన్నారు. వైసీపీ నాయకులు మళ్లీ హింసను ప్రారంభిస్తున్నారని, ఇందులో భాగంగానే బాదన్న హత్య చోటుచేసుకున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. బాదన్న హత్య ఘటనలో పాత్రధారులు ఎవరు, సూత్రధారులు ఎవరన్నది పోలీసు విచారణలో బహిర్గతమవుతుందన్నారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. శనివారం రోజున మధ్యాహ్నం ఆలయం మూసివేత ఉండదు. మధ్యాహ్నం పూజలు కొనసాగుతాయి. సాయంత్రం 4 గంటలకు పూజా కార్యక్రమాలు, స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. అనంతరం మహామంగళ హారతి.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 5 న శనివారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 నుంచి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం


కాల్ మీ డాడ్ అండ్ మామ్..
డోంట్ యూజ్ టెలుగు.

ఎస్టీ విద్యార్థులకు అవకాశం

బీఏస్ కింద 481 సీట్ల కేటాయింపు

10న దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు గడువు

అనంతపురం సెంట్రల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ విద్యార్థులకు సువర్ణావకాశం కల్పించింది. బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ పథకం కింద 481 సీట్లకు అనుమతి ఇచ్చింది. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 10న ఆఖరు తేదీగా ప్రకటించింది. అందులో భాగంగా 2017-18 ఏడాదికి సంబంధించి 3, 5, 8వ తరగతుల్లో ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో చదువుకోవడానికి అవకాశం కల్పించింది. ఇందులో సుగాలీలకు 313 సీట్లు, ఎరుకలకు 144 సీట్లు, ఇతర గిరిజనులకు 24 సీట్లు కేటాయించారు. అందులో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయనున్నారు. దరఖాస్తును స్థానిక పెన్నార్ భవన్‌లోని జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కార్యాలయంలో పొందవచ్చని గిరిజన సంక్షేమశాఖాధికారి కొండలరావు తెలిపారు. గిరిజన కులానికి చెందిన విద్యార్థులు అర్హులన్నారు. కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందని, బాలికలకు సడలింపు ఉంటుందన్నారు. జిల్లావాసులై ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, విద్యార్థి ఆధార్‌తో పాటు తల్లిదండ్రుల ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫొటోలు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపరిచిన పూరి దరఖాస్తును 10వ తేదీ సా యంత్రం 5 గంటలలోపు గిరిజన సంక్షేమశా ఖ కార్యాలయంలో అందించాలన్నారు. 19న లాటరీ పద్ధతిలో ఎంపిక జేప డతామన్నారు.

జెరూసలేం యాత్రకు

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సెంట్రల్ : రాష్ట్ర క్రిష్టియన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జెరూసలేం యాత్రకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖాధికారి బాబా తాజుద్దీన్ తెలిపారు. అర్హత కలిగిన యాత్రికులకు ఈ పథకం ద్వారా రూ.40 వేలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. పాస్‌పోర్ట్ కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 08554-246615, 7396284529 ఫోన్ నెంబర్లో సంప్రదించాలన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్ : స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి దిష్టిబొమ్మను హిందూ ధర్మ రక్షా దళ్ ఆధ్వ ర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా దళ్ నాయకు డు విశ్వశాంతి కిరణ్ మాట్లాడారు. తాడిపత్రి పరిధిలోని చిన్న పొడమలలో ప్రబోధానంద స్వామి కుమారులను బీజేపీలోకి చేర్చుకోవడాన్ని ఆయన ఖండించారు. త్రైతసి ద్ధాంతంపేరుతో ప్రబోధానందస్వామి భగవద్గీతలోని శ్లోకాలను మార్చి ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యానం రాసుకున్నార న్నారు. హిందూ దేవుళ్లను ఆయన తిడుతూ హైందవ, దే శ వ్యతిరేక భావాజాలాన్ని ప్రచారం చేస్తున్న వారిని ఎ లా బీజేపీలో చేర్చుకుంటారని ప్రశ్నించారు. వెంటనే త్రైత సిద్ధాంత స్థాపకుడి కుమారులను బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

సెలవులో సీఈ జలంధర్

అనంతపురం వైద్యం: హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ సీఈ జలంధర్ అనారోగ్యంతో ఈ నెల 8వ తేదీ వరకూ సెలవులో వెళ్లినట్లు తెలిసింది. అయితే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ సీఈ ఇన్‌చార్జి బాధ్యతలను ఎవరికీ అప్పగించలేదు. దీంతో ఆశాఖ అధికారులకు కూడా తెలియని పరిస్థితి. కేవలం సీఈ జలంధర్ అనారోగ్య పరిస్థితి దృష్ట్యా ఈ నెల 1 నుంచి 8వ తే దీ వరకూ సెలవులో వెళ్లినట్లు సీఎల్‌లో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

బాడుగకు
అనంతపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ మరియు లక్ష్మి స్కూల్ ఎదురుగా డబుల్ బెడ్‌రూం 2 కలవు. నార్త్‌ఫేస్ 24 వాటర్ సప్లై, పార్కింగ్ సౌకర్యం కలదు. బాడుగ - 5500/-. సెల్ : 8341919765.
AJA -389442

ఉద్యోగ అవకాశాలు
➺ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు అర్హులైన ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసీఏ, డిగ్రీ చేసిన గ్రాడ్యుయేట్స్ కావలెను. జీతం : 25 వేల నుంచి 30 వేల వరకు. ఇంటర్వ్యూ కొరకు సంప్ర **8688082681, 9014127168**
AJA-389299

కావలెను
దరూర్ గెస్ట్‌హౌస్, మారుతీ నగర్, 3వ క్రాస్ కార్నర్ బిల్డింగ్ రామ్‌నగర్, మెయిన్ రోడ్డు అనంతపురం నందు పని చేయుటకు బాయ్స్ కావలెను. సెల్ : 8500914455.
AJA - 397760

COMPUTER AT LOW COST
➺ Low Cost Computers @ 3,800/- Contact. Manasa Technology, Anantapuram. Ph. 08554-247180, 8885547180
AJA-397711

CHANGE OF NAME
POSINA JAGADEES REDDY (old name) residing at # D.No: 7-64, B-56, Dwarakavillas, KLD Road, Papampeta, Anantapur, 515004, A.P. Hence forth shall be known as **POSINA JAGADEESH REDDY** (New name) S/o POSINA RAMASUBBA REDDY.
AJA-4741

రియల్ ఎస్టేట్
➺ **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648
AJG-400460

S.S.C కానిస్టేబుల్స్ / ఆర్మీ ఉద్యోగాలు
యువకులకు త్వరలో 71,000 S.S.C కానిస్టేబుల్ ఉద్యోగాలు. ఆర్మీ సెలెక్షన్స్ కలవు. **అర్హత:** 10th/ఇంటర్, **వయస్సు:** 18-23, **ఎత్తు:** 165-168, ఆన్‌లైన్ చేయబడును. హాస్టల్+జిమ్. **స్టార్ కోచింగ్ సెంటర్,** నంద్యాల, సెల్: **87908 44959**
AJL-371680

WANTEED
Continental Group Need Staff. Qlf. : B.Com., B.Sc., B.B.M., B.Z.C., B.Tech., MBA, Diploma & Pharmacy. 18-26 (Males) Earn : 12,000/- + Hostel, 9912015807
AJC-000

WANTED
నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పనిచేయుటకు 26 సం॥లోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q :10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమా నో ఫీజు, ఫ్రీ రూమ్. సెల్ :8688427370
Ajc-397113

కావలెను
అనంతపురంలో విద్యుత్ నగర్ సర్కిల్‌లోని పాలి క్లీనిక్ నందు పనిచేయుటకు **ANM** నర్సులు కావలెను. సెల్ : 8520052424, 9515634742.
AJA-Sudha

సినిమా ఆహ్వానం
ఒక్క ఛాన్స్ అంటూ అవకాశం కోసం, ఆశయ సాధన కోసం ఆరాటపడుతున్న అందరికీ ఇదే మా ఆహ్వానం. సెల్: 9704624424, 7981434774.
AJA - 397608

జస్మిత మిలటరి అకాడమి
మా ఆర్మీ కోచింగ్ నందు **ARMY, BSF, CRPF, CISF, SSB** శిక్షణ ఇవ్వబడును. వివరాలకు జస్మిత మిలటరి అకాడమీ, కందికుంట కాలనీ, కదిరి. సెల్ : 9553437839.
AJA-397609

CHANGE OF NAME
NARPALA SAPTHAGIRI REDDY (old name) residing at # 6-3-192, Ram Nagar, Anantapur 515001 A.P. Hence forth shall be known as **NARPALA SAPTAGIRI REDDY** (New Name) S/o NARPALA YERRAPA REDDY
AJA-4741

గోల్డ్ ఫైనాన్స్
బంగారం బ్యాంకులలో గాని, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో గాని తాకట్టులోనికి విడిపించి మేమే కొనబడును. సంప్రదించండి. సెల్: 9550026206.
AJA -389444

WANTED
అనంతపురం పట్టణంలో సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ (బాయ్స్ & గర్ల్స్) ఎలక్ట్రికల్ ప్లంబింగ్, పెయింటింగ్ & బేల్దారి వర్క్స్) లేబర్ కాంట్రాక్ట్స్ కావలసిన వారు వెంటనే సంప్రదించండి. రవితేజ మ్యాన్‌పవర్ సెక్యూరిటీ సర్వీసెస్, డోర్.నెం 15-841, 1వఫ్లోర్, టకాయ్ టవర్స్ ఎదురుగా, శ్రీకంఠం సర్కిల్, అనంతపురం. సెల్ : 9550437944.
AJA-Baba

ఉద్యోగావకాశాలు
➺ **Good chance** for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648
AJG-400461

LOANS
★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. **Ph: 8054189600** AJH-278

WANTED
Wanted Young & Dynamic experienced will capable to speak in English. Work as a Pro's immediately. Maruthi Academy, TPT, Cell : 98853 30360.
AJT - 393264

ఆదిత్య లోన్ సర్వీసెస్
ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, డాక్టర్లకు వ్యక్తిగత, బిజినెస్, ఇల్లు/స్థలం కొనుగోలు, నిర్మాణం, మార్టిగేజ్ లోన్లు అర్జంటుగా 1 లక్ష నండి 5 కోట్ల వరకు బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్‌ల ద్వారా ఇప్పించబడును. సంప్ర. **9963365449.**
AJA-397658

బాడుగకు
అనంతపురం - కళ్యాణదుర్గం రోడ్డులోని ద్వారక విలాస్ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాటు, మంచినీటి సౌకర్యం, కారు పార్కింగ్, ఇంటిరియల్ డిజైన్‌తో ఇల్లు బాడుగకు కలదు. సెల్ : 9885184900.
AJA - Satish

శ్రీ గాయిత్రి దేవి జ్యోతిష్యాలయం
గాయిత్రి దేవి ఉపవాసకులు పండిట్ ఎస్.వి. శాస్త్రి గారు గత 40 సం.లుగా అనంతపురం పట్టణంలో స్థిరంగా ఉంటున్నారు. మీ బొటనవేలి ముద్ర, హస్తరేఖలు, ముఖ లక్షణం, పోటో చూసిన వెంటనే భవిష్యత్ చెప్పబడును. వ్యాపారంలో లాభనష్టాలు, ఉన్నత విద్య, ఉద్యోగం, ప్రేమ వివాహం, ఆరోగ్యం, ప్రమోషన్, స్థాన మార్పిడి, విదేశీయానం, దాంపత్య సమస్యలు, సంతానం, ఇంట్లో అశాంతి, మనశ్శాంతి లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు ఇంకా స్త్రీ పురుషులకు ఎటువంటి సమస్యలకైనా శ్రీ గాయిత్రి దేవి పూజచేసి 9 రోజులలో శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్రః అన్నపూర్ణ లాడ్జ్, రూ.నెంబరు 101, రాజు రోడ్డు, అనంతపురం. సెల్: **94405 32926**
AJA- ATP

PART/FULL TIME
WELCOME TO INCREDIBLE BUSINESS OPPORTUNITY (PART/FULL TIME). Call Me : 9441066763, 9704471334.
AJA-1029

LOANS
● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

అనంతపురం స్పోర్ట్స్ : ప్రకాశం జిల్లా ఒంగోలులో సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో జరుగు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనే అనంతపురం సాఫ్ట్‌బాల్ జట్లను శుక్రవారం స్థానిక విన్సెంట్ మైదానంలో ఎంపిక చేశారు. సెలెక్షన్స్‌కు జిల్లా వ్యాప్తంగా 160 మంది హాజరయ్యారు. ఏపీ సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి వెంకటేశులు, సంయుక్త కార్యదర్శి రామకృష్ణ, పీటీటీ సంఘం కార్యదర్శి ప్రభాకర్, విజయనగరం సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి సత్యనారాయణ సెలెక్షన్స్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఎంపికైన జట్టు సభ్యులను ప్రకటించారు.

బాలికల జట్టు: షకీల, లావణ్య, పవిత్ర, జయశ్రీ, వెన్నెల బాయి, మాధవి, శిల్ప, దుర్గాభవానీ, అంకిత, జ్యోతి, రాజ్యలక్ష్మి, చంద్రిక, కవితాబాయి, శిరీసాబాయి, గౌతమి, స్పందన, శ్రావణి, టీ శ్రావణి

బాలుర జట్టు: మధు, వినోద్, మహేష్, అమర్‌సింగ్, నితీష్, భానుదత్త, గోవర్ధన్, విజయ్, శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, యోగేష్, జయచంద్ర, లక్ష్మికల్యాణ్, గోకుల్, హరికృష్ణ, సందాప్‌రాజ్, పవన్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ కోచ్‌లు జగదీష్, ఓబులేసు పాల్గొన్నారు.

10న సిటీ చాంపియన్స్ టోర్నమెంట్

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రైవేట్ స్కూల్స్ పీఈటీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న స్థానిక ఇండోర్ స్టేడియంలో సిటీ చాంపియన్స్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, మురళీకృష్ణ, కోశాధికారి నారాయణరెడ్డి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 15 ఏళ్ల లోపు ప్రైవేట్ విద్యాసంస్థల్లోని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. కబడ్డీ, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, చెస్ పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 9లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 9985306643, 9515377772, 8500077011 సంప్రదించాలన్నారు.

వైద్య వృత్తిలో ఆవిష్కరణల దిశగా రాణించాలి

నూతన మెడికోలకు ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు హితబోధ

అనంతపురం వైద్యం : వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, అలాంటి వైద్య విద్యను అభ్యసించేందుకు చేరిన ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు ఆకాంక్షించా రు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్‌లో చేరిన మెడికోలకు వైద్య వృత్తి ప్రాముఖ్యత, పాటించాల్సిన నియమాలు, మానవత్వపు వైద్యం అనే అంశపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అభయ ఫౌండేషన్ ఫౌండర్ సుంకు బాలచందర్ నూతన వైద్య విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా ప్రత్యేక శ్రద్ధతో వైద్యవిద్యను అభ్యసించాలని సూచించారు. వైద్య వృత్తిలో పలు ఆవిష్కరణలు కనుగొనే గుర్తింపు వైద్యులుగా రాణించాలన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడంతో పాటు వైద్యవృత్తి పూర్తయిన తరువాత నీతి, నిజాయితీగా వృత్తి ధర్మాన్ని పాటించాలన్నారు. పేద ప్రజలకు మానవత్వంతో వైద్యమందించే దిశగా కృషి చేయాలన్నారు. వైద్య విద్యార్థులందరూ స్నేహభావంతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉష, ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సాయిలత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ఆదిరెడ్డి పరదేశినాయుడు, శ్రీకృష్ణశశి పాల్గొన్నారు.

పక్కా ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లి, చిన్నంపల్లి, యాటకల్లు గ్రామాల్లో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ రామమోహన్‌లు పక్కా ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చేపట్టిన ప్రజాసాధికారిక సర్వేలో ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు అందజేసిన వారి జాబితాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేసేందుకు ఈ గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వామ్మో... క్రూర మృగాలు!

జనావాసాల్లోకి అడవి జంతువులు
భయాందోళనలో ప్రజలు

కళ్యాణదుర్గం రూరల్: ఊర్లకే కాదు... అటవీ ప్రాంతంలో కూడా కరువే. క్రూర మృగాలు జనావాసాల్లోకి చొరబడుతున్నాయి. అదును చూసి దాడులు చేస్తున్నాయి. పంట పొలాలకు కాపలాగా వెళ్లాలన్నా, చివరికి బహిర్భూమికి వెళ్లాలన్నా భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో చోటుచేసుకున్న ఎలుగుబంట్లు, చిరుతల దాడులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ ప్రాంతంలో సరైన ఆహారం, నీరు దొరకకపోవడంతో ఎలుగుబంట్లు, చిరుతలు గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయి. పట్టణ శివార్లలోని మారెంపల్లిలోను, కోట వీధిలోను, బాలికల వసతి గృహం వద్ద నిత్యం చిరుతలు సంచరిస్తున్న సంఘటనలు కోకొల్లలు.

జూలై 19న దాసంపల్లికి చెందిన ఎర్రిస్వామి పశువుల మేతకు వెళ్లగా, అతనిపై ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. జూలై 21న వెంకటంపల్లిలో బహిర్భూమికి వెళ్లిన వెంకటేశులుపై ఎలుగుబంటి దాడిచేయడంతో తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. జూలై 31న భట్టువానిపల్లిలో ఓ పొలంలోని పనులు చేస్తున్న రైతులను భయభ్రాంతులకు గురిచేసి ఆలయంలోకి చొరబడి తలదాచుకున్న



సంఘటన నెలకొన్నాయి. ఇదే కోవలో గతంలో ఎన్నోమార్లు ఎలుగుబంట్లు దాడిలో ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇక పట్టపగలే చిరుతల సంచారంతో పట్టణంలోని పలు కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

జూలై 20న హులికల్లులో అక్కులప్ప అనే రైతుకు చెందిన మేకల మందపై చిరుత దాడిచేసి ఒక మేకను చంపేసింది. పట్టణ శివార్లలోని మారెంపల్లిలో చిరుతలు మేకలను, ఎనుము దూడలను చంపేసిన సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. పశువుల మేత కోసం కొండ ప్రాంతాలకు వెళ్లాలన్నా, మేకలను మేపు కోసం తీసుకెళ్లాలన్నా, చివరకు గ్రామ శివార్లలో బహిర్భూమికి వెళ్లాలన్నా భయపడాల్సిన దుస్థితి నెలకొంది.

దీనికితోడు తరచూ చేతికి వచ్చిన పంటను అడవి పందులు నాశనం చేయడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అరకొరగా నష్ట పరిహారం చెల్లిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. అసలు జనావాసాల్లోకి అడవి జంతువులు ఎందుకు వస్తున్నాయన్న దిశగా ఆలోచన చేసే వారు కరువయ్యారు. అటవీ ప్రాంతాల్లో సైతం కరువు నెలకొనడం, వర్షాభావ పరిస్థితులతో కనీసం వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమకూర్చడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమయ్యారా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా అడవి జంతువుల వరుస దాడులతో పలువురు గాయాలపాలు కావడం, ఆర్థికంగా భరోసాను ఇస్తున్న మేకలు, గొర్రెలు, పశువులను కోల్పోవడం జరుగుతోంది. అడవి జంతువుల ఆకలి తీర్చకపోతే నష్టపోయేది మనమేనన్న విషయాన్ని గ్రహించి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 40, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 20, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : ఫిదా, వెంకటేశ్వర : వాసుకి
నూర్‌ముబారక్ : గౌతమ్‌నంద

పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తాం



గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ రఫీక్ అహ్మద్

కంబదూరు: ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా ఉన్నతాధికారులు కృషిచేస్తున్నారని, అందుకోసమే ప్రతి పంచాయతీలోను పక్కా గృహాల మంజూరుపై గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రఫీక్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కురాకులపల్లిలో ఎన్టీఆర్ గృహనిర్మాణాల మంజూరుపై జరిగిన గ్రామసభకు తహసీల్దార్‌తో పాటు పలుశాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ఎన్టీఆర్ పక్కా గృహాలను మంజూరుచేస్తామన్నారు. అర్హులందరూ ఆయా గ్రామసభలకు హాజరై అర్జీల రూపంలో విన్నవించుకోవాలన్నారు.

ఆధార్ అనుసంధానంపై గ్రామసభలు

శెట్టూరు: మండల పరిధిలోని పెరుగుపాళ్యం, ములకలేడు గ్రామాల్లో శుక్రవారం ఆధార్ అనుసంధానం కొరకు ఉపాధి సిబ్బంది గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభలో ఏపీఓ సుధాకర్‌బాబు, టెక్నికల్ అసిస్టెంట్ రాధాకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీల యొక్క బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాని వారి వివరాలను సేకరించి జాబితాలను తయారుచేసి కూలీల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పలువురి కూలీల ఆధార్ కార్డులను సేకరించి బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేశారు.



పెరుగుపాళ్యంలో గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

బాదన్న మృతికి
పలువురి సంతాపం

కళ్యాణదుర్గం టౌన్: టీడీపీ నాయకులు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదన్న (63) మృతి టీడీపీకి తీరని లోటని స్థానిక ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. సౌమ్యుడిగా ఉంటూ టీడీపీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడే వాడని, చిన్న తగాదాతో ఆయనను హతమార్చడం దురదృష్టకరమన్నారు. బాదన్న కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యేలు శారదాంబ, బీసీ గోవిందప్ప, టీడీపీ నాయకులు చౌళం మల్లికార్జున, ఆర్‌జీ శివశంకర్, పాపాపంల్లి రామాంజినేయులు, దొడగట్ట నారాయణ, వైపీ రమేష్, బీకే గోవిందప్ప, కొల్లప్ప, కొల్లాపురప్ప, రాయల మంజునాథ, నాగిరెడ్డిపల్లి వెంకటేశులు, జడ్పీటీసీ మల్లికార్జున, ధనుంజయ, బీకేహెచ్ రాజగోపాల్, పిట్టి తిమ్మారెడ్డి, రామమోహన్ చౌదరి, కంబదూరు శ్రీరాములు, గురుప్రసాద్, రామరాజు, డీకే రామాంజినేయులు, డిష్ మురళి, తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోలీసుల వాహన తనిఖీలు



వాహన తనిఖీ చేపడుతున్న పోలీసులు

శెట్టూరు: మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ కుళ్లాయప్పలు వాహనాల తనిఖీ చేపట్టారు. కారు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని డ్రైవర్లకు సూచించారు. సీటుబెల్టు ధరించి సురక్షిత ప్రయాణాలు చేయాలన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు పరిమితి వేగంతో వాహనాలను నడపాలని, అతివేగం ప్రమాదకరమన్నా రు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రహదారి నిబంధనలు పాటించని వారు ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష





కళ్యాణదుర్గం, కంబదూరులో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కళ్యాణదుర్గం రూరల్: ముర్రుపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని, బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇస్తే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని అంగన్‌వాడీ కార్యకర్త పాతక్క పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలలో, రాచప్పబావిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భవతులు, బాలింతలకు, కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారంగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, లక్ష్మి, బీ.ఎం. శిరీష, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు (కర్తనపర్తి): తల్లిపాలతోనే బిడ్డకు పునర్జన్మను ఇస్తామని, తల్లిపాల ప్రాముఖ్యతను చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఇన్‌చార్జ్ సీడీపీఓ హేమ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కర్తనపర్తి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ సీడీపీఓ మాట్లాడుతూ తల్లిపాలలో అనేక పోషక విలువలు ఉంటాయని, బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కర్తనపర్తి అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు, ఎంపీటీసీ రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల పరిధిలోని కరిగానపల్లిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు సూపర్‌వైజర్ ఓబుళమ్మ తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ముగ్గురు గర్భిణీలకు సీమంతాలను చేపట్టామన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించడం లేదని తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడతామని సర్పంచ్ చిత్రలింగకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది కవిత, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతం



వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

కళ్యాణదుర్గం రూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సరస్వతి విద్యామందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. శ్రీ సరస్వతి విద్యామందిరం సభ్యులు నాగవేణి రంజిత్‌కుమార్‌ల సౌజన్యంతో నిర్వహించిన వరలక్ష్మి వ్రతంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. అష్టైశ్వర్యాలతో పాటు పసుపు, కుంకుమలతో పలు కాలాల పాటు వర్ధిల్లాలని అమ్మవారిని కోరుతూ వరలక్ష్మి వ్రతం చేపట్టారు. అదేవిధంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర విద్యాలయం, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో జరిగిన వరలక్ష్మి వ్రతంలో పెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

కుందుర్పి: మండలంలో ఇల్లు నిరుపేదలను గుర్తించి పక్కా గృహాలను మంజూరుచేస్తామని ఎంపీడీఓ నాగరాజు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బెస్తరపల్లి, తెనగల్లు, తూమకుంట గ్రామసభలు నిర్వహించారు. బెస్తరపల్లిలో 79మందికి ఇల్లు మంజూరుచేయాలని దరఖాస్తులు రాగా 39మంది మాత్రమే అర్హులుగా గుర్తించామన్నారు. అదేవిధంగా తెనగల్లులో 51మంది దరఖాస్తులు అందజేయగా, వీరిలో 29మంది అర్హులన్నారు. ఎనుములదొడ్డిలో కూడా గ్రామసభను నిర్వహించాల్సి ఉండగా, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వాయిదా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ విజయ్‌కుమార్, సర్పంచ్‌లు రాఘవేంద్రబాబు, కృష్ణవేణి, నాయకులు మల్లిఖార్జున, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం


ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సనావుల్లా

కణేకల్లు : వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ సనావుల్లా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించి పలు విషయాలను వివరించారు. రైతులు పంటల సాగుకు ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని, దాని ప్రకారం ఏ పంట సాగు చేయాలో ముందుగానే తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ దాటిపోయినందున వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయంగా ఉలవలు, సజ్జ, పెసలు వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు వాడి పంటలను అభివృద్ధి పరచుకోవాలని కోరారు. మాగాణి భూముల రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడినిచ్చే శ్రీవరి పంటను సాగు చేయడంతో పాటు డ్రమ్ సీడర్ సాగుపై దృష్టిసారించాలన్నారు. సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, విత్తనశుద్ధి చేసుకోవడం వల్ల చీడపురుగులను ఎలా నివారించవచ్చుననే విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్‌కుమార్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మద్దానేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభం



ప్రతిష్ఠకు సిద్ధమైన మద్దానేశ్వరస్వామి ఆలయం

బొమ్మనహాళ్ : మండలంలోని ఉంతకల్లులో జీర్ణోద్ధరణకు గురైన మద్దానేశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ పూజలను శుక్రవారం ప్రారంభించారు. వేదపండితులు రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రతిష్ఠ హోమం, గణేశ హోమం, వాస్తు హోమం నిర్వహించారు. సాయంకాలం ప్రతిష్ఠ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. యువకులు, భక్తులు డప్పువాయిద్యాలతో ప్రత్యేకంగా అలంకరించిన విగ్రహాలను గ్రామవీధులలో ఊరేగించారు. భక్తులు పసుపు, కుంకుమలు, టెంకాయలు సమర్పించి స్వామివారి విగ్రహం దర్శనం చేసుకున్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించండి



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ పరిధిలోని ఉద్దేహాళ్, గోవిందవాడ గ్రామాల్లోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యులు గౌతమి, ఈరణ్ణ తెలిపారు. గోవిందవాడలో 482 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. ఉద్దేహాళ్‌లో ప్రాథమిక, డీపెప్, గుడ్‌షెపర్డ్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 1065 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పెద్దన్న, ఈశ్వరగౌడ్, చంద్రశేఖర్, దిలీప్, ఇందిరమ్మ, మీనాకుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు బాబురాజు, క్రిష్ణవేణి, రమేష్ సీహెచ్‌వోలు లోకనాథ్, ప్రదీప్‌కుమార్, సరోజ పాల్గొన్నారు.

ఊరిస్తున్న ధర... వేధిస్తున్న భూగర్భజలాలు

త్రిశంకు స్వర్గంలో టమోటా రైతు



అరకొర నీటితోనే సాగుచేసిన టమోటా పంట

బ్రహ్మసముద్రం: రైతన్నకు కష్టనష్టాలే మిగులుతున్నాయి. ఓ వైపు వర్షాభావ పరిస్థితులు, మరో వైపు ఎండుతున్న బోర్లతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వర్షాభావంతో వేరుశెనగ పంట సాగును వదిలేసి, కొద్దోగొప్పో వచ్చే నీటితో టమోటా పంటను సాగుచేసి అప్పుల నుంచి గట్టెక్కుదామనుకున్న రైతన్నకు భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లలో నిలిచిపోవడంతో చేతికి అందాల్సిన పంట నిట్టనిలువునా ఎండిపోవడం, పంట సాగుకు ఖర్చుచేసిన లక్షలాది రూపాయల అప్పులను మూట కట్టుకోవాల్సి వస్తుంది. మార్కెట్లో టమోటా ధర ఆశాజనకంగా ఉండడం, రైతులు పంటపై రెట్టింపు ఆశతో సాగుచేస్తే భూగర్భజలాలు అడుగంటి రైతులను బాధిస్తున్నాయి. మండలంలో గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 20శాతం మంది రైతులు మాత్రమే టమోటా పంటను సాగుచేశారు. ఇప్పటికే కొందరు రైతుల పంట కోతకు రాగా, మరి కొందరి పంట వారం రోజుల్లో చేతికి వస్తుంది. అయితే నెల రోజులుగా వర్షాలు రాకపోవడంతో భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి బోర్లలో నీరు రాకుండా నిలిచిపోతున్నాయి. కొందరు రైతులు కళ్ల ముందు ఎండుతున్న పంటను చూడలేక ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి పంటను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వర్షం కోసం రైతులు ఆకాశం వైపు చూసి నిరాశ చెందుతున్నారు.

వలసలను నివారించడంలో ప్రభుత్వం విఫలం : సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కంబదూరు: వలసలను నివారించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బీటీ తిరుపాల్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం కరువు పరిస్థితులతో విలయ తాండవం చేస్తున్నా కరువు సమస్యను అధిగమించేందుకు రాష్ట్రప్రభుత్వం మీనమేషాలు వేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రాయలసీమ జిల్లా నుండి ఎంతోమంది నిరుపేదలు కర్ణాటక, కేరళ, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు దాదాపు 10లక్షల మంది వలసలు వెళుతున్నారన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు వలసల నివారణపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న అనంతపురంలో రాష్ట్ర సదస్సును నిర్వహించడం జరుగుతుందని, పేదలు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మంజునాథ, వ్యవసాయ కార్యవర్గ సభ్యులు మురళి, సీపీఐ నాయకులు నారాయణప్ప, రవి పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

కంబదూరు: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి కళ్యాణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్‌పై పెద్దఎత్తున ప్రచారం చేయాల్సిన బాధ్యత ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలదేనన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కదిరిదేవరపల్లిలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాన్ని వైద్యాధికారితో పాటు ఎంపీహెచ్‌ఈఓ కుమార వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ మహమ్మద్ రఫిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నరసారెడ్డి, సవారమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని చెలిమేపల్లిలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి గంగాధర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. పిల్లలకు టీకాలు వేస్తున్న పద్దతిని పరిశీలించారు. మండలవ్యాప్తంగా 10142మందికి వ్యాక్సిన్ వేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సీహెచ్ఓ కృష్ణమూర్తి ప్రత్యేక ధికారికి తెలియజేశారు. శుక్రవారం 4313మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు, ఇప్పటివరకు 42.5శాతం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎస్ కోనాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ (56) అనే టీడీపీ కార్యకర్త శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. ఛాతిలో నొప్పి రావడంతో కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మండల టీడీపీ నాయకులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : సీడీపీఓ

రాయదుర్గంటౌన్ : బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని సీడీపీవో సరోజమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పట్టణ ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం, ఆర్‌అండ్‌బీ అతిథి గృహం, లక్ష్మీబజార్, పెట్రోల్‌బంక్, జడ్పీ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వాస్పత్రి, పాత బస్టాండు, గాంధీ సర్కిల్ మీదుగా వినాయక సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించాలన్నారు. తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కల్గుతుందన్నారు.అంగన్‌వాడీ వర్కర్లు బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భారతి, పద్మావతి, ఖాజాబీ, రమాదేవి, మమత, సుశీల, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

కణేకల్లులో : తల్లిపాల విశిష్టతపై ఆర్డీటీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కణేకల్లు క్రాసింగ్‌లో ఆర్డీటీ డైరెక్టర్ దుర్గేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో పాటు గురుకుల పాఠశాల, విద్యానికేతన్ విద్యార్థులు ర్యాలీ చేశారు. డాక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలన్నారు.. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, విద్యానికేతన్ కరెస్పాండెంట్ రవికుమార్, వైద్యులు రంగయ్య, సాయి, ఆర్డీటీ మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీటీ వైద్యులు

రూ.120 కోట్లతో గోరంట్ల చెరువులకు సాగునీరు

మంత్రి దేవినేని ఉమా



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమ

గోరంట్ల రూరల్ : హంద్రీనీవా ద్వారా మండలంలోని 80 చెరువులకు సాగునీరు అందించేందుకు పనులు త్వరలో ప్రారంభమవుతాయని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా చిత్రావతి నదిపై వంతెన నిర్మాణ భూమిపూజకు ఆయనతో పాటు మంత్రులు జవహర్, పరిటాల సునీత, ఎంపీ నిమ్మలకిష్టప్ప, ఎమ్మెల్యే పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి దేవినేని మాట్లాడారు. చిత్రావతిపై 60 మీటర్ల ఎత్తులో మడకశిర బ్రాంచ్ కెనాల్ నుంచి దేమకేతేపల్లి, సోమఘట్ట ప్రాంతాలకు మూడు లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా గోరంట్ల ప్రాంతంలోని చెరువులకు నీరందిస్తామన్నారు. రూ.120కోట్లతో చేపడుతున్న ఈ పనులకు ముఖ్యమంత్రి అంగీకరించారని, ఈ యేడాది నుంచే పనులు ప్రారంభమవుతాయన్నారు. వంతెన నిర్మాణం కోసం కృషి చేసిన ఎంపీ నిమ్మల కిష్టప్పను మంత్రి అభినందించారు.

ఎంపీతో పాటు ఎమ్మెల్యే పార్థసారథిలు కృష్ణార్జునుల్లా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నంద్యాల ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో ముఖ్యమంత్రిపై జగన్ తీవ్ర విమర్శలు చేస్తున్నారని, దీన్ని ప్రజలు క్షమించరన్నారు. అధికారం కోసం ఆయన కొత్త భిక్షగాడిలా ప్రవర్తిస్తున్నారన్నారు. తండ్రి అధికారంలో ఉండగా ఐదు సంవత్సరాల మూడు నెలల కాలంలో రూ.లక్షల కోట్లు సంపాదించినట్లు సీబీఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈడీ కేసులు బహిర్గతం చేస్తున్నాయన్నారు. 12 చీటింగ్ కేసుల్లో జగన్ ప్రథమ ముద్దాయి అని, ఇలాంటి వ్యక్తి ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్న చంద్రబాబును కాల్చి చంపాలనడం ప్రజలు సహించబోరన్నారు. హత్యకు గురైన తెలుగుదేశం నాయకుడు గోళ్ల బాదన్న కేసులో దోషులపై చర్యలకు పోలీసులను ఆదేశించామన్నారు.

పరిటాల కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది

మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పరిటాల రవీంద్రను దారుణంగా హతమార్చిన సంఘటనలో ప్రధాన సూత్రదారులు ఎవరో అందరికీ తెలుసన్నారు. ఇలాంటి వ్యక్తులు బుద్ధిలేకుండా సీఎంపై తీవ్ర పదజాలం చేయడం సబబు కాదన్నారు. భర్త మరణానంతరం తెలుగుదేశం పార్టీ తన కుటుంబాన్ని ఆదరించి మంత్రి పదవి ఇచ్చిందన్నారు. జగన్ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుంటే రాష్ట్రంలోని మహిళల మంగళసూత్రాలకు ఎంతవరకు రక్షణ ఉంటుందో మీరే చెప్పాలంటూ మహిళలను కోరారు.

రాష్ట్ర సంపదను దోచుకునేందుకే జగన్ కుయుక్తులు

మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిరోహించడానికి జగన్ ఎన్నో కలలు కంటున్నారన్నారు. తద్వారా రాష్ట్ర సంపదను దోచుకునేందుకు కుయుక్తులు పన్నుతూ దుర్భాషలాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే రోజా రాక్షసి తాటకిలా ప్రవర్తిస్తున్నారన్నారు. కాగా గైల్ ఇండియా లిమిటెడ్ వచ్చే ఆదాయంలో రెండు శాతం నిధులు ప్రజా సంక్షేమానికి ఖర్చు చేస్తుందని ఆ సంస్థ జనరల్ మేనేజర్ క్రిష్ణ మోహన్ తెలిపారు. రాష్ట్రంలో సీఎస్‌ఆర్ నిధుల ద్వారా గతంలో ఎనిమిది నుంచి 10 కోట్లు ఖర్చు చేసేవారని, ప్రస్తుతం ఈ మొత్తం 40 కోట్లకు చేరిందన్నారు. భవిష్యత్తులో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఎంపీ నిమ్మలకిష్టప్ప వల్లే గోరంట్ల చిత్రావతికి వంతెన వచ్చిందన్నారు. బుక్కపట్నం వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి సంస్థ సుముఖతతో ఉందన్నారు. వంగంపల్లి వద్ద పనులను మరో విడతలో పరిశీలిస్తామన్నారు.

ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతం వరుస కరువుతో గ్రామాల్లో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. హంద్రీనీవా ద్వారా మంత్రి దేవినేని రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఇదే సందర్భంలో జగన్ విమర్శలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ గోరంట్లలో తాగునీటి సమస్య తీర్చడానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీకి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అవినీతిపరుడు, దుర్మార్గుడైన జగన్ సీఎం చంద్రబాబును విమర్శించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, జడ్పీటీసీ ఇందిరమ్మ, ఎంపీపీ విద్యాధరణి, టీడీపీ నాయకులు నిమ్మల యువశేఖర్, శిరీష్, అంబరీష్, భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం

460 దుకాణాలకు అనుమతులే ఇవ్వలేదు

మహిళల కోరిక మేరకే బెల్టుషాపుల బంద్

ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

పుట్టపర్తి: మద్యం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే, ప్రజా సంక్షేమమే ముఖ్యమని భావిస్తూ మద్యం వ్యాపారం సాగుతోందని, బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక సాయికుల్వంత్‌లో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ప్రశాంతి నిలయంలో పర్యటించి ట్రస్టు సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదాయం భావించి మద్యం వ్యాపారం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రజా సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,380 మద్యం షాపులు ఉండగా, 3,919 షాపులకు మాత్రమే అనుమతులు ఇచ్చామన్నారు. ముఖ్యంగా జనావాసాల్లో షాపులకు అనుమతి ఇవ్వలేదన్నారు. బెల్టుషాపులపై దాడులు నిర్వహించి పూర్తిగా నిర్మూలించామని, ఇప్పటి వరకు 1652 బెల్టు షాపులపై కేసులు నమోదు చేశామని చెప్పారు. 1825 మంది బెల్టుషాపుల నిర్వాహకులను అరెస్టు చేశామన్నారు. మొబైల్‌షాపుల నిర్వహణను సైతం పూర్తిగా నిషేధించామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం టీడీపీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హోదాను మరచి, మతిభ్రమించిన వ్యక్తిలా మాట్లాడుతున్నాడన్నారు. 2019 ఎన్నికల్లో ఆయనకు ప్రతిపక్షహోదా సైతం ఉండదన్నారు. మానవాళికి సత్యసాయి చేసిన సేవలను వెలకట్టలేమన్నారు. విద్య, వైద్య, తాగునీటి సేవలను దేశ వ్యాప్తంగా విస్తరించిన ఘనత సత్యసాయికే దక్కిందన్నారు. ప్రశాంతతకు నిలయంగా ప్రశాంతి నిలయాన్ని అభివర్ణించారు. అనంతరం మంత్రిని మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, వైస్ చైర్మన్ కడియాల రాము, కన్వీనర్ రామాంజినేయులు, చింతా దామోదర్‌లు సత్యసాయి చిత్రపటంతో సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాము, సత్తి, రాజప్ప, కొత్తపల్లి జయప్రకాశ్, గంగాధర్, షామీర్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న.. తాగునీటి సమస్య

(మొదటి పేజీ తరువాయి)

నీరు అందించాల్సి ఉంది. పరిస్థితులు అనుకూలించకపోవడంతో మూడు రోజులకొకసారి నీరు సరఫరా చేస్తున్నందున రోజుకు 45 లీటర్ల ప్రకారమే అందుతున్నాయి. దీంతో కణేకల్లు వద్ద గల సమ్మర్ స్టోరేజ్(ఎస్‌ఎస్) ట్యాంకులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు 20 రోజులకు మాత్రమే సరిపడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉన్న రెండు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా పట్టణంలో నెలకొన్న నీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదు. దీంతో పాటు సరిపడా తాగునీరందించేందుకు భవిష్యత్తులో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జటిలమవుతున్న తాగునీటి సమస్య

పట్టణంలో సరఫరా అవుతున్న తాగునీరు ఏ మాత్రం సరిపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మారెమ్మగుడి ప్రాంతంలో ఉప్పునీరు సరఫరా చేసి తాత్కాలిక అవసరాలు తీరుస్తున్నారు. అలాగే పట్టణ శివారు ప్రాంతాల్లో తాగునీరందడంలో జాప్యం జరుగుతోంది. కొళాయిల వద్ద గంటల తరబడి ముందుగా వచ్చి బిందెలు చేతపట్టి నీటి కోసం ఎదురుచూడాల్సివస్తోంది. పట్టణంలోని ఎత్తయిన ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. చాలాచోట్ల తాగునీటి సమస్య ఉన్నట్లు ఇప్పటికే కౌన్సిలర్లు సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు.

తుంగభద్ర జలాల విడుదలతోనే పరిష్కారం

రాయదుర్గం పట్టణానికి కణేకల్లు వద్ద నుంచి సమ్మర్ స్టోరేజ్ ద్వారా తుంగభద్ర జలాలు సరఫరా చేస్తున్నారు. ఉన్న రెండు మోటార్లతో ఆరు నెలల పాటు పంపింగ్ చేసి ఏడాది పాటు తాగునీరు పట్టణానికి అందించే వారు. కాగా, ప్రస్తుతం ఎస్‌ఎస్ ట్యాంకులో నిల్వ ఉన్న జలాలు ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొనడంతో తుంగభద్ర జలాల విడుదల కోసం నిరీక్షిస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే పూర్తిస్థాయిలో తుంగభద్ర జలాలు అందాల్సి ఉంది. ఇప్పటికే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ.. ముందస్తుగానే అదనపు మోటార్లను కూడా సిద్ధం చేసుకుని మరింత ఎక్కువ నీటిని పంపింగ్ చేసుకునేందుకు చర్యలు చేపట్టారు.

రూ. పది లక్షలతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

: పోరాళ్లు సురేష్, డీఈ, మున్సిపాలిటీ

పట్టణంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ముందస్తుగా కరువు నిధుల కింద రూ. 10 లక్షలతో ప్రతిపాదనలు సమర్పించాం. వాటిలో రూ. 2 లక్షలు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, రూ. 2 లక్షలు కొత్త బోర్లు వేయడం, రూ. 2 లక్షలు పైపులైన్ల మరమ్మతులు, రూ. 2 లక్షలు మోటార్ల మరమ్మతులు, రూ. 2లక్షలు ట్యాంకుల నిర్మాణాల కోసం ఖర్చు చేయాలని ప్రతిపాదనలు పంపాం. అలాగే సాధారణ నిధుల నుంచి ట్యాంకర్ల కోసం రూ. లక్ష ఖర్చుపెట్టేందుకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశాం. తాగునీటి సమస్య ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వస్తున్నాం.

నెట్టికంటి సన్నిధిలో ముగిసిన పవిత్రోత్సవాలు

గుంతకల్లు రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు శుక్రవారం సాయంత్రం ముగిసాయి. ఈసందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు వేకువజామునే గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు చేశా రు. మూడు రోజుల పాటు ఆలయంలోని ఉత్సవమూర్తులకు అలంకరించిన పవిత్రాలను తొలగించి సాధారణ పూజలు చేశారు. ముందుగా యాగశాల పవిత్రహోమాలు చేపట్టారు. ఉత్సవమూర్తి నుంచి తొలగించిన నపవిత్రాలను ఆలయ అధికారులకు, ట్రస్ట్‌బోర్డు సభ్యులకు అందజేశారు. మూడు రోజుల పాటు ప్రధాన కలశంలో ఉంచిన జలాన్ని వేదమంత్రోచ్ఛారణలతో ఆలయంలో చల్లి శుద్ధి చేశారు. దీంతో ఏడాది పాటు ఆలయానికి ఎటువంటి అంటు, దోషం ఉండదని ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు తెలిపారు.

పలువురు సీఐల బదిలీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రాయలసీమ జిల్లాల్లో పలువురు సీఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి సీమ ఐజీ ఇక్బాల్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కదిరి అర్బన్‌లో పనిచేస్తున్న కే శ్రీనివాసులును పెనుకొండకు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లును వీఆర్‌లో ఉంచారు. కదిరి అర్బన్‌కు వీఆర్ లో ఉన్న శ్రీధర్‌ను బదిలీ చేశారు. చిత్తూరు జిల్లా గంగవరం సర్కిల్‌లో పనిచేస్తున్న రవికుమార్‌ను పుట్టపర్తి రూరల్‌కు బదిలీ చేశారు. కర్నూలు సీఐడీలో పనిచేస్తున్న చిన్న గౌస్‌ను ఉరవకొండకు బదిలీ చేశారు.

ఎస్‌ఐ తమీమ్ అహ్మద్‌కు సీఐగా పదోన్నతి

అనంతపురం నగర టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న తమీమ్ అహ్మద్‌కు సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు డీజీపీ నుంచి శనివారం రాత్రి పదోన్నతి ఉత్తర్వులు అందాయి. సీఐగా పదోన్నతి పొందిన నేపథ్యంలో తమీమ్ అహ్మద్ మర్యాదపూర్వకంగా ఆ శాఖ ఉన్నతాధికారులను కలిశారు. అనంతపురం డీఎస్పీ మల్లికార్జునవర్మ అభినందించారు.

రక్షక తడులిచ్చి వేరుశనగ పంట కాపాడుతాం:

కలెక్టర్ వీరపాండ్యన్

గోరంట్ల రూరల్ : జిల్లాలో వర్షాభావంతో ఎండుతున్న వేరుశనగకు రక్షక తడులు ఇచ్చి కాపాడతామని కలెక్టర్ వీరపాండ్యన్ తెలిపారు. గోరంట్ల పర్యట న సందర్భంగా తహసీల్దార్ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. నీ రందించాల్సిన పంటలు జిల్లాలో 623 ఎకరాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇరిగేషన్, వ్యవసాయ శాఖల ద్వారా రెయిన్‌గన్లతో తడులు అందిస్తున్నామ న్నారు. నీరు సమృద్ధిగా ఉన్న రైతుల బోర్లు, ప్రైవేట్ బోర్ల నుంచి నీటిని వినియోగిస్తామన్నారు. ముఖ్యమంత్రి ప్రతి రోజూ సమీక్షిస్తున్నారని, వర్షాలు అక్కడక్కడా పడుతుండడంతో ఒత్తిడి చేస్తున్న పంట విస్తీర్ణం క్రమంగా తగ్గుతోందన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా రూ.వంద కోట్లతో హంద్రీనీవా ద్వారా మొబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రెండు కేటగిరిలో ఐదు కిలోమీటర్లు ఉన్నది ఒక యూనిట్‌గాను, 7కి.మీ. పైబడినవి రెండో యూనిట్లలోకి చేరుస్తా మన్నారు.

జీఎస్టీని భయంతో కాదు... బాధ్యతతో చూడాలి

ఎంఆర్ ఇన్‌ఫ్రా ఎండీ డీఎం రెడ్డి

అనంతపురం జిల్లా పరిషత్తు : నూతనంగా అమలవుతున్న జీఎస్టీ చట్టాన్ని భయంతో కాదు బాధ్యతతో చూస్తే సులభంగా ఉంటుందని ఎంఆర్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ డీఎం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో జీఎస్టీ సేవా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధర్మవరం పట్టణంలో దాదాపు 35 వేల చేనేత తయారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. కొత్త జీఎస్టీ చట్టానికి భయపడాల్సిన అవసరం లేదని, బాధ్యతగా చూస్తే సులభతరమేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు పూజారి నరసింహులు, చేనేత పరిశ్రమ నిర్వాహకులు తిరుపాల్, నారా నవీన్, రాజమల్లు జనార్దన్‌రెడ్డి, తేజ, ఫయాజ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



జీఎస్టీ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ముడుపులే మూలం!

63వ జాతీయ రహదారి విస్తరణలో మాయాజాలం..

నష్ట పరిహారం నిర్ణయించడంలో అధికారుల ఇష్టారాజ్యం..

ముడుపులిస్తే.. భారీగా ఇస్తున్న వైనం..

లేదంటే.. అంతే సంగతులు..

కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు..



భారీ యంత్రంతో గుత్తి వద్ద సిమెంటు రోడ్డు వేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి - అనంతపురం: గుత్తి-బళ్లారి 63వ జాతీయ రహదారి విస్తరణ నిర్వాసితులకు పరిహారం పంపిణీలో ముడుపులే మూలమయ్యాయన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అధికారులు ముడుపులు ఇచ్చుకున్న వారికి ఇచ్చుకున్నంతగా పరిహారంలో చేతివాటాన్ని ప్రదర్శించారనే విమర్శలున్నాయి. జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. అందులో భాగంగా గుత్తి నుంచి బళ్లారి వరకూ మధ్యలో కొన్ని గ్రామాల్లో నివాస గృహాలు కూల్చేశారు. రహదారి విస్తరణకు అవసరమైన భూములను కూడా సేకరించారు. విస్తరణ పనులు చేస్తున్నారు. పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారితోపాటు అరకొరగా ఇళ్ల నిర్మాణాలు తొలగించాల్సిన వారూ ఉన్నారు. దీనిని సాకుగా చేసుకున్న ఆర్‌ అండ్‌బీలోని కొందరు అధికారులు కొద్దోగొప్పో ఇంటి నిర్మాణాన్ని కోల్పోయిన వారితో బేరసారాలాడినట్టు విమర్శలున్నాయి. ప్రతిఫలంగా బేరం కుదిరిన వారిని వారికి చెందిన ఇంటిని ముందుగానే కూల్చేసుకుంటే పరిహారం విషయంలో తాము అధికంగా సొమ్ము అందేలా ప్రణాళిక తయారు చేస్తామని ఒప్పందం కుదుర్చుకున్నట్టు విమర్శలున్నాయి. ఇలా ఆరు నుంచి పది ఇళ్లను ముందే కూల్చేసుకోవడంతో పరిహారం అధికంగా వచ్చేలా అధికారులు అంచనా తయారు చేసినట్లు సమాచారం. ఇక భూముల విషయానికి వస్తే.. చేసుకున్న వారికి చేసుకున్నంత.. అనే చందంగా మారినట్టు ఆరోపణలున్నాయి. పరిహారం విషయంలో నిజమైన రైతులకు కొంత అన్యాయం జరుగుతున్నట్టు విమర్శలున్నాయి. అధికారులకు ముడుపులు చెల్లిస్తే అధిక విస్తీర్ణాన్ని లెక్కల్లో చూపుతున్నారనే అనుమానాలు రైతుల నుంచి వ్యక్తమౌతున్నాయి. ఈ వ్యవహారం మొత్తం ఆర్‌అండ్‌బీలోని ఇద్దరు అధికారుల కనుసన్నల్లో సాగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ అవసరాలకు భూములను సేకరించే సమయంలో రిజిస్ట్రేషన్‌ విలువ కంటే మూడింతలు రైతులకు చెల్లించాలనే నిబంధన ఉన్నట్టు కొందరు ప్రజాసంక్షేమ వాదులు వివరిస్తున్నారు. గుత్తి, బళ్లారి రోడ్డు విస్తరణ విషయంలో అది సరిగా అమలు కావడం లేదనే అభిప్రాయాలున్నాయి. రజాపురానికి చెందిన కొందరు రైతుల పరిహారం విషయంలో ఓ ప్రజాప్రతినిధి సిఫారసు చేయడంతో అధికారులు చేతివాటం ప్రదర్శించినట్లు విమర్శలున్నాయి. డొనేకల్లు, గడేకల్లు, కొనకొండ్ల, గుంతకల్లు పరిసరాల్లోని తిమ్మాపురంలో భూముల పరిహారం విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. దీంతో కొందరు బాధితులు తమకు న్యాయం చేయాలని గత సోమవారం కలెక్టర్‌ను కలిసి, వినతిపత్రం సమర్పించారు.

నిర్వాసితుల వివరాలివే..

ఏడు గ్రామాల గుండా వెళ్తున్న నాలుగు రోడ్ల విస్తరణ పనుల్లో 399 మంది రైతులకు చెందిన 185 ఎకరాల భూములను కోల్పోయారు. దంచర్ల గ్రామంలో 15 మంది రైతులు 6.51 ఎకరాలను కోల్పోయారు. వీరికి రూ. 51.99 లక్షల పరిహారాన్ని పంపిణీ చేశారు. గుంతకల్లుకు చెందిన 20 మంది రైతుల నుంచి 13.45 ఎకరాలను సేకరించగా, రూ. 1.45 కోట్ల పరిహారాన్ని అందజేశారు. పాతకొత్తచెరువు గ్రామానికి చెందిన 63 మంది రైతుల నుంచి 28.54 ఎకరాలను సేకరించి రూ.2.73 కోట్లను పరిహారంగా అందజేశారు. వైటీ చెరువుకు చెందిన 72 మంది రైతుల నుంచి 20 ఎకరాల భూములను సేకరించారు. వీరికి రూ.2.81 కోట్లను అందజేశారు. నక్కనదొడ్డి గ్రామానికి చెందిన 71 మంది రైతులకు 27.23 ఎకరాలకు గాను రూ.3 కోట్లు చెల్లించారు. గ్రామ సమీపంలో వెళ్తున్న టోల్‌గేట్‌కు కోల్పోయిన 17 మంది రైతులు పరిహారం పెంచాలని డిమాండ్‌ చేస్తూ.. ఇప్పటికీ పరిహారం తీసుకోలేదు. దోనిముక్కల గ్రామానికి చెందిన 61 మంది రైతుల నుంచి 41 ఎకరాలు సేకరించారు. వీరికి రూ. 2.83 కోట్లను అందజేశారు. 10 మంది రైతులు కోల్పోయిన భూములకు పరిహారం పెంచాలని కోరుతున్నారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన 97 మంది రైతుల నుంచి 47 ఎకరాలను సేకరించి, 8.84 కోట్లను మంజూరు చేశారు. వీరిలో ఐదుగురు రైతులు పరిహారం తీసుకోవడానికి నిరాకరించారు. పెంచాలని కొందరు డిమాండ్‌ చేస్తున్నారు. ఇంకా 32 మంది రైతులకు పరిహారం అందాల్సి ఉంది.


ఇళ్ల పరిహారంలో చేతివాటం..

రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి పరిహారం మంజూరు చేసే విషయంలో అధికారులు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇంటి నిర్మాణాన్ని బట్టి చదరపు అడుగుకు రూ.4 వేల ప్రకారం నిర్ణయించారు. ఇప్పటి వరకు పంపిణీ చేయలేదని పలువురు నిర్వాసితులు వెల్లడించారు. గుడిసెకు, ఆర్సీ బిల్డింగ్‌కు వేర్వేరు మొత్తాల్లో చెల్లిస్తామని అధికారులు తెలిపినట్లు వారు వివరిస్తున్నారు. ఈ పరిహారం ధరలను జిల్లా అధికారులు నిర్ణయించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో రోడ్డు విస్తరణలో 11 మంది గృహాలను కోల్పోయారు. వీరిలో ఒకరికి పరిహారం అందలేదు. నక్కనదొడ్డి గ్రామంలో పోరంబోకు భూమిలో 9 మంది వేసుకున్న దుకాణాలు కోల్పోయారు. వీరికి పరిహారం అందేలా అధికారులకు నివేదికలను రెవెన్యూ అధికారులు పంపారు. పాతకొత్తచెరువులో 2, తిమ్మాపురంలో 3 గృహాలను కోల్పోయారు. తిమ్మాపురం గ్రామంలో మూడు గృహాలకు పరిహారం అందజేయడానికి అధికారులు నివేదికలు పంపినట్లు తహసీల్దారు హరి ప్రసాద్‌ తెలిపారు. పరిహారం విషయంలో ముడుపుల బాగా పనిచేస్తున్నట్లు విమర్శలున్నాయి. మొత్తంగా రహదారి విస్తరణలో ఇళ్ల కూల్చివేత విషయంలో ఓ అధికారి సూచనల మేరకు ఆరుగురు భారీగా లబ్ధిపొందే అవకాశాలున్నాయని సమాచారం. ఇళ్లు కూల్చిన తరువాత కొలతలు తీసుకున్నట్లు సమాచారం. తక్కిన బాధితులకు కూడా పరిహారం అధికంగా వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

విడపనకల్లు రైతులకు అందని పరిహారం

ఎన్‌హెచ్‌ 67 విస్తరణ నిమిత్తం విడపనకల్లు మండలంలోని పెంచలపాడు, గడేకల్లు, కడదలబెంచి, డొనేకల్లు గ్రామాలకు చెందిన పలువురు భూ నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదు. 67వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఈ గ్రామాల లబ్ధిదారులు ఇళ్లను, భూములను కోల్పోయారు. నాలుగు గ్రామాల నుంచి సుమారు 560 మంది నిర్వాసితులకు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఎకరాకు రూ.3.50 లక్షల నుంచి రూ.4.50 లక్షల వరకూ పరిహారం అందజేశారు. మరికొందరికి నేటికీ అందలేదు. గుత్తి రూరల్‌ మండలంలో 67వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రజాపురం గ్రామంలో ముగ్గురు రైతులకు ఎకరాకు రూ.10 లక్షల చొప్పున రూ. 1.71 కోట్లు, మార్నేంపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు రైతులకు రూ.1.63 కోట్లు, తురకపల్లి గ్రామానికి చెందిన 30 మంది రైతులకు రూ. 3.38 కోట్లు, గుత్తికి చెందిన 22 మంది రైతులకు రూ.7.17 కోట్ల పరిహారం చెల్లించారు. మండల వ్యాప్తంగా 90 మంది రైతులకు అందజేశారు. రజాపురం, తురకపల్లి, మార్నేంపల్లి గ్రామస్థులు తమకు పరిహారం తక్కువగా వచ్చిందనీ, పెంచాలని డిమాండ్‌ చేస్తున్నారు. గుత్తి పట్టణ రైతులకు ఎకరా రూ. 20 లక్షలు, మార్నేంపల్లి వారికి రూ.6 లక్షలు, రజాపురం పరిధిలో రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చారు. గుత్తి మినహా గ్రామాల రైతులు తమ భూముల విలువకు తగ్గట్టు గా నిర్ణయించలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గుంతకల్లు, గుత్తి మండలాల్లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి, టీ హోటళ్లు పెట్టుకున్న వారికి పరిహారాలిచ్చి వారి నుంచి వ్యతిరేకత ఎదురు కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. విడపనకల్లు మండలం విషయానికొచ్చేసరికి నిబంధనలు మరోరకంగా అమలు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. రోడ్డుపక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లోని నిర్మాణాలకు ఏమీ ఇవ్వకుండా ఖాళీ చేయించే ప్రయత్నం చేసున్నట్లు బాధితులు వివరిస్తున్నారు.



స్థలానికి, ఇంటికి పరిహారం ఇవ్వలేదు: ఉలితప్ప, డొనేకల్లు

నాకు ఐదు సెంట్ల నివేశ స్థలం, ఒక గుడిసె రోడ్డు పక్కనే ఉంది. రోడ్డు విస్తరణలో ప్రభుత్వం తీసుకుంటోంది. మొదటిసారి పరిహారం జాబితాలో పేరు వచ్చింది. రెండో జాబితాలో పేరు లేకుండా చేశారు. ఇదేమిటని అడిగితే ఇల్లు, స్థలం నీవి కాదనీ, ప్రభుత్వ స్థలంలోనివని చెబుతున్నారు. కనీసం కూలగొట్టే ఇంటికైనా పరిహారం ఇవ్వాలి. ఏమీ ఇవ్వకుండా స్థలాన్ని, గుడిసెను ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు.

సెంటుకు రూ.30 వేలు కూడా ఇవ్వట్లేదు: నాగభూషణం, డొనేకల్లు



రోడ్డు పక్కనే హోటల్‌ నిర్వహించుకుంటున్నా. మొదటిసారి జాబితాలో నాకున్న ఇంటికి, ఖాళీ స్థలానికి మొదటిసారి రూ.లక్ష పరిహారం ప్రకటించారు. రెండో జాబితాలో పేరు లేకుండా చేశారు. పరిహారం ఇచ్చే వరకు రోడ్డు విస్తరణ చేయకూడదని నిరసన తెలిపితే పోలీసులను పిలిపించి కేసులు పెట్టిస్తామని భయపెట్టారు. కనీసం నాకున్న స్థలానికి, ఇంటికి పరిహారం ఇప్పిస్తే వేరే చోట ఇల్లు కట్టుకుంటా.

కారు బోల్తా పడి కుమారుడి మృతి

తల్లికి తీవ్రగాయాలు..



మృతిచెందిన రవికుమార్‌రెడ్డి, గాయపడిన విజయలక్ష్మి

గుత్తి: పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై ఎస్‌కేడీ ఇంజనీరింగ్‌ కళాశాల సమీపాన శుక్రవారం కారు బోల్తాపడిన ప్రమాదంలో నాగు రవికుమార్‌రెడ్డి (48) మృతి చెందగా.. అతడి తల్లి విజయలక్ష్మి తీవ్రంగా గాయపడింది. తాడిపత్రికి చెందిన రవి కుమార్‌రెడ్డి.. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి విజయలక్ష్మిని కర్నూలు ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అనంతరం కారులో తిరిగి వస్తుండగా.. గుత్తి ఎస్‌కేడీ ఇంజనీరింగ్‌ కళాశాల వద్ద ముందరి టైరు పంక్చరై, సైన్‌ బోర్డును ఢీకొట్టి, బోల్తాపడింది. జాతీయ రహదారి పోలీసులు కొన ఊపిరితో ఉన్న రవికుమార్‌ రెడ్డిని కారు నుంచి బయటకు తీశారు. అక్కడే అతడు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన విజయలక్ష్మిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రిపై కొడవలితో దాడి

నార్పల: స్థానిక మటన్‌ మార్కెట్‌లో అంగడి జయరాంపై అతడి కుమారుడు రమణ శుక్రవారం కొడవలితో దాడి చేశాడు. జయరాం, కుమారుడు రమణ ఇంటి విషయమై ఏడాదిగా ఘర్షణ పడుతుండేవారు. ఇల్లు తనకు కావాలంటూ తండ్రితో రమణ వాగ్వాదానికి దిగాడు. ఒక్కసారిగా వెంటతెచ్చుకున్న కొడవలితో దాడి చేశాడు. జయరాం చేతులకు గాయాలయ్యాయి. వెంటనే అతడిని నార్పలలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ రాంప్రసాద్‌ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేట కొడవలిని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రమణను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

బాదన్న హత్య నేపథ్యం..

పోలీసులు అప్రమత్తం..

ఫ్యాక్షన్‌, ముఠా కక్షదారులపై నిఘా..

కౌన్సెలింగ్‌కు శ్రీకారం..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: వాల్మీకి ఫెడరేషన్‌ డైరెక్టర్‌, టీడీపీ సీనియర్‌ నాయకుడు బాదన్న హత్య నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో బాదన్న హత్య కలకలం రేపింది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ఫ్యాక్షన్‌, ముఠా, ఆధిపత్యం సాగించిన నేతలు, వ్యక్తులపై దృష్టి సారించాలనే నిర్ణయానికి వచ్చింది. బాదన్న హత్య ఏ కోణంలో జరిగినప్పటికీ... అలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు. రానున్నది ఎన్నికల కాలం. ఈ నేపథ్యంలో పరిస్థితులు చేయిదాటకుండా ఉండేందుకు పోలీసులు తమదైన శైలిలో పక్కా వ్యూహాన్ని అమలు పరిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాజకీయ, వర్గ కక్షలకు ఆజ్యంపోసినా.... ఆధిపత్య పోరుకు సిద్ధపడినా అలాంటి వారిని గుర్తించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు పోలీసు వర్గాల ద్వారా అందిన సమాచారం. జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు ఆ పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. బాదన్న హత్య నేపథ్యాన్ని సీరియస్‌గా పరిగణించిన జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌ ఆ తరహా ఉదంతాలకు తావుండకూడదన్న ఆదేశాలను జిల్లా పోలీసు యంత్రాంగానికి పంపినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. అసాంఘిక శక్తులు, రౌడీషీటర్లు, ఇదివరకూ హత్యల్లో ప్రమేయం ఉన్న వారిని స్టేషన్లకు పిలిపించి, తమదైన శైలిలో కౌన్సెలింగ్‌ ఇచ్చి, బుద్ధి చెప్పేందుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే తొలిగా శుక్రవారం అనంతపురం నగర నాలుగో పట్టణ సీఐ శ్యామ్‌రావ్‌ చంద్రబాబు కొట్టాలలో జరిగిన జంటహత్యల కేసుల్లో నిందితులు, ప్రత్యర్థులను స్టేషన్‌కు పిలిపించి, తమదైన శైలిలో కౌన్సెలింగ్‌ ఇచ్చారు. కాలనీల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా... రౌడీయిజం ప్రదర్శించినా.... అల్లర్లు, ఘర్షణలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని ఇరు వర్గాలను హెచ్చరించారు. బుద్ధిగా మసలు కోవాలనీ, లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించి పంపినట్లు పోలీసు వర్గాల ద్వారా అందిన సమాచారం.



మహానగరంలో మజా చెయ్!

- ఎంజాయ్ చేయడానికి బెంగుళూరుకు..
- వారాంతం వచ్చిందంటే పరుగులు..
- డిస్కో, పబ్బుల్లో జల్సా..
- ఉద్యోగ, వ్యాపార, రాజకీయ వర్గాల వారే అధికం..

హిందూపురం...

మహానగరాల్లో జల్సా సంస్కృతి ఉన్న సంగతి తెలిసిందే. ఇది ఇటీవల అనంత జిల్లాకు కూడా పాకింది. జల్సా కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల జనాన్ని మహానగరం ఆకర్షిస్తోంది. వారాంతం వచ్చిందంటే చాలు సామాన్య, వ్యాపార, ఉద్యోగ, ఉన్నత వర్గాల వరకు మహానగరం వైపు పరుగులు పెడుతున్నారు. ఇటీవల జిల్లాలోని పలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల్లోని రెస్టారెంట్లు, డిస్కోలు పబ్బులకు పరుగులు పెడుతున్న వైనమే ఇందుకు నిదర్శనం. రెండు రోజుల పాటు మజామజాగా గడిపి, వచ్చేస్తున్నారు. ఇటీవల కొన్నివర్గాల చేతికి అవసరాలకు మించి డబ్బు రావడంతో జల్సా సంస్కృతి పెరుగుతోంది. దీనిని ఒకసారి మరిగితే.. మళ్లీ మళ్లీ.. వెళ్లాల్సిందే.

ఆకర్షిస్తున్న బెంగుళూరు..

జిల్లా సరిహద్దుకు వంద కిలోమీటర్ల దూరంలో బెంగుళూరు మహానగరం ఉంది. నగరానికి జిల్లాతోపాటు దేశవిదేశాల నుంచి రోజూ లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. సిటీలో పాశ్చాత్య సంస్కృతి, డిస్కో, పబ్‌కల్చర్‌కు కొదవ లేదు. నగర నడిబోడ్డు నుంచి శివార్ల వరకు వేలాది రెస్టారెంట్లతో మొదలుకుని స్థాయిని బట్టి వివిధ రకాలుగా పిలవబడే డిస్కోలు, పబ్బులు.. జల్సారాయుళ్లకు ఆహ్వానం పలికే పలు హోటళ్లున్నాయి. ఇవి అన్ని వర్గాలనూ ఆకర్షిస్తున్నాయి. రోజులో ఇరువై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటుండటంతో ఎంజాయ్ చేసే వారికి స్వర్గధామంగా మారాయి.



"కాస్ట్‌లీ స్కాచ్‌లు ఊరిస్తుంటాయి.. డిస్కో లైట్లు నిషా రేపుతుంటాయి.. ప్రపంచమంతా మత్తుగా ఉంటుంది.. ఊగిపోతూ ఉంటుంది.. భారీ సౌండ్ సిస్టం రెచ్చగొడుతుంటుంది. కిక్కెక్కిన శరీరం కాలు కదుపుతుంది. రంకేస్తుంది. ఇంకేముంది. అంతా మజానే.. మజా.. ఆపే వారుండరు.. అడ్డు చెప్పే వారుండరు.. తెల్లవార్లూ ఎంజాయే.. ఎంజాయ్.. పెగ్గులు.. చిందులు.. అబ్బో.. చేసుకున్నోళ్లకు చేసుకున్నంత జల్సా.. అన్నీ ఉన్నాయి.. రమ్మంటోంది.. రా.. రమ్మంటోంది.. బెంగుళూరు మహానగరం.. ఇంకేముంది.. డబ్బు మత్తెక్కిన రాజకీయ నాయకులు, వ్యాపారులు, రియల్టర్లు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు, అక్కరకు మించి డబ్బున్న అపర లక్షాధికారులు ఆ ఆనంద లోకానికి పరుగులు పెడుతున్నారు. వారాంతం వచ్చిందంటే చాలు.. బెంగుళూరు పబ్బులు, డిస్కోల్లో పడి, తాగి దొర్లుతున్నారు. అది చాలదన్నట్లు.. విచ్చలవిడిగా డ్రగ్స్ కూడా పుచ్చుకుని, మత్తు లోకంలో మునిగి తేలుతున్నారు. ఇదేంటంటే జల్సా అంటున్నారు. ఆ లోకాన్ని మరిగిన వారు ప్రతి వారాంతం క్రమం తప్పకుండా వెళ్తున్నారు. ఆఖరుకు బానిసలవుతున్నారు. లక్షలు తగలేస్తున్నారు. వారాంతంలో వ్యాపార, ఆఫీసు, అర్జెంటు, సరదాగా అంటూ బెంగుళూరుకు పరుగులు తీస్తున్న జిల్లా వాసుల్లో జల్సా రాయుళ్లు అధికంగా ఉంటుండటం శోచనీయం. ప్రమాదకరం."



వారాంతం వచ్చిందంటే చలో..

జిల్లా నుంచి యువతతోపాటు వ్యాపారం, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ, ఉన్నత స్థాయి కుటుంబాలకు చెందిన కొందరు వారాంతం వచ్చిందటే బెంగుళూరుకు పరుగులు పెడుతున్నారు. వీరిలో కొందరు జల్సా చేసేందుకు ఏకంగా కార్లలో వెళ్తున్నారు. ఇటీవల ప్రముఖ వ్యాపారులు, రియల్టర్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు, బిజీబిజీగా ఉండే ఉన్నత కుటుంబాల తోపాటు అవసరాలకు మించి డబ్బున్న వారు అత్యధికంగా వారాంతంలో మజా కోరుకుంటున్నారు. బృందాలుగా ఏర్పడి, శనివారం సాయంత్రం నుంచే కొందరు పరుగులు పెడుతుండగా మరికొందరు ఆదివారం ఎక్కేస్తున్నారు. ఇలా జిల్లాలోని పలు పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాల నుంచి బెంగుళూరుకు వెళ్తున్నారు.

భూముల ధరల పెరుగుదలతో..

ఇటీవల భూముల ధరలు ఆమాంతం పెరగడం సైతం జల్సాకు ఓ కారణంగా మారుతోంది. ఇందులో సరిహద్దు వాణిజ్య కేంద్రమైన హిందూపురం మొదటి స్థానంలో ఉంది. ఇక్కడి ప్రజలకు బెంగుళూరుతో సంబంధాలు ఎక్కువగానే ఉన్నాయి. రోజూ ఉపాధి, వ్యాపారాల నిమిత్తం పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. వారిని పక్కన పెడితే వారాంతమైన శని, ఆదివారాలు వచ్చాయంటే ప్రభుత్వ, ప్రైవేటు, రియల్, వివిధ వ్యాపార, వైద్య విభాగంలోని కొందరు కలిపి వేల సంఖ్యలో బెంగళూరులో ప్రత్యక్షమవుతుంటారు. ఇటీవలిగా శని, ఆదివారాల్లో అద్దె వాహనాలకు విపరీతమైన గిరాకీ ఉంటోందంటే వారాంతంలో మజా కోరుకునే వారు ఏ మేర పెరిగారో అర్థం చేసుకోవచ్చు. హిందూపురంతోపాటు అనంతపురం, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి ప్రాంతాలు, సరిహద్దు గ్రామాల నుంచి భారీగా బెంగుళూరుకు క్యూ కడుతున్నారు. ఈ కల్చర్ మగవారికే పరిమితం కాలేదు. కొందరు మహిళలు కూడా వారాంతాన్ని ఎంజాయ్ చేస్తున్నారంటే నమ్మశక్యం కాదు. కొందరైతే విమానమెక్కి చక్కర్లు కొట్టి వస్తున్నారు.



డిస్కోలు, పబ్బుల్లో జల్సా....



వారాంతంలో బెంగుళూరుకు వెళ్లిన వారిలో శని, ఆదివారాల్లో రాత్రిళ్లు అక్కడే మాజాగా గడిపి, సోమవారం తెల్లవారుజామున పురానికి చేరుకుంటున్నారు. పబ్బులు, డిస్కోల్లో ఆటపాటలకు కొన్ని వర్గాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. స్థాయిని బట్టి డిస్కోలు, పబ్బులకు ప్రతి వారాంతం క్రమం తప్పకుండా వెళ్లే వారి సంఖ్య పెరుగుతోందంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. డిస్కోలు, పబ్బుల్లో డ్రగ్స్‌కు అలవాటు పడి కూడా చాలామంది మహా నగరానికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో డ్రగ్స్ రాకెట్ సినీ పరిశ్రమతోపాటు యువతను ఓ కుదుపు కుదిపేస్తున్న విషయం విదితమే. బెంగుళూరులో కూడా డ్రగ్స్ సంస్కృతికి అలవాటు పడుతున్నారన్న భయం జల్సారాయుళ్ల కుటుంబికులను వెంటాడుతోంది. జల్సా సంస్కృతి ఎందాకా వెళ్తుందో.. ఎలాంటి దుష్పరిణామాలకు దారి తీస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదం జరిగితే.. వెంటనే అంబులెన్స్‌కు 108కి కాల్ చేస్తాం. పోలీసులకు సమాచారం చేరవేయాలన్నా.. వారి సాయం కావాలన్నా.. 100కి కాల్ చేస్తాం. మరి.. రైలులో ఆపద తలెత్తితే. దొంగలు దోపిడీ చేస్తుంటే.. అల్లరి మూకలు పెట్రేగిపోతుంటే.. ఏదైనా ప్రమాదం సంభవిస్తే.. ఎవరికి చెప్పాలి? ఎలా చెప్పాలి? రైలులో ఆపదలు తలెత్తినపుడు ప్రయాణికుల సంరక్షణార్థం రైల్వే శాఖ కూడా ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. అదే 182.

హిందూపురం టౌన్: ఇటీవలిగా రైళ్లలో చోరీలు, దోపిడీలు అధికమయ్యాయి. వీటికి అడ్డుకట్ట వేయడానికి రైల్వేశాఖ నూతనంగా టోల్‌ఫ్రీ 182ను ప్రవేశపెట్టింది. ఆకతాయిలు బోగీల్లోకి చొరబడినా.. తోటి ప్రయాణికుల మెడలోని బంగారు గొలుసులు, జేబులో నగదు కొట్టేస్తున్నా, పేకాట, మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్నా, బోగీ నుంచి ఎవరైనా జారిపడినా.. అనుమానితులు సంచరిస్తున్నా ఈ సమయంలో ఏం చేయాలో ఎవరికి ఫిర్యాదు చేయాలో చాలా మందికి తెలియదు. ఇటువంటి సమస్యలను గుర్తించిన రైల్వేశాఖ టోల్ ఫ్రీ నెంబర్ 182ని అందుబాటులోకి తెచ్చింది. ఫోన్‌చేసి పైసా ఖర్చు లేకుండా సమస్యను చెప్పొచ్చు. ఒక్కోసారి అగంతకుడు పక్కనే ఉన్నపుడు ఫోన్‌చేయడం కూడా కష్టమౌతుంది.

రైలులో ఆపద తలెత్తితే..



అలాంటి పరిస్థితుల్లో సంక్షిప్త రూపంలో మెసేజ్, వాట్సాప్ ద్వారా 9701373722 నెంబర్‌కు సమాచారం పంపించవచ్చు. ఇలా మెసేజ్ అందగానే కంట్రోల్ రూమ్‌లో ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఆర్పీఎఫ్ సిబ్బంది అప్రమత్తమై రైలు ఆగే స్టేషన్‌లోకానీ, రైలులో ప్రయాణించే ఎస్కార్ట్ సిబ్బందినైనా అప్రమత్తంచేసి, అక్కడికి చేరుకునేలా చేస్తారు.

ఫిర్యాదు చేయడమెలా?

రైలులో ప్రయాణిస్తున్నపుడు పేకాట ఆడుతూ, పొగతాగుతూ ఇబ్బంది పెడుతున్నా, అసభ్యకరంగా ప్రవర్థించినా టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వొచ్చు. కొంతమంది ఆకతాయిలు మహిళా బోగీల్లోకి చొరబడి, ఇబ్బంది పెడుతుంటారు. అలాంటి వాటిపై వెంటనే ఫిర్యాదు చేయొచ్చు. రైలులో ఎవరైనా అనుమానాస్పద వస్తువులు తరలిస్తున్నా.. తక్షణమే టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం పంపొచ్చు.



కొత్త బంగారు లోకం

అనంత నగర పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నూతన శోభన సంతరించుకుంది. ఎక్కడ చూసినా.. అంతా కొత్తగా కనిపించింది. ప్రథమ సంవత్సర తరగతులు మొదలవడంతో నూతన విద్యార్థులు సందడి చేశారు. కొత్త బంగారులోకంలో ఆనందంగా విహరించారు. పేరున్న కళాశాలలో సీటు సాధించామన్న సంతోషంలో మునిగిపోయారు. కళాశాలకే కళ తెచ్చారు.



బీటెక్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం.. ఆనందంలో జేఎన్‌టీయూ విద్యార్థులు.. క్యాంపస్‌లో సందడే.. సందడి..

జేఎన్‌టీయూ

70 ఏళ్ల ఘనచరిత్ర గల కళాశాల అది. అక్కడ సీటు సాధిస్తే యువలోకం ఆనందానికి హద్దే ఉండదు. అందుకే అనంతపురం జేఎన్‌టీయూ కళాశాలలో సీటు పొందాలన్నది కుర్రకారు జీవితాశయం. ఇక్కడ సీటు సాధిస్తే చాలు బ్రాండ్ ఇమేజ్ కలిసొస్తుంది. పేరిన్నిక గల కంపెనీలు ప్రాంగణ నియామకాలకు ఇట్టే వాలిపోతాయి. ఐదు జిల్లాల పరిధిలో విస్తరించిన అనంతపురం జేఎన్‌టీయూ ఇక్కడే ఉండటం మరింత కలిసొచ్చే అంశం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అనంతపురం జేఎన్‌టీయూలో సీటు పొందడానికి యువత పోటీ పడతారు. కళాశాలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, కెమికల్ ఇంజనీరింగ్ కోర్సులు అందిస్తున్నారు. ఒక్క బ్రాంచిలో 60 చొప్పున 360 సీట్లున్నాయి. నూతన విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు జేఎన్‌టీయూలో ఉన్న సౌకర్యాలు, వివిధ విభాగాలు, ప్రాంగణ నియామకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల స్థాయి నుంచి వర్శిటీగా రూపాంతరం చెంది ఇప్పటికే 8 ఏళ్లు పూర్తవుతుండటంతో ఈ ఏడాది జేఎన్‌టీయూ న్యాక్‌కు వెళ్తోంది. జేఎన్‌టీయూలో ఆరు బ్రాంచిలతోపాటు ఎంబీఏ, ఎంఎస్ఐటీ, ఎంసీఏ కోర్సులను చేరువ చేశారు. విదేశీ విద్యార్థులకు సైతం ప్రవేశాలు కల్పించారు. నాక్‌కు వెళ్లాలంటే జేఎన్‌టీయూకు ఒకే ఒక్క అడ్డంకి ఉంది. దానిని అధిగమించాల్సిన అవసరం ఉంది. ఇటీవలే ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో పోస్టుల భర్తీకి ఆటంకాలు తొలగిపోయాయి. ఇటీవలే ఏడో స్నాతకోత్సవం పూర్తి చేసుకున్న వర్శిటీ 26222 మంది విద్యార్థులకు పట్టాలు, 30 బంగారు పతకాలు ప్రదానం చేసింది. ఈ ఏడాదే పరిపాలన భవనం, లెక్చర్ హాల్ నిర్మిస్తున్నారు. ఇంక్యుబేషన్ కేంద్రం పూర్తవుతోంది. దీంతో నూతన విద్యార్థులు తమ ఆలోచనలకు కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమవుతోంది.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్నదే లక్ష్యం



సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్నదే నా లక్ష్యం. మంచి ర్యాంకు రావడంతో జేఎన్‌టీయూలో సీటు వచ్చింది. నా లక్ష్యం నెరవేరుతుందని భావిస్తున్నా. మా పెదనాన్న కూతురు ఇక్కడే బీటెక్ పూర్తి చేసి, క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఉద్యోగం సాధించింది. మా అక్క నాతో ఎప్పుడూ చెబుతుండేది. జేఎన్‌టీయూలో సీటు సాధించు... క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ఎక్కువగా ఉంటాయని.

- భవిత



ప్రభుత్వ ఇంజనీర్ కావడమే లక్ష్యం

జేఎన్‌టీయూలో సీటు సాధించాలన్న ఆశయం నెరవేరింది. చాలా ఆనందంగా ఉంది. అసలు జేఎన్‌టీయూలో సీటు వస్తుందని ఊహించలేదు. మాది బొమ్మనహాల్. అనంతపురం జిల్లానే. ప్రభుత్వ ఇంజనీర్ కావాలన్నదే ఆశయం. ఇందుకోసం కృషి చేస్తా.

- భారతి

ఉన్నత చదువుల తర్వాతే ఉద్యోగం : సాయిలక్ష్మి



బీటెక్ పూర్తికాగానే ఎంటెక్ చేయాలని ఉంది. ఆ తర్వాత ఉద్యోగం కోసం ప్రయత్నాలు మొదలు పెడతా. ఈ రోజే తరగతులకు వెళ్లాం. ఇక్కడి వాతావరణం, తరగతులు, హాస్టళ్లు చాలా బాగున్నాయి. ఎంసెట్‌లో 3 వేల ర్యాంకు వచ్చింది. మాది కర్నూలు జిల్లా. ఇంటర్ కూడా వేరే ప్రాంతంలో చదివా... ప్రాంతం మారిందే తప్పా.... పెద్దగా వ్యత్యాసం లేదు. జేఎన్‌టీయూలో సీటు వస్తుందని ముందే ఊహించా.

సొంతంగా పరిశ్రమ నెలకొల్పుతా



మాది మదనపల్లి. 2950 ర్యాంకు వచ్చింది. సొంతంగా కొత్త అంశాన్ని ఏదైనా రూపొందించాలన్నదే ఆశయం. జేఎన్‌టీయూలో సీటు రావడంతో నా ఆశయం నెరవేరడానికి అవకాశం ఏర్పడింది. నూతన ఆలోచనతో చిన్నపాటి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నదే ఆశయం.

- భావన్‌కుమార్‌రెడ్డి



కోర్సు కంటే కళాశాలకే ప్రాధాన్యం

ఇతర కళాశాలల్లో అయితే సీఎస్ఈ వస్తే బాగుంటుందనుకున్నా. జేఎన్‌టీయూలో కోర్సు కంటే కళాశాలకే ప్రాధాన్యమిచ్చా. మెకానికల్ ఇంజనీరింగ్ వచ్చింది. కోర్సు ఏదైనా జేఎన్‌టీయూలో శిక్షణ పొందితే ఉద్యోగం వస్తుందన్న నమ్మకం ఉంది.

- సాయికుమార్

సివిల్ సర్వీస్ సాధిస్తా : ఉషశ్రీ



ఎంసెట్‌లో 2000 ర్యాంకు వచ్చింది. జేఎన్‌టీయూలో ఇంజనీరింగ్ చేరితే నైపుణ్యాలు మెరుగుపరచుకోవచ్చు. చాలా మంది ఇంజనీరింగ్ చేసి, సివిల్ సర్వీస్ సాధించారు. సివిల్ సర్వీస్ సాధించి ఎక్కువ మంది ప్రజలకు సేవ చేయాలన్నదే ఆశయం. క్యాంపస్ చాలా బాగుంది. ఇక్కడ ఎలాంటి భయమూ లేదు.

ప్రభుత్వోద్యోగం సాధించడమే లక్ష్యం



మాది అనంతపురం జిల్లా. 3500 ర్యాంకు రావడంతో జేఎన్‌టీయూలో ఈసీఈలో చేరా. ప్రభుత్వోద్యోగం సాధించడమే నా లక్ష్యం. ఇందుకోసం బీటెక్ ప్రథమ సంవత్సరం నుంచే ప్రయత్నాలు మొదలు పెడతా. కళాశాల బాగుంది. ఇక్కడ కోర్సులు, సౌకర్యాలు, ఉద్యోగావకాశాల గురించి మొదటిరోజే తెలియజేశారు.

- ఐశ్వర్య

వచ్చేటపుడు జరిమానా.. వెళ్లేటపుడు ప్రమాదం..

యర్రగుంట కారు ప్రమాద విశ్లేషణలో వెలుగు చూసిన వాస్తవాలు..

ఆంధ్రజ్యోతి, అనంతపురం: కణేకల్లు మండలం యర్రగుంట గ్రామం వద్ద ఈనెల 3న చెట్టును కారు ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందిన ప్రమాదంలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ఈనెల 2న బళ్లారి నుంచి స్వగ్రామమైన బెళుగుప్ప మండలం తగ్గుపర్తికి సత్యనారాయణ.. తల్లి, భార్య, చిన్నాన్నతో కలిసి కారులో బయల్దేరాడు. బొమ్మనహాళ్ వద్ద పోలీసులు ఆపి, తనిఖీ చేశారు. రోడ్డు నిబంధనలను అతిక్రమించినట్లు తేలడంతో రూ.200 జరిమానా విధించి, అందుకు రసీదు కూడా ఇచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈనెల 3న యర్రగుంట వద్ద కారు.. చెట్టును ఢీకొని నలుగురు మరణించారు. ప్రమాదం అనంతరం కారును పరిశీలించగా.. అందులో బొమ్మనహాళ్ పోలీసులు ఇచ్చిన జరిమానా రసీదు లభించింది. రోడ్డు నిబంధనలు పాటించి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని పలువురు అభిప్రాయపడ్డారు.



ప్రమాద స్థలంలో లభించిన రసీదును పరిశీలిస్తున్న పోలీసులు

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

			19) ఎ	27) సి	35) బి
			20) సి	28) ఎ	36) సి
1) ఎ	7) ఎ	13) ఎ	21) బి	29) సి	37) బి
2) సి	8) సి	14) బి	22) బి	30) ఎ	38) డి
3) బి	9) ఎ	15) సి	23) డి	31) బి	39) సి
4) సి	10) బి	16) బి	24) సి	32) బి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) బి	33) సి	41) బి
6) సి	12) బి	18) సి	26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

మేం తలచుకుంటే ఒక్క రోజు కూడా

నడిరోడ్డుపై తిరగలేవ్

వైఎస్ జగన్‌పై మండిపడ్డ మంత్రి పరిటాల సునీత

జగన్ ప్రవర్తన ఉన్మాదిని తలపిస్తోందని ఆగ్రహం

అనంతపురం : 'ఈ రోజు మేం తలచుకుంటే ఒక్క రోజు కూడా నడి రోడ్డుపై నువ్వు తిరగలేవ'ంటూ రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చిపట్టిన కుక్కలా మాట్లాడు తున్నాడంటూ మండిపడ్డారు. వైఎస్ జగన్ ప్రవర్తన ఉన్మాదిని తలపిస్తోందంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం గోరంట్లలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పరిటాల సునీత మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. జగన్ ప్రవర్తన ఉన్మాదిలా ఉందన్నారు. కాల్చి చంపే అలవాటు మీ సంస్కృతే అని అన్నారు. ఆ సంస్కృతే తన భర్త పరిటాల రవీంద్రను హత్య చేయించిందని ఆమె మరోసారి ఆరోపించారు. తన భర్త పరిటాల రవిని పట్టపగలు హత్య చేయించింది నువ్వు, నీ తండ్రి కాదా అంటూ జగన్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వెలిబుచ్చారు. పరిటాల రవీంద్రతో పాటు ఎంతో మందిని పొట్టనపెట్టుకున్న చరిత్ర జగన్‌దన్నారు. నీది నీచ సంస్కృతి.. నీవా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడేది అంటూ ప్రశ్నించారు. మా నాయకుడు చంద్రబాబు హత్యా రాజకీయాలకు వ్యతిరేకమన్నారు. ఈ రోజు మేం తలచుకుంటే ఒక్క రోజు కూడా నీవు నడిరోడ్డుపై తిరగలేవని జగన్‌ను హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అని జగన్‌ను ప్రశ్నించారు. రైతు, డ్వాక్రా రుణమాఫీ, పింఛన్లు ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామంటే అది మా నాయకుడు చంద్రబాబు వల్లే సాధ్యమైందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

వైఎస్ జగన్ రాజకీయ ఉన్మాది

ఏపీ మాంస ఉత్పత్తుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌నాయుడు

అనంతపురం: వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ రాజకీయ ఉన్మాదిగా మారాడని ఏపీ మాంస ఉత్పత్తుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, చంద్రదండు వ్యవస్థాపకులు ప్రకాష్‌నాయుడు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై నంద్యాల బహిరంగ సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం నగరంలో చంద్రదండు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ దిష్టిబొమ్మను ఊరేగించి టవర్‌క్లాక్ వద్ద దహనం చేశారు. అనంతరం ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ.... సీఎం పట్ల జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ తాత, తండ్రిల కాలంలో రాయలసీమలో నెత్తుటేరులు పారించగా.... ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలు సుఖసంతోసాలతో జీవించాలని సాగు, తాగునీరు పారిస్తున్నారన్నారు. తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవి కోసం మళ్లీ ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించి పబ్బం గడుపుకోవాలని జగన్ చూస్తున్నాడని ధ్వజమెత్తారు. నంద్యాలలో ఓటమి భయంతోనే జగన్ ఇలా యువతను ఫ్యాక్షన్, మాఫియా వైపు దారి మళ్లించే విధంగా మాట్లాడుతున్నాడన్నారు. తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షల కోట్ల రూపాయల సొమ్ము దోచుకున్నదెవరో ప్రజలకు తెలుసన్నారు. ఇలాంటి ముఠా నేతకు ప్రజలే మరోసారి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ రాజారావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వడ్డుపల్లి సర్పంచ్ నారాయణస్వామి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్, ఎస్కేయూ తారక్, చంద్రదండు నాయకులు సునీల్, చంద్రశేఖర్‌నాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, సలీం, ఖాజానిజాముద్దీన్, శశికుమార్ యాదవ్, బాషా, తెలుగు యువత నాయకులు యశ్వంత్, రవితేజ చౌదరి, వినోద్, మారుతినాయుడు, మహేంద్ర, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో మోస్తరు వర్షం

మడకశిర అర్బన్: నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో కొద్దిపాటి వర్షం కురిసింది. వర్షం పడడంతో ముందస్తుగా సాగుచేసిన రైతులకు ఊరటకలిగింది. ఎండుముఖం పట్టిన వేరుశనగకు వారం రోజుల్లో తడిలేకపోయి ఉంటే పంట పూర్తిగా ఎండిపోయేది. అయితే తేలికపాటి వర్షం పడడంతో వేరుశనగకు జీవం పోసినట్లయ్యిందని రైతులు పేర్కొన్నారు. ఇలాగే వారం రోజుల పాటు వర్షం పడితే ముందస్తుగా సాగుచేసిన వేరుశనగ పంటకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు తెలిపారు.

జగన్‌పై ఎన్నికల కమిషన్ సుమోటో కేసు పెట్టాలి

- మంత్రి దేవినేని ఉమా

గోరంట్ల రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందించి సుమోటో కేసు పెట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. గోరంట్లలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపాలన్న జగన్ వ్యాఖ్యలపై మంత్రి ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన జగన్‌పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణం చేపడితే చంపేస్తావా, హంద్రీనీవా ద్వారా నీరు విడుదల చేస్తే చంపేస్తావా, అనంతపై ఎనలేని ప్రేమతో గొల్లపల్లికి నీరు తేవడం, కియా కార్ల పరిశ్రమ తీసుకువచ్చి 12 వేల మందికి ఉపాధి కల్పిస్తే చంపేస్తావా అంటూ జగన్ వ్యాఖ్యలను ఎద్దేవా చేశారు. ప్రజలు టీడీపీ పక్షాన నిలబడటంతో జీర్ణించుకోలేక చంద్రబాబు, లోకేష్‌పై అడ్డూ అదుపు లేకుండా సహనం కోల్పోయి జగన్ మాట్లాడుతున్నాడన్నాడని విమర్శించారు.

చంద్రబాబు అభివృద్ధి కలలోకి వస్తే

జగన్ చావడం ఖాయం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

ఏనుగుకు సింహం కలలోకి వస్తే చస్తుంది. చంద్రబాబు అభివృద్ధి చూచి ఓర్వలేక జగన్ నోటికి వచ్చినట్లు విమర్శిస్తున్నాడు. ఏదో ఒకరోజు చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి జగన్‌కు కలలోకి రావడం ఖాయం భయపడి చావడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్ విమర్శించారు. జగన్ రాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా వచ్చినందున కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్న విధంగా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సంపదను దోచుకోవడానికిగాను అధికారం కోసం జగన్ దొంగలా కాచుకున్నాడని ఆరోపించారు. సీఎం పదవి కోసం జగన్ పగటి కలలు కంటున్నారని ఎప్పటికీ సీఎం పదవిని ప్రజలు ఇవ్వరని అన్నారు. గోదావరి ప్రవాహానికైనా అడ్డుకట్టు వేయవచ్చుగాని రోజా నోటికి అడ్డుకట్టు వేయలేమని విమర్శించారు. ఇంట్లో తల్లిదండ్రులు లేదా భర్త భయమో ఉంటుంది అయితే రోజాకు ఎవరి భయం ఉందో జగన్‌కే తెలియాలన్నారు. ఎమ్మెల్యే రోజాను తాటకిలా అభివర్ణిస్తూ ఆమెకు ప్రజలు బుద్ధిచెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు.

ఏమిటీ దుస్థితి...

గుంతకల్లు/తాడిపత్రి/మడకశిర : వేరుశనగ విత్తనం వేయడానికి అదునుదాటిపోవడంతో వాటిని విక్రయించే పనిలో రైతులు పడ్డారు. గడచిన రెండు రోజులుగా వేరుశనగ విత్తనాన్ని సంచుల్లో నింపి పట్టణాల్లోని వ్యాపారుల వద్దకు తీసుకెళ్లి అమ్మేస్తున్నారు. అప్పటి మార్కెట్ ధర ప్రకారం విత్తనాన్ని కిలో రూ. 80 లకు కొనుగోలు చేయగా, ప్రస్తుతం రూ. 10 తక్కువకు.. అంటే రూ. 70లకే అమ్మేస్తున్నారు. సబ్సిడీ వేరుశనగ కాయలు కిలో రూ. 50 ధరతో ప్రభుత్వం అందజేయగా.. వాటిని ఒలిచి నిల్వచేసిన రైతు సుమారు రెండు నెలలుగా వాటిని పక్షం రోజులకోసారి పరిశీలించి ఊజీ తొలగించి మంచి కాయలు ఎత్తి పెట్టుకున్నారు. చివరి అదునులోనైనా విత్తనం వేద్దామని కళ్లకు కాయలుకాచేలా వర్షం కోసం ఎదురు చూశారు. కానీ ఫలితంలేకపోగా నిల్వచేసిన విత్తనంతో ఇంకేమిటి పని? అనుకుంటూ గ్రామీణ రైతులు, పట్టణ వ్యవసాయదారులు విత్తనాలను అంగళ్లకు తీసుకెళ్లి అమ్మేస్తున్నారు. అలా అమ్ముతున్న విత్తనంలో ఎక్కువగా ప్రభుత్వం అందించిన సబ్సిడీ విత్తనమే ఉంది. గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం, గుంతకల్లు, వెంకటాంపల్లి, చింతలాంపల్లి, నెలగొండ, దోనిముక్కల, ములకలపెంట, పులగుట్టపల్లి, నల్లదాసరిపల్లి గ్రామాలు, వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల, కమలపాడు, పొలికి గ్రామాలు, విడపనకల్లు మండలంలోని చాబాల, గడేకల్లు తదితర గ్రామాల ప్రజలు విత్తనాన్ని వ్యాపారులకు అమ్మేస్తున్నారు.

తాడిపత్రిలో ఆయిల్‌మిల్లుకు...

వర్షాభావ పరిస్థితుల కారణంగా విత్తనం వేసుకోలేకపోవడంతో వేరుశనగ విత్తనాలను రైతన్నలు ఆయిల్‌మిల్లులకు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. తాడిపత్రి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ముంగారు వర్షాలు సకాలంలో కురవడంతో ఈసారైనా ఖరీఫ్‌లో తమ కష్టాలు గట్టెక్కుతాయని రైతులు ఆశించారు. సబ్సిడీ వేరుశనగకాయలు కొనుగోలు చేసి.. సేద్యాలు చేసి.. విత్తనం వేసేందుకు సన్నద్ధమయ్యారు. కానీ వారి ఆశలు అడియాసలయ్యాయి. వరుణుడు కరుణించకపోవడంతో అదును దాటిపోయినా విత్తనం వేసుకోలేకపోయారు. ప్రస్తుతం ఏ రైతు ఇంట్లో చూసినా ఒలిచిన వేరుశనగ కాయల బస్తాలే కనిపిస్తాయి. యల్లనూరు మండలం గడ్డంవారిపల్లికి చెందిన రైతు రామాంజులరెడ్డి పదెకరాల పొలంలో వేరుశనగ సాగుచేస్తూ వస్తున్నాడు. రెండు దశాబ్దాలుగా అరకొర వర్షాలకు సైతం వేరుశనగ పండిస్తున్నాడు. ఈ సారైనా తమ కష్టాలు గట్టెక్కుతాయని ఆశించాడు. బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకొచ్చి దుక్కులు చేసుకున్నాడు. 25 బస్తాల సబ్సిడీ విత్తనాలు కొనుగోలు చేసి.. కూలీల చేత ఒలిపించాడు. అయితే గతంలో ఎన్నడూలేనివిధంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో ఎకరా పొలంలో కూడా వేరుశనగ వేయలేకపోయాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కష్టాలు గట్టెక్కుతాయని ఆశిస్తే.. ఖరీఫ్ మరింత అప్పులు మిగిల్చిందని వాపోయాడు. ఒలిచిన వేరుశనగకాయలను తాడిపత్రి పట్టణంలోని ఆయిల్‌మిల్లులకు అమ్మే ఆలోచనలో ఉన్నాన్నాడు. ప్రతి ఏడాదీ ఇదే పరిస్థితి నెలకొంటున్నందున అప్పులు పెరిగిపోయి బజారున పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశాడు. పిల్లల చదువులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు.

నాణ్యమైన విత్తనాన్ని అగ్గువకు అమ్మేశా:

- ఆదిశేషయ్య, కమలపాడు, వజ్రకరూరు మండలం

ప్రభుత్వం వద్ద ముప్పై కిలోల బస్తా రూ. 1,500లకు కొన్నాం. నల్లరేగడి భూములున్న రైతుల నుంచి పాసు పుస్తకాలకు రూ. 300 చొప్పున ఇచ్చి మరీ సబ్సిడీ విత్తనం కొన్నాం. సీజన్ రావడంతో వర్షం పడిన వెంటనే విత్తనం వేద్దామని కాయలు ఒలిచి నిల్వచేసుకున్నాం. వర్షం రాకపోవడంతో రెండు వారాలకోసారి విత్తన సంచుల్ని బయటికి తీసి బూజుపట్టి పుచ్చిన కాయలను ఎప్పటికప్పుడు ఏరివేస్తూ వచ్చాం. రెండు నెలల కాలంలో సుమారు 20 శాతం కాయలు నష్టపోయాం. నాకు తొమ్మిది ఎకరాల ఎర్ర రేగడి భూమి ఉంది. కిందటి నెల చివర్లో కురిసిన అరకొర వర్షానికి ముదున్నర ఎకరాల్లో వేరుశనగ విత్తనం వేశాను. వర్షాలు వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో విత్తనం ఉన్నా మిగిలిన ఐదున్నర ఎకరాల్లో విత్తలేకపోయాను. విత్తనం కొన్న తర్వాత ఒలవడానికి, బేడలు తీసేసి విత్తన కాయలు పురుగుపట్టకుండా నిల్వచేయడానికి అయిన ఖర్చు, పుచ్చులను తొలగించడం వల్ల తగ్గిన విత్తన పరిమాణం లెక్కవేసుకుంటే కిలోపై సుమారు రూ. 90 నుంచి రూ. 100 దాకా పడింది. కానీ, ఇప్పుడు విత్తనాన్ని మార్కెట్‌లో అమ్మడానికి వస్తే రూ. 70 లెక్కన కొంటున్నారు. దీనికితోడు రానుపోను ఖర్చులు మీదపడ్డాయి. వర్షాలు వస్తే జొన్నలు వేయాలా? లేక సద్దలు వేయాలా? అనేది నిర్ణయించుకుంటాను. ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ సాగుకు విత్తనాలు అందజేయాలి.

జగన్‌ను సభ్య సమాజం తిరస్కరిస్తోంది

గుంతకల్లు ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడు

గుంతకల్లు: వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్న తీరుపై సభ్యసమాజం ఆయన్ను గర్హిస్తోందని ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల సభలో జగన్ అధికారపార్టీ నేతలను నడి రోడ్డులో చంపాలంటూ అనుచితంగా మాట్లాడారన్నారు. అటువంటి సంస్కృతి కడప జిల్లా లోని ఒక్క పులివెందులకే పరిమితమని, అక్కడి ప్రజలు కూడా ప్రశాంత జీవితాన్ని కోరుకుంటుండగా... జగన్ కుటుంబమొక్కటే ఇటువంటి హింసాత్మక ధోరణులను కలిగి ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ శ్రీనాథ్‌గౌడు, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇజంతకర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని వెల్లడించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కౌన్సిలర్ అంజి పాల్గొన్నారు.

జగన్ ఒక సైకో..

ఆయన ముఖ్యమంత్రి అయితే రాక్షస పాలనే

ధ్వజమెత్తిన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తమ్మినేని



కూడేరు: 'జగన్ ఒక సైకో. తన హత్యా రాజకీయాలను నంద్యాలలో బయటపెట్టాడు. ఇలాంటి వ్యక్తి ము ఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రాక్షసపా లన సాగుతుంది. ముఖ్యమంత్రి ప దవికి అనర్హుడు' అని వైఎస్ జగన్‌పై తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తమ్మినేని పవన్‌కుమార్ మండిపడ్డాడు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మా ట్లాడారు. ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలవుతుందనే భయంతోనే ముఖ్యమంత్రిపై ఆరోపణ లు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న సీఎం చంద్రబా బును విమర్శిస్తే తెలుగు యువత చూస్తూ ఊరుకోదన్నారు. భవిష్యత్‌లో వైఎస్ జగన్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మల్లేశులు, ఎస్పీ నాయుడు, మురళి, విజయభాస్కర్ గౌడ్, అంకె ఎర్రిస్వామి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, నారాయణ, ఈశ్వరయ్య, మరుట్ల రవి, వెంకటనాయుడు, శంకరయ్య, రాఘవ, కుమార్‌గౌడ్, శ్రీధర్‌నాయు డు, అంజనగౌడ్, బాలు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు అవాస్తవం : అబ్దుల్‌ఘని

హిందూపురం టౌన్: తెలుగుదేశం పార్టీలో తనకు సముచిత స్థానం లేదని వైసీపీ అధినేత జగన్మోహ న్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని హిందూపు రం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని ఖండించారు. నంద్యాల బహిరంగ సభలో ముస్లింలకు తెలుగుదే శం పార్టీలో సముచిత స్థానం లేదనడం, నేను విజయవాడకు వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి అపా యింట్‌మెంట్ ఇవ్వలేదని చెప్పడం అవాస్తవ మన్నారు. వార్డు మెంబర్‌గా లేని నన్ను ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చింది చంద్రబాబేనన్నారు. నంద్యాలలో తెలుగుదేశం విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.


ఏకాదశి హుండీ ఆదాయం లెక్కింపు

బొమ్మనహాళ్ : ఉంతకల్లు రుక్మిణి పాండురంగస్వామి ఆలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. శుక్రవారం ఆర్ఐ ఎంఎం వీరేష్ ఆధ్వర్యంలో స్థానిక పాండురంగస్వామి సమావేశ మందిరంలో భక్తులు, కార్యనిర్వాహకుల ఆధ్వర్యంలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. వసతి గృహాలు, టెంకాయల వేలం, పాండురంగస్వామి మాలాధారణ, దుకాణాల రుసుముల నుంచి రూ.2,05,756 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో వేతనాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలకు రూ.67,820 వ్యయమైనట్లు తెలిపారు. మిగతా 1,37,930 మిగులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాంప్లెక్స్ నిర్మాణానికి ఈ సొమ్మును వ్యయం చేస్తున్నామన్నారు.

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : మధు : ఫిదా
కేబీ ప్యాలెస్ : నక్షత్రం
ఎస్వీ సినిమాక్స్ : మాయామాల్
ఉద్దేహాళ్ : తాజ్ : ఏజెంట్ భైరవ
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : గౌతమ్‌నందా

ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటీ అమలు కాలేదు

రాయదుర్గంటౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లాకు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటి కూడా అమలుకు నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, ఆయన సోదరుడు చక్రపాణి పార్టీ పదవికి రాజీనామా చేసి వేసీపీలో చేరారన్నారు. ఇది జగన్ పార్టీకి ఉన్న విలువల పునాది అన్నారు. రాజకీయాల్లో ఎటువంటి విలువలు పాటించని టీడీపీ 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా శాసనసభలో వైసీపీ సభ్యులుగానే చూపుతూ విలువలు లేని రాజకీయాన్ని సమర్థించుకోవడానికి కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు.

ఎస్సీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న చామలూరు రాజగోపాల్

రాయదుర్గంరూరల్ : భావితరాల భవిష్యత్తు కోసం ఎస్సీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆ సంఘం వ్యవస్థాపకులు చామలూరు రాజగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గ్రామదట్లలో మండల అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ఓబుళపతి, బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దళితులు విద్య, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని, అతని అడుగుజాడల్లో నడవాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం పేద దళితులకు భూములను కేటాయిస్తున్నట్లు తెలిపారు. మిగులు విద్యుత్‌ను ఎస్సీలకే కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న, నాయకులు కుమారస్వామి, పరమేశ్వరప్ప, ఆంజనేయులు, మారెప్ప, నాగరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

హ్యాపీ సండేను విజయవంతం చేయండి

రాయదుర్గంరూరల్ : పట్టణంలో 6వ తేదీన బాలగంగాధర తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో హ్యాపీసండే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, మ్యూజికల్ చెయిర్స్, ఆటలు, పాటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.

5వ విడతలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

కణేకల్లు : ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటివరకు అందని రైతులకు 5వ విడత ద్వారా మరో వారం రోజులలోపు వారి ఖాతాల్లోకి సొమ్ము జమ చేయనున్నట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసులు తెలిపారు. ఇప్పటికే నాలుగు విడతల్లో మండలానికి చెందిన 5,866 మంది రైతులకు రూ.12.71 కోట్ల సొమ్మును జమ చేశామన్నారు. జాబితాలో ఆధార్ నెంబర్లు, అకౌంట్ నెంబర్లు తప్పులు ఉన్న వారి వివరాలను సవరించి 5వ విడత ద్వారా మిగిలిన 1700 మంది రైతుల ఖాతాలకు రూ.3 కోట్ల జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు. వారంలోపు వీరందరికీ సొమ్ము అందజేస్తామని, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు.

రైతుల సేవ కోసమే రెవెన్యూ గ్రామసభలు : జేసీ

బొమ్మనహాళ్ : రైతుల పొలాల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. శుక్రవారం కొళగానహళ్లిలో నిర్వహించిన రెవెన్యూ, రైతు గ్రామసభలో కళ్యాణదుర్గం ఆర్డీవో రామారావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. రైతులు తమ పొలం వివరాలను 1బీ, అడంగల్‌లలో వివరంగా పొందుపరచుకోవాలని, ఆన్‌లైన్‌లో తమ భూముల వివరాలను ఉంచుకోవాలని, ప్రతి రైతు పొలాలను సబ్ డివిజన్ చేయించుకుని సరిహద్దులు, స్కెచ్‌లను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. రైతులు కార్యాలయాల వద్దకు వెళ్లకుండా గ్రామసభలలోనే తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి వారంలో రెండు రోజుల పాటు రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల్లోనే గ్రామసభలు నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, డీటీ గురుప్రసాద్, ఆర్ఐ ఎంఎం వీరేష్, వీఆర్వో బాలాజీ నాయక్, సర్పంచ్ ప్రమీళమ్మ, మాజీ ఎంపీటీసీ షణ్ముగయ్య, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేమకల్లు ఆలయంలో పూజలు : శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రమామణి నేమకల్లు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో సందర్శించిన జేసీ ప్రముఖ దేవర నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు.





సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రమామణి, నేమకల్లు ఆలయంలో పూజల్లో పాల్గొన్న జేసీ

ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారులు జాయింట్ కలెక్టర్‌ను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జేసీ, ఆర్డీవోలను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, డీటీ గురుప్రసాద్, ఆర్ఐ ఎంఎం వీరేష్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ రమామణి పరిశీలించారు. శుక్రవారం మండలంలోని వేపరాల వద్ద చిన్నతరహాపరిశ్రమ ఏర్పాటుకు నిర్దేశించిన భూములను జేసీ పరిశీలించారు. ఎంఎస్ఎంసీ పార్కు కోసం 49.6 ఎకరాల భూమిని పరిశీలించామన్నారు. ఈ భూములను ఏపీఐఐసీకి అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఏపీఐఐసీ సంస్థ పరిశ్రమలను ఏర్పాటు చేసిన తరువాత ప్రభుత్వానికి అప్పగిస్తుందన్నారు. జేసీ వెంట ఆర్డీవో రామారావు, తహసీల్దార్ నాగరాజు, సర్వేయర్ మారెప్ప, రైతులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆర్‌బీ వంక గ్రామంలో సర్పంచ్ ఈరమ్మ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలో ఆర్డీటీ భవనం మంజూరైందని, ఎస్సీ, ఎస్టీ, బీసీల శ్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. తహసీల్దార్ స్పందిస్తూ ప్రభుత్వ స్థలాన్ని గుర్తించిన అనంతరం శ్మశాన వాటికకు కేటాయిస్తామన్నారు. కార్యక్రమానికి పది అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ఇమ్రాన్, రైతులు హేమ్లా నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

మూడు అడుగుల్లో ఉబికిన నీరు

రాయదుర్గం : పట్టణంలోని కణేకల్లు రోడ్డులో శుక్రవారం మూడు అడుగుల లోతులో నీరు ఉబికాయి. కొండ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో కొన్నేళ్ల క్రితం నుంచి నీటి చెలిమి ఉండేది. ఐదేళ్ల క్రితం నుంచి నీరు ఏ మాత్రం లేకుండా చెలిమి ఎండిపోయింది. రెండు రోజుల క్రితం ఆ ప్రాంత వాసులు గంగమ్మ పూజ నిర్వహించేందుకు చెలిమిను తవ్వి పూజలు చేశారు. రెండు రోజులకే మూడు అడుగుల లోతులో నీళ్లు ఉబకడం ప్రారంభమైంది. చుట్టుపక్కల ఉన్న ప్రజలంతా పూజలు నిర్వహిస్తున్నారు. వచ్చే సోమవారం అన్నదాన కార్యక్రమంతో, పూజలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



చెలిమిలో ఉబికి వస్తున్న పాతాళ గంగమ్మ

బాలికోన్నత పాఠశాల హెచ్ఎంగా రమాదేవి



రాయదుర్గంరూరల్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా రమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పాఠశాలలో అడహక్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న క్రిష్ణవేణి డీ హీరేహాళ్ మండలం గొడిశెలపల్లికు బదిలీ కావడంతో గుమ్మఘట్టలో విధులు నిర్వహిస్తున్న రమాదేవి హెచ్ఎంగా బదిలీపై వచ్చారు. హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

రాయదుర్గంటౌన్ : పట్టణంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని శిశు మందిరం, సత్యనారాయణ స్వామి, నగరేశ్వరి దేవాలయాలతోపాటు వారి వారి ఇళ్లలో వరలక్ష్మీ దేవికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కళ్లీమఠం ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న మహాలక్ష్మీ దేవాలయంలో వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు మహాలక్ష్మీ అష్టోత్తరం, లలితా సహస్రనామ స్తోత్రం, స్వామి అర్చనానంద వారిచే సామూహిక పారాయణం, సామూహిక కుంకుమార్చన, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. 11 గంటలకు అమ్మవారిని పుర వీధులలో ఊరేగించారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి సంధ్యా హారతి, అలంకార సేవ, సంగీత సేవ నిర్వహించారు. రాత్రి 8.30 గంటలకు స్వామి అర్చనానంద, మహాలక్ష్మీ భక్త బృందం వారిచే దేవి భజనలు, కీర్తనల ఆలాపన, మహా మంగళహారతి నిర్వహించారు. పట్టణంలోని సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు వగ్గా అరూడప్ప, అధ్యక్షుడు పూజారి శ్రీనివాసులు, సభ్యులు లక్ష్మణ్ణ, నాగళ్లి నాగేంద్రప్ప, బజారు సురేష్‌బాబు, బుట్టా రవి, పట్టణ ప్రముఖులు పాల్గొనగా శిశు మందిరం కార్యక్రమంలో పొరాళ్ల ధనార్జున, నీలకంఠం, పొరాళ్ల పవన్, ప్రధానాచార్యులు ఆవుల రమేష్, ఉపాధ్యాయులు రాజేశ్వరి, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : శ్రావణ శుక్రవారాన్ని మండలంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. లక్ష్మీదేవికి, ఇతర దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సిరి సంపదలు కలగాలని భక్తులు లక్ష్మీదేవికి ప్రధాన దేవాలయాల్లో పూజలు నిర్వహించుకున్నారు. ప్రముఖ దేవర నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీధరఘట్ట దత్తాశ్రమం, దర్గాహోన్నూరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కణేకల్లులో : మండల కేంద్రంలో వరలక్ష్మీ వ్రతం శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం కావడంతో మహిళలు వారి వారి ఇళ్లల్లో లక్ష్మీదేవి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు జరిపి ఘనంగా వ్రతాన్ని ఆచరించారు. ముత్తయిదువులను ఇంటికి పిలిపించుకుని రవికలు, గాజులు, పూలు, పండ్లు అందించి వారి ఆశీస్సులను పొందారు. శ్రావణ మాసంలో వరలక్ష్మీ పూజ చేయడం వల్ల సకల సౌభాగ్యాలు చేకూరుతాయనే నమ్మకంతో మహిళలు వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

రాయదుర్గంరూరల్‌లో : శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా బొమ్మక్కపల్లి సమీపంలో వెలసిన రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వరమహాలక్ష్మీదేవి వ్రతం సందర్భంగా ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహామంగళహారతి, తీర్థ ప్రసాదాలు గావించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.









పూజల్లో పాల్గొన్న భక్తులు, సరస్వతీ మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం, కణేకల్లు, రాయదుర్గంలో ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీదేవి, రాజరాజేశ్వరిదేవి

అనంత ఆర్టీసీ వెరీ పూర్..!

ప్రయాణికులకు అనుగుణంగా

బస్సులు తిప్పటంలో విఫలం

నష్టాలను అధిగమించే ప్రణాళికే లేదు...

సమీక్షలో ఉన్నతాధికారుల చీవాట్లు



డ్వామా హాల్‌లో ఆర్టీసీ డీఎంల సమావేశంలో మాట్లాడుతున్న ఆ సంస్థ ఈడీ జయరావు

అనంతపురం సప్తగిరిసర్కిల్ : 'ఏంటయ్యా ఆర్ఎం.... మీ టీమ్ ఇంత అధ్వానంగా ఉంది. వెరీపూర్..! జిల్లాలో ఆర్టీసీ సాంకేతికతను అందిపుచ్చుకోవడం, నష్టాలు అధిగమించడం, ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు తిప్పటం... అన్నింటా వైఫల్యం' అంటూ జిల్లా ఆర్టీసీ అధికారులపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్, మార్కెటింగ్) జయరావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఆపరేషన్స్, మార్కెటింగ్) బ్రహ్మానందరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక డ్వామా మీటింగ్ హాల్‌లో జిల్లా ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్లతో కడప జోన్ ఈడీ రామారావు, ఆర్ఎం చిట్టిబాబుతో కలిసి వారు సమీక్షించారు. ఒక్కో డిపో మేనేజర్‌తో రూట్ల వారిగా నష్టాలు, లాభాలు, ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై చర్చించారు. ప్రతి డిపోలోనూ ప్రయాణికులకు అనువైన రీతిలో షెడ్యూల్ లేదన్నారు. జూన్ మాసంలో అనంతపురం, మదనపల్లి సర్వీసుల ద్వారా 1.42 లక్షలు నష్టం వచ్చిందని, మీరేం పని చేస్తున్నారంటూ అనంతపురం డీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర డిపోలలోనూ ఇదే పరిస్థితి ఉందని, శ్రద్ధ పెట్టి పనిచేయండంటూ హెచ్చరించారు. ఇకముందు నష్టాలు రాకూడదని, ఆ దిశగా పనిచేయాలని సూచించారు. జీపీఎస్ ద్వారా ఏ బస్సు ఎక్కడ వెళ్తోంది... ఎక్కడ ఆగింది తదితర విషయాలన్నీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తెలిసిపోతుందన్నారు. ట్యాబ్‌లో షెడ్యూల్ పరిశీలించి ప్రయాణికులకు అనుగుణంగా బస్సు వేళలు మార్పు చేయడం వంటివి చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఇచ్చిన ప్రణాళికల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీరో బోడింగ్ ఉన్న ప్రాంతాలకు వెళ్లి ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రయాణికులతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో కూడా నష్టాలు వస్తున్నాయని, వాటిని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎంలు గోపాల్‌రెడ్డి, గోపినాథ్, పీఓ చంద్రాయుడు, డిప్యూటీ సీఎంఈ హరినాథ్‌బాబు, డీఎంలు పాల్గొన్నారు.

ముగిసిన ఆర్టీసీ ఉన్నతాధికారుల జిల్లా పర్యటన

జిల్లాలో ఆర్టీసీ ఉన్నతాధికారుల పర్యటన శుక్రవారం ముగిసింది. ఆర్టీసీ నష్టాలకు కారణాలు, వాటిని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. విజయవాడ ప్రధాన కార్యాలయం నుంచి ఐదుగురు ఉన్నతాధికారులు ఈనెల 2న జిల్లాకు వచ్చారు. ఒక్కొక్క అధికారి జిల్లా అధికారులతో కలిసి ఈ నెల 2, 3 తేదీల్లో డిపోలన్నింటిని పరిశీలించారు. డిపోల పరిధిలో నష్టాలకు కారణాలను ఆరా తీశారు. డిపోల్లోని అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులను సమావేశపరిచారు. నష్టాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన సూచనలు, సలహాలను తెలియజేశారు. సాయంత్రం పర్యటన ముగించుకుని విజయవాడకు వెళ్లారు.

16 మండలాల్లో చిరుజల్లులు

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా 16 మండలాల్లో గురువారం చిరుజల్లులు పడ్డాయి. మరో పది మండలాల్లో తుంపర జల్లులు కురిశాయి. శుక్రవారం అనంతపురంలో చిరుజల్లులు పడ్డాయి. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ. కాగా ఇప్పటి వరకు 1.8 మి.మీ. వర్షపాతం నమోదైంది.

భూసార సంరక్షణ కేంద్రం ఇన్‌చార్జి డీడీఏగా సురేంద్రబెనర్జీ

అనంతపురం కలెక్టరేట్ : భూసార సంరక్షణ కేంద్రం ఇన్‌చార్జి డీడీఏగా సురేంద్రబెనర్జీని నియమించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన చంద్రనాయక్‌ను పదోన్నతిపై నెల్లూరు జేడీఏగా బదిలీ చేశారు. ఆయన శనివారం రిలీవ్ కాను న్నారు. ఈ నేపథ్యంలో రైతు శిక్షణ కేం ద్రం డీడీఏ సురేంద్రబెనర్జీని భూసార సంరక్షణ కేంద్రం ఇన్‌చార్జి డీడీఏగా ని యమించారు. కాగా శనివారం జేడీఏ కా ర్యాలయంలో చంద్రానాయక్‌ను వ్యవసా య శాఖ అధికారుల ఆధ్వర్యంలో వీ డ్కోలు సభ నిర్వహించి సన్మానించనున్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: దర్శకుడు
గౌరి	: ఫీదా
గాయత్రి	: దండుపాళ్యం-2
గౌతమి	: వశం
త్రివేణి	: నక్షత్రం
తరంగిణి	: మాయామాల్
తేజస్వీణి	: నిన్ను కోరి
శాంతి	: జబ్ హర్రి మీట్ సీజల్
సుధ	: గౌతమ్‌నంద
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: గౌతమ్‌నంద
నీలిమా	: బహుబలి-2

త్వరలో గెస్ట్ లెక్చరర్ల పోస్టుల భర్తీ

ఈ నెల నుంచి స్టడీ అవర్స్...

అక్టోబర్ నుంచి రెమిడియల్ కోచింగ్

బాలికల డ్రాపౌట్స్‌పై ప్రత్యేక దృష్టి

డీవీఈఓ చంద్రశేఖర్‌రావు

ఉరవకొండ: జిల్లాలోని కళాశాలల్లో త్వరలోనే గెస్ట్ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేస్తామని డీవీఈఓ చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆయన అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. అధ్యాపకుల తీరుపట్ల డీవీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి కళాశాలల్లో బోధనను క్రమబద్ధీకరించామన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రశ్నపత్రాలు తయారు చేయిస్తామన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలల్లో ఈ నెల నుంచి ఉదయం 9 గంటల నుంచి 9-45 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం అక్టోబర్ నెల నుంచి రెమిడియల్ కోచింగ్ ఇస్తామన్నారు. బాలికల కళాశాలల్లో డ్రాప్‌ఔట్ ఎక్కువగా ఉందన్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలల్లో తిరిగి చేరేలా ప్రయత్నాలు చేపట్టామన్నారు. ఉరవకొండ బాలికల జూనియర్ కళాశాలకు స్థల సేకరణ చేయాల్సి ఉందన్నారు. అదనపు గదుల కోసం ఆర్డీటీ సంస్థను సంప్రదిస్తామన్నారు. కళాశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్ నిర్మాణంపై ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

మణికంఠ ఫ్రూటీ ఫ్రూటీ ఫ్యాక్టరీపై విజిలెన్స్ దాడులు

దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి...

దుర్గంధం నడుమ కలర్ చిప్స్ (చెర్రీ) తయారీ

అనధికారికంగా పరిశ్రమ నిర్వహణ

ఫ్యాక్టరీ సీజ్

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో ఉన్న మణికంఠ ఫ్రూటీ ఫ్రూటీ ఫ్యాక్టరీపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. విజిలెన్స్ సీఐ రెడ్డప్ప, పన్నుల శాఖ డీసీటీఓ చెన్నయ్యలు మధ్యాహ్నం చేసిన ఈ దాడుల్లో దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగుచూశాయి. దిల్ పసంద్‌లో వాడే కలర్ చిప్స్ (చెర్రీ)ను అక్కడ అనధికారికంగా తయారు చేస్తున్నారు. బెంగుళూరుకు చెందిన హనుమంతుగౌడ్, ఆయన కుమారుడు ధర్మ ఆరేళ్లుగా అక్కడ చెర్రీ తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్నారు. అయితే ఈ పరిశ్రమ నిర్వహణకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవు. దీనికి తోడు చెర్రీ చిప్స్ తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. ఆ ప్రాంతమంతా అత్యంత దుర్వాసన వెదజల్లుతోంది. తయారీకి వాడే పదార్థాలపై ఈగలు, దోమలు జీవనం చేస్తున్నాయి. దీంతో విజిలెన్స్ అధికారులు విషయాన్ని ముందుగా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ తరువాత ఆహార కల్తీ శాఖకు సమాచారమిచ్చారు. జేసీ ఆదేశాల మేరకు తహసీల్దార్, ఆహారకల్తీ శాఖ అధికారి నాగేశ్వరరావు, రవిశంకర్‌లు ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు. పరిశ్రమ అనుమతులు, నిబంధనలు, తయారీలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలపై ఫ్యాక్టరీ యజమాని హనుమంతుగౌడ్‌తో ఆరా తీశారు. అవేమీ లేకపోవడంతో ఫ్యాక్టరీని సీజ్ చేశారు. చెర్రీ చిప్స్‌ను శాంపుల్స్ తీసుకున్నారు. ల్యాబ్‌కు పంపిన తరువాత వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆహార కల్తీ శాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు.



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.


మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..

కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి





సమావేశంలో మాట్లాడుతున్న హెచ్చెల్సీ డీఈ రామసంజన్న

హెచ్చెల్సీ ఆయకట్టు కింద

పంటలు సాగు చేసుకోవద్దు

హెచ్చెల్సీ డీఈ రామసంజన్న

కణేకల్లు : హెచ్చెల్సీ సబ్ డివిజన్ పరిధిలోని ఆయకట్టు భూముల్లో రైతులు వరి లేదా ఇతర ఆరుతడి పంటలు గానీ సాగు చేసుకోరాదని హెచ్చెల్సీ డీఈ రామసంజన్న కోరారు. ఈ విషయాన్ని నీటి సంఘం అధ్యక్షులు రైతులకు చెప్పాలన్నారు. శుక్రవారం స్థానిక హెచ్చెల్సీ అతిథిగృహంలో సబ్ డివిజన్ పరిధిలోని నీటి సంఘం అధ్యక్షులతో అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్‌లో కేవలం 41 టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. అందులో హెచ్చెల్సీ వాటా కింద కేవలం ఆరు టీఎంసీల నీటిని కేటాయించే అవకాశాలు ఉన్నాయన్నారు. దీంతో రైతులు నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని పంటలు సాగు చేసుకోరాదని, హెచ్చెల్సీకి విడుదలయ్యే నీరు కేవలం తాగునీటికే సరిపోతాయన్నారు. గతేడాది జూలై 24న డ్యామ్‌లో 51 టీఎంసీలు ఉన్నప్పుడు నీటి విడుదల జరిగి రైతుల పొలాలకు నీరు చేరాయని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు సాహసం చేయవద్దని కోరారు. కేవలం బోర్లు ఉన్న రైతులు మాత్రం ఆరుతడి పంటలు వేసుకున్నా తమకు అభ్యంతరం లేదని, కానీ హెచ్చెల్సీ నీటిపై ఏ మాత్రం ఆధారపడరాదన్నారు. నీటి సంఘం అధ్యక్షులు తమ డిస్ట్రిబ్యూటరీల పరిధిలోని రైతులకు ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించగా నీటి సంఘం అధ్యక్షులు ససేమిరా అన్నారు. తాము రైతుల సంక్షేమం కోరేవారమని, ఇలాంటి విషయాలు రైతులకు చెబితే తమపై తిరుగుబాటు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అవసరమైతే అధికారులే రైతులకు నేరుగా చెప్పాలని నీటి సంఘం అధ్యక్షులు సూచించారు. కాగా ప్రస్తుతం డ్యామ్‌లో నీటి పరిస్థితిని బట్టి పంటలు సాగు చేసుకోవద్దని చెబుతున్నామని, ఈ నెలలో వర్షాలు పడి డ్యామ్‌లో నీరు ఆశాజనకంగా ఉంటే ఆరుతడి పంటలు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే హెచ్చెల్సీ కాలువ గట్లపై జలచౌర్యం నివారణకు పోలీసు బలగాలను ఏర్పాటు చేయడంతో పాటు కణేకల్లు పట్టణ పరిసరంలో కొత్తపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న ఐడీసీ పథకానికి నీరివ్వరాదని సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ కమిటీ అధ్యక్షుడు కేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌గుప్తా, ఏఈలు నరేంద్రమారుతి, రంజిత్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు మాబూసాబ్, రామలింగారెడ్డి, సభ్యులు సర్మాస్, తిప్పేస్వామి, రైతులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

4-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1613.00	1612.45
సామర్థ్యం (టీఎంసీలు)	41. 312	40. 156
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	4, 545	4, 978
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	120	7, 641







నిరసన తెలియజేస్తున్న పండితులు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఈఓ లక్ష్మినారాయణ

పండిట్ల రీ కౌన్సెలింగ్ వాయిదా

ఉపాధ్యాయుల నిరసన...

డీఈఓ ఆగ్రహం

అనంతపురం అర్బన్ : లాంగ్వేజ్ పండిట్ల రీ కౌన్సెలింగ్ మళ్లీ వాయిదా పడింది. దీంతో ఉపాధ్యాయులు శుక్రవారం స్థానిక సైన్స్‌సెంటర్‌లో నిరసనకు దిగారు. డీఈఓ లక్ష్మినారాయణ సర్దిచెప్పినా వినకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండిట్లకు అప్‌గ్రేడ్ పోస్టులకు పదోన్నతులు కల్పించారు. ఈ నేపథ్యంలో గతంలో కౌన్సెలింగ్ జరిగినా... మళ్లీ లాంగ్వేజ్ పండిట్లు తెలుగు, హిందీ టీచర్లకు రీ కౌన్సెలింగ్‌కు ఆహ్వానించారు. ఉదయం 10 గంటలకు హాజరుకావాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది. దీంతో రీ కౌన్సెలింగ్‌కు ఎల్‌పీ తెలుగు, హిందీ పండితులు సైన్స్‌సెంటర్‌కు చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సీనియార్టీ, ఖాళీల జాబితా కోసం టెన్షన్‌గా ఎదురుచూస్తూ వచ్చారు. 11 గంటలైనా కౌన్సెలింగ్ ప్రారంభం కాలేదు. వారికి సమాధానమిచ్చేవారూ కరువయ్యారు. ఆ తరువాత డీఈఓ లక్ష్మినారాయణ అక్కడికి చేరుకున్నారు. అయితే రాష్ట్ర అధికారుల నుంచి సీనియార్టీ జాబితా అప్రూవల్ అయి రాలేదు. విద్యాశాఖ అధికారులు ఫోన్‌ల ద్వారా వారిని సంప్రదించారు. ముఖ్యమంత్రితో సమావేశం ఉండటంతో టెక్నికల్ అధికారులు సైతం అక్కడికి వెళ్లారని సమాధానమిచ్చారు. ఇప్పుడు జాబితాను పంపడం సాధ్యం కాదని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారులు చేసేదేమీ లేక ఉండిపోవాల్సి వచ్చింది. ఆ తరువాత మరోసారి రాష్ట్ర అధికారుల దృష్టికి డీఈఓ తీసుకెళ్లారు. శనివారం కౌన్సెలింగ్ పెట్టుకోండి.... జాబితాను పంపుతామని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని 12 గంటల తరువాత డీఈఓ కౌన్సెలింగ్‌కు హాజరైన పండితులకు తెలియజేశారు. అప్పటి వరకూ కాపు కాసిన పండిట్లలో అసహనం కనిపించింది. ముందుగానే కౌన్సెలింగ్ జరిగింది. ప్లేసులు కోరుకున్నారు. ఆ తరువాత పదోన్నతులు ఇచ్చారు. ఇప్పుడు రీ కౌన్సెలింగ్‌కు పిలిచి వాయిదా అంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దశలో డీఈఓతో వాదనకు దిగారు. దీంతో డీఈఓ లక్ష్మినారాయణ వారిపై మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. రేయింబవళ్లు 15 రోజులుగా కష్టపడుతున్నాం. రాష్ట్రంలో అన్ని జిల్లాల కన్నా... ముందుగానే బదిలీలు పూర్తి చేశాం. మీకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించాం. ఒకరోజు వాయిదా అంటే ఇంత గోల చేస్తారా అంటూ మండిపడ్డారు. చివరకు నాయకులు, ఇతర పండితులు డీఈఓకు క్షమాపణ చెప్పి పండితులకు సర్దిచెప్పి పంపారు. ఆ తరువాత శనివారం ఉదయం రీ కౌన్సెలింగ్ జరుగుతుందని హామీ ఇవ్వడంతో పండితులు నిరాశతోనే వెనుతిరిగి వెళ్లారు.

తాగు, సాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

ఆగస్టు 15 తర్వాతే టీబీ డ్యాం నీటి లభ్యతపై స్పష్టత

కరువును దృష్టిలో ఉంచుకుని పంటల సాగుకు రైతులు మొగ్గుచూపాలి

హెచ్‌ఎల్‌సీ అధికారుల సమీక్షలో మంత్రి కాలవ శ్రీనివాసులు



హెచ్చెల్సీ అధికారులతో సమావేశమైన మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం వైద్యం : జిల్లా ప్రజలకు తాగు, సాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సమాచార, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో హెచ్చెల్సీ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ఆధికారులతో తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం ఎన్ని టీఎంసీల నీరు నిల్వ ఉంది.. ప్రస్తుతం జిల్లాకు ఎన్ని టీఎంసీలు నీరు వచ్చే అవకాశం ఉంది.. ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.. తదితర వివరాలు అడిగి తెలుసుకుని చర్చించారు. అధికారులు మాట్లాడుతూ తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం 41 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. దీని ప్రకారం లెక్కలేస్తే జిల్లాకు 6 టీఎంసీలు మాత్రమే కోటా వచ్చే అవకాశం ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించారు. గత 20 సంవత్సరాల్లో తుంగభద్ర జలాశయానికి ఇంతటి గడ్డు పరిస్థితి రాలేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం డ్యాం పైభాగంలో తగిన వర్షాలు లేకపోవడమేనని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లా అవసరాలకు సరిపడా నీరు వచ్చే అవకాశం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని రైతులందరూ గుర్తించాలన్నారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో అధిక దిగుబడులు వచ్చే పంటలు సాగు చేసి సహకరించాలని కోరారు. గత పదేళ్లలో ఏడేళ్లు తుంగభద్ర జలాశయానికి ఎక్కువగా నీరందేదని, ప్రస్తుతం వర్షాలు రాకపోవడంతో ఈ దుస్థితి నెలకుందన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి ఇబ్బందులుపడాల్సిన అవసరం లేదన్నారు. వర్షాలు పడేందుకు మరింత అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ నిపుణులు కూడా ఆగస్టు రెండో వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారన్నారు. ఏదిఏమైనా డ్యాం నుంచి నీటి లభ్యతపై ఆగస్టు 15వ తేది తరువాతనే స్పష్టమైన వాస్తవ పరిస్థితి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రజలకు తాగు, సాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు ప్రత్యామ్నాయ అంశాలపై దృష్టిసారించి నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్చెల్సీ ఎస్ఈ శేషగిరిరావు, ఈఈ వెంకటరామిరెడ్డి, జడ్పీటీసీ పూల నాగరాజు పాల్గొన్నారు.

జనరేట్ కాని బదిలీల ఆర్డర్లు

ఎస్‌జీ టీచర్ల రిలీవింగ్‌పై సందిగ్ధత

అనంతపురం అర్బన్ : ఎస్‌జీ టీచర్ల రిలీవింగ్‌పై సందిగ్ధత సాగుతూనే ఉంది. ఈ నెల 2వతేదీ నాటికి ఎస్‌జీటీల బదిలీల ప్రక్రియ ముగిసింది. ఈ బదిలీల్లో అత్యధికంగా ఎస్‌జీ టీచర్లు 2500కు పైగానే బదిలీ అయి ఇతర పాఠశాలలకు వెళ్లారు. వీరి జాబితాను రాష్ట్రశాఖ జిల్లా విద్యాశాఖకు పంపాలి. ఇక్కడ పరిశీలించి బదిలీ వివరాలు పక్కాగా ఉన్నాయని ఆమోదం వేసి తిరిగి రాష్ట్రశాఖకు పంపాల్సి ఉంది. రెండ్రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుంది. 4వ తేదీన రిలీవ్ అయి 5వ తేదీన కొత్త పాఠశాలల్లో జాయిన్ కావచ్చని అనుకుంటూ వచ్చారు. కానీ ఇప్పటి వరకూ జాబితా పరిశీలనే కాలేదు. చివరకు బదిలీ టీచర్ల వివరాలు ఆన్‌లైన్‌లో జనరేట్ కాలేదు. దీంతో ఎస్‌జీ టీచర్లు రిలీవ్ ఆర్డర్ల కోసం ఎదురుచూస్తూ వస్తున్నారు. ఇక్కడ జిల్లా అధికారులు సైతం వారికి ఎలాంటి సమాధానం ఇవ్వలేకపోతున్నారు. శుక్ర, శని, ఆదివారం రాష్ట్ర అధికారులకు సెలవు దినాలు. ఈ నేపథ్యంలో ఎస్‌జీటీల ఆర్డర్లు ఈ రెండు రోజుల్లో వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. మరోవైపు ఇంకా చిత్తూరు, శ్రీకాకుళం, నెల్లూరు ఇలా ఆరు జిల్లాల్లో బదిలీల ప్రక్రియ కొనసాగుతుందంటున్నారు. పూర్తయిన తర్వాతనే ఎస్‌జీటీలందరికీ ఒకేసారి రిలీవ్ ఆర్డర్లు ఆన్‌లైన్‌లో జనరేట్ అయ్యే అవకాశాలు లేకపోలేదన్న వాదనలున్నాయి. ఇదే నిజమైతే వచ్చే వారంలో ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు కొత్త పాఠశాలల్లో జాయిన్ అయిపోయారు. బదిలీ అయినా రిలీవ్ ఆర్డర్ల కోసం ఎస్‌జీటీలు టెన్షన్ పడుతూ ఎదురు చూస్తున్నారు. అయితే అందరికీ ఒకే జాయిన్ తేదీని నిర్ణయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎస్సీ వర్గీకరణ కోసం ముస్లింల ప్రార్థనలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులు ఎస్సీ వర్గీకరణ చేసేలా మంచి బుద్ది ప్రసాదించాలని ముస్లింలు ప్రార్థనలుచేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మధు మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగాయి. ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో ముస్లిం మతపెద్దలతో ప్రార్ధనలు చేయించారు. కార్యక్రమంలో మహమ్మద్ ఫరూక్, హాజీపీరా, షూకూర్, అబ్దుల్ రజాక్, నిసార్ అహమ్మద్, హనుమంతు పాల్గొన్నారు.

ఏసీలు, ఫ్యాన్‌లకు మరమ్మతులు

అనంతపురం వైద్యం : సర్వజనాస్పత్రిలోని పలు వార్డుల్లో అమర్చిన ఏసీలు, ఫ్యాన్‌లకు నెంబర్లు వేస్తున్నామని, సమస్య వచ్చిన వెంటనే మరమ్మతులు చేస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సర్వజనాస్పత్రిలోని మేల్, ఫీమేల్ బర్న్స్ వార్డుల్లో పనిచేయని ఏసీలు, ఫ్యాన్‌లకు సిబ్బందిచే మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ బర్న్స్ వార్డుల్లో ఏసీలు, అక్కడక్కడ ఫ్యాన్‌లు పనిచేయకపోవడం వాస్తవమేనని.. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా మరమ్మతులు చేపడుతున్నామన్నారు. కొన్ని ఏసీలకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పనిచేయడం లేదన్నారు. వార్డుల్లో ఏయే ఏసీలు, ఫ్యాన్‌లు పనిచేయలేదని తెలుకుని వెంటనే మరమ్మతులు చేసేందుకు నెంబరింగ్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. హెచ్‌ఓడీ వైద్యులు, సిబ్బంది సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సకాలంలోనే మరమ్మతులు చేసి రోగులకు అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ శ్వేత, ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను పరామర్శించిన బీజేపీ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : విజయనగర్ కాలనీ సమీపంలో గుడిసెల తొలగింపు నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన స్థానిక కార్పొరేటర్ ఉమామహేశ్వర్‌ను బీజేపీ నాయకులు పరామర్శించారు. అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, నగర అధ్యక్షుడు శ్రీనివాసులు పరామర్శించి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్లు కూలదోయడం బాధాకరమన్నారు. ఇళ్లు నిర్మించే సమయంలో సూచించకుండా ఎంతో కష్టపడి కట్టుకున్న వాటిని కూల్చడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోమయ్య, వెంకటేశ్వరరావు, నరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

జేఎన్‌టీయూ: ఇంజనీరింగ్ కళాశాలల్లో జరిగే అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూ రెక్టార్ సుబ్బారావుకు సమాజ్‌వాది పార్టీ యువజన నాయకులు ఎం. అశ్వర్థ, ప్రకాష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు, మార్క్స్ మెమో, కలర్ జిరాక్స్‌తో అక్రమంగా అడ్మిషన్‌లు చేసుకుంటున్నారన్నారు. కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇలా కొన్ని కళాశాలలు అడ్డదారులు తొక్కుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలాజి, కిశోర్, నారాయణస్వామి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణతోనే మానవ వికాసం : ఎస్ఐ

అనంతపురం అర్బన్: ప్రకృతి పరిరక్షణతోనే మానవ వికాసం ముడిపడి ఉందని పట్టణ నాలుగో స్టేషన్ ఎస్ఐ సాగర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రుద్రంపేటలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ... మానవ జీవితానికి సమతుల్యత ప్రకృతితోనే లభిస్తుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోకపోతే మానవ జీవితానికే ముప్పు వాటిల్లుతుందన్నారు. అందుకే పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి మానవుని ప్రాణదాత అన్నారు. ప్రకృతి పరిరక్షణతోనే ఆరోగ్య, సుఖమయ జీవితం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, వైస్ ప్రిన్సిపాల్ దాదాఖలందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తా'



రిజిస్ట్రార్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న రంగానాయక్

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ వర్సిటీ అభివృద్ధికి తన వంతు సేవలందిస్తానని జేఎన్‌టీయూ నూతన ఫైనాన్స్ ఆఫీసర్ రంగానాయక్ పేర్కొన్నారు. ఫైనాన్స్ ఆఫీసర్‌గా రంగానాయక్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ కృష్ణయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన వర్సిటీలో ప్రస్తుతం ఓటీపీఆర్‌ఐలో డిప్యూటీ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఫైనాన్స్ ఆఫీసర్‌గా నియమించిన వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ కృష్ణయ్యకు, రెక్టార్ సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షల విభాగం ఖాళీ..!

గ్రామీణ విద్యార్థులకు చుక్కలు చూపుతున్న సిబ్బంది

ఎస్కేయూ: విద్యార్థులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు ఎస్కేయూ పరీక్షల విభాగం ఉద్యోగులు. విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం జిల్లాలోని వివిధ మారుమూల గ్రామాల నుంచి వస్తే ఆ సీటు వద్ద లేరు మధ్యాహ్నం రమ్మంటున్నారు.. మధ్యాహ్నం వస్తే సంబంధిత సీటు ఉద్యోగి ఈ రోజు రాలేదు... రేపు రండి అంటూ తిప్పుతున్నారు. ఎస్కేయూకు మార్కుల జాబితాల కోసం వచ్చే విద్యార్థులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఐదురోజుల క్రితం పరీక్షల విభాగంలోని నలుగురు ఉద్యోగులను బదిలీ చేశారు. బదిలీ అయిన ఆ సీట్లకు ఉద్యోగులు విధుల్లో చేరకపోవడంతో సర్టిఫికెట్లు కోసం వచ్చే గ్రామీణ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు 2013-14లో కాన్వకేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపకుండా ఉద్యోగులు వాటిని తమ వద్దే ఉంచుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పరీక్షల విభాగంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.



ఉద్యోగులు లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

పేదలకు అండగా సీపీఐ

ప్రత్యామ్నాయం కల్పించకుండా కూల్చివేయడం దారుణం : జగదీష్

అనంతపురం సెంట్రల్: పేదలకు అండగా సీపీఐ అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం విజయనగర కాలనీలో కూల్చివేసిన నిర్మాణాలను సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ ఆధ్వర్యంలో సీపీఐ బృందం పరిశీలించింది. అక్కడకు వెళ్లిన సీపీఐ నాయకులతో స్థానిక బాధితులు బోరుమంటూ గోడు చెప్పుకున్నారు. ఇంట్లో బాలింత ఉందన్న వదలకుండా గడువు ఇవ్వకుండా అధికారులు నిర్మాణాలను కూల్చివేశారన్నారు. కాళ్లు పట్టుకున్నా అధికారులు కనికరించకుండా నేలమట్టం చేశారన్నారు. ఉన్న గూడు పోయింది... అనాథలుగా మిగిలాం.... ఎక్కడ తలదాచుకోవాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. దీంతో స్పందించిన సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ పేదలన్న కనికరం లేకుండా తలదాచుకోవడానికి గూడు లేకుండా చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తరిమికొట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, లింగమయ్య, గోపాల్, నారాయణస్వామి, అల్లీపీరా, రమేష్, గాదిలింగలు పాల్గొన్నారు.

తపాల అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా వెంకటరెడ్డి

అనంతపురం సెంట్రల్: తపాలాశాఖ ప్రధాన కార్యాలయంలోని అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా వెంకటరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజీవ్‌కుమార్ గుప్తా కర్నూలుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన గత వారంలోనే రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో చిత్తూరు నుంచి అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకటరెడ్డిని బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తపాలా వినియోగదారులందరికీ తగిన విధంగా సేవలందించేలా చూస్తామన్నారు. సిబ్బందిని అందరిని కలుపుకుని పోయిఎలాంటి సమస్యలకు తావు లేకుండా వినియోగదారులకు సేవలు అందిస్తామన్నారు.

నారాయణసేవ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

అనంతపురం టౌన్ : సాయిభారతి మానసిక వికలాంగుల పాఠశాలలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సతీమణి విజయలక్ష్మి నారాయణసేవను ప్రారంభించారు. సాయిసంస్థ ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డులోని సాయిభారతి మానసిక పాఠశాలలో ఇకనుంచి ప్రతిరోజు నారాయణసేవ నిర్వహించేందుకూగాను శుక్రవారం ఎమ్మెల్యే సతీమణి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఈర్ష్య, ద్వేషం, అసూయ వంటివి లేని మానసిక వికలాంగ చిన్నారుల్లో భగవంతున్ని చూడవచ్చన్నారు. అనంతరం చిన్నారులకు ముఖ్య అతిథి చేతులమీదుగా భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో సాయిసంస్థ అధ్యక్షుడు విజయసాయికుమార్, సిబ్బంది రాఘవ, కిరణ్‌కుమార్, బాలు, నారాయణస్వామి, అల్లాబకాష్, సాయిభారతి స్కూల్ నిర్వాహకురాలు శిరీష పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి విజయలక్ష్మి

రైతుల కోసం పనిచేయండి: జేసీ-2

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ, అనుబంధ శాఖాధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జేసీ-2 ఖాజామొహిద్దీన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ప్రాథమిక రంగ మిషన్ పరిధిలోని శాఖాధికారులతో ఆయన సమావేశమయ్యారు. వివిధ పథకాల కింద లక్ష్యాలను సకాలంలో సాధించేలా ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలను అర్హులైన వారికి అందించాలన్నారు. మరో రెండు రోజుల్లోపు ఈ క్రాపింగ్ పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకుఅందుబాటులోఉండి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఇన్‌పుట్‌సబ్సిడీపై వచ్చిన ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జేడీఏ శ్రీరామమూర్తి, సెరికల్చర్ జేడీ అరుణకుమారి, ఉద్యానశాఖ డీడీ సుబ్బరాయుడు, మత్స్య శాఖ డీడీ హీరానాయక్ పాల్గొన్నారు.

జగన్‌ను జనమే తరిమికొడతారు -గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్

అనంతపురం అర్బన్: ప్రతిపక్ష నేత జగన్‌ను జనమే తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్ హెచ్చరించారు. సీఎం చంద్రబాబుపై జగన్ మాట్లాడిన తీరును శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తప్పుపట్టారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేలకోట్లు దోచుకుని అవినీతి సామ్రాట్‌గా పేరుతెచ్చుకున్నది నీవు కాదా అని జగన్‌ను ప్రశ్నించారు. మచ్చలేని సీఎంను నడిరోడ్డుపై కాల్చి చంపాలని నీ మాటలు వింటుంటునే ప్రజలు అసహ్యంచుకుంటున్నారన్నారు. మైనార్టీలపై ఓట్ల కోసమే ఎనలేని ప్రేమ ఒలకపోస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

అవగాహనతోనే అగ్నిప్రమాదాల నివారణ


అనంతపురం సెంట్రల్: అగ్నిప్రమాదాల నివారణకు తగిన విధంగా అవగాహన ఉంటే సురక్షితంగా బయటపడవచ్చని స్టేషన్ అగ్నిమాపక అధికారి లింగమయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రావణి డిగ్రీ, పీజీ మహిళా కళాశాలలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఆపద నుంచి ఎలా బయటపడాలి... మంటలను ఎలా అదుపు చేయాలన్న దానిపై డెమోతో వివరించారు.

రెండు పరుగులు ఆధిక్యత సాధించిన అనంత జట్టు

అనంతపురం స్పోర్ట్స్: ఒంగోలులో జరుగుతున్న ఆంధ్రా అండర్-16 గ్రూప్ బి పోటీల్లో అనంతపురం జట్టు ఆతిథ్య ప్రకాశం జట్టుపై 2 పరుగుల తేడాతో ఆధిక్యత సాధించింది. శుక్రవారం పోటీ ఆసక్తికరంగా సాగింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 211 పరుగులు చేయగా... ప్రకాశం జట్టు 209 పరుగులు చేసి ఆలౌటైంది. అనంతపురం జట్టులో శరత్‌కుమార్ 3 వికెట్లు, వెంకటరమణ, గణేష్‌రెడ్డి, యోగానంద చెరో 2 వికెట్లు తీసి మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత సాధించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 71 పరుగులు చేసి 4 వికెట్లు కోల్పోయారు. యోగానంద 26 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమివేద్దాం : వీసీ

ఎస్కేయూ: ర్యాగింగ్ భూతాన్ని తరిమివేసి ఎస్కేయూను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దుతామని వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూలో భారత జాతీయ విద్యార్థి సంఘం(ఎన్ఎస్‌యూఐ)ఆధ్వర్యంలో వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దడానికి విద్యార్థులు సహకరించాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌వైపు వెళ్లి భవిష్యత్‌ను పాడుచేసుకోకూడా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పులిరాజు, రమణ, జయప్ప, బాలు, చంద్ర, ముని, బాషా పాల్గొన్నారు.



యాంటీ ర్యాగింగ్ పోస్టర్లు విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

కార్పొరేటర్ ఉమామహేశ్వర్‌పై ఫిర్యాదు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : కార్పొరేటర్ ఉమామహేశ్వర్‌పై విజయనగర కాలనీకి చెందిన ఎం. కేశవ్ అనే వ్యక్తి శనివారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయ నగర కాలనీలో ప్రభుత్వ స్థలమని తెలిసినా.... తనతో పాటు మరికొంత మంది నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ. 40 వేలు తీసుకుని మోసం చేశాడంటూ ఫిర్యాదు చేశారు. డబ్బులు అడిగితే ఇచ్చేది లేదంటూ బెదిరింపులకు దిగుతున్నాడన్నారు. కాగా.... సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కార్పొరేటర్ ఉమామహేశ్వర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ఘర్షణ

ఎస్కేయూ: నగర శివారులోని ఓ ఇంజనీరింగ్ కళాశాల క్యాంటీన్‌లో శుక్రవారం మధ్యాహ్నం నలుగురు విద్యార్థులు ఘర్షణ పడి పరస్పరం కొట్టుకున్నారు. వెంటనే కళాశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు ఒకే విభాగానికి చెందిన నలుగురు విద్యార్థులు క్యాంటీన్‌లో టీ తాగుతూ టీ మరక లు మీదపడడంతో మాటా మాటా పెరిగి ఘర్షణపడ్డారని వివరించారు. ర్యాగింగ్ కాదని, విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి కళాశాలకు పంపినట్లు ఎస్ఐ అబ్దుల్‌ఖరీమ్ తెలిపారు.

ప్రభుత్వ న్యాయవాదిగా లేపాక్షి నాయుడు

అనంతపురం లీగల్: అనంతపురం జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా వై. లేపాక్షినాయుడును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పనిచేసిన రాజశేఖర్ గౌడ్ పదవీకాలం పూర్తీ కావడంతో ప్రస్తుతం కళ్యాణదుర్గం అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది పార్థసారధి ఈ పోస్టును అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లేపాక్షినాయుడు ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన ఆయన 1993లో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. ప్రస్తుతం ప్రభుత్వ న్యాయవాదిగా జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో ప్రభుత్వం తరపున కేసులను వాదిస్తారు. ఈ పదవిలో ఆయన 3 సంవత్సరాల పాటు కొనసాగుతారు.

స్థుతి ఆరాధానను జయప్రదం చేయండి

అనంతపురం సెంట్రల్ : లెమన్స్ యువలేంజికల్ ఫెలోషిప్ ఇంటర్నేషనల్ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించు 82వ వార్షికోత్సవ స్థుతి ఆరాధనను జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఆరాధన శనివారం సాయంత్రం 6 గంటలకు ఎల్ఈఎఫ్ చర్చి అరవింద్ నగర్‌లో పాతపోస్టాఫీసు ఎదురుగా నిర్వహిస్తామన్నారు. ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్స్ ఖేలేబ్ డ్యానియల్ హాజరవుతారని, వివరాలకు 9291535321 సంప్రదించవచ్చన్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు

మేయర్ మదమంచి స్వరూప

అనంతపురం అర్బన్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి లేదని నగర మేయర్ మదమంచి స్వరూప మండిపడ్డారు. నంద్యాల సభలో సీఎంపై జగన్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆమె ఖండించారు. సుదీర్ఘ అనుభవం ఉన్న సీఎం చంద్రబాబుపై విమర్శలు సరికావన్నారు. జగన్ ప్రవర్తన ఉన్మాదిలా ఉందన్నారు. అతనిది నేర పూరిత మనస్తత్వమని ధ్వజమెత్తారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు కూడబెట్టారని ఆరోపించారు. అలాంటి అవినీతి పరుడు సీఎంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి జగన్ అడుగడుగునా అడ్డుపడుతున్నారన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలో ప్రభుత్వాస్పత్రి క్వార్టర్స్‌లో నివాసముంటున్న డాక్టర్ షరీఫ్‌కు చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. ఆ మేరకు ఆయన టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. వైద్యుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.... సదరు వైద్యుడు వైఎస్ఆర్ ఆస్పత్రి వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేశాడు. అక్కడ విధులు నిర్వర్తించి ఉదయం ఇంటికి వెళ్ళేందుకుగా నూ ద్విచక్రవాహనం తీసుకునేందుకు పార్కింగ్ స్థలానికి వె ళ్లాడు. అక్కడ బైక్ కనిపించకపోవడంతో టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆర్టీసీ ఈడీఓను కలిసిన ఈయూ నాయకులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లా పర్యటనకు వచ్చిన ఆర్టీసీ ఈడీఓ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్)జయరావును జిల్లా రీజనల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం డ్వామా హాల్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువ కప్పి సత్కరించారు. ఇదే సందర్భంలో కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్, రీజనల్ కార్యదర్శి పీఎస్ ఖాన్, రీజనల్ సంయుక్త కార్యదర్శి కొండయ్య, ప్రచార కార్యదర్శి కల్లప్ప, కోశాధికారి నాగరాజా రెడ్డి, నాయకులు రామిరెడ్డి, శ్రీరాములు, రఘువీరా పాల్గొన్నారు.

కనులపండువగా వరలక్ష్మీ వ్రతాలు



కొత్తూరు అమ్మవారిశాలలో ప్రత్యేక అలంకరణలో వాసవీమాత, పూజలందుకుంటున్న వరలక్ష్మీ మాత, వ్రతమాచరిస్తున్న భక్తులు, విశేషాలంకరణలో వరలక్ష్మీదేవి

అనంతపురం టౌన్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను కనులపండువగా నిర్వహించారు. కొత్తూం అమ్మవారిశాల, ఐదో రోడ్డులోని కనకదుర్గభవాని దేవాలయం, హెచ్చెల్సీ కాలనీలోని ననసకోట ముత్యాలమ్మ దేవాలయాలలో వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొత్తూరు అమ్మవారిశాలలో ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు మచ్చా నరసింహులు నేతృత్వంలో వాసవీమాతకు ప్రత్యేక అలంకరణలు, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున హాజరైన మహిళాభక్తులు ఆలయ ఆవరణలో వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా ఆచరించారు. ఐదో రోడ్డులోని కనకదుర్గ భవాని దేవాలయంలో మాతాభవాని హైమావతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ ఆవరణలో గణపతి హోమం, దుర్గాహోమాలు నిర్వహించారు. హెచ్చెల్సీ కాలనీలోని ననసకోట ముత్యాలమ్మ దేవాలయంలోనూ ధర్మకర్త శేఖర్‌బాబు నేతృత్వంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశేష అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో మహిళలు తమ తమ గృహాల్లో వ్రతాలను ఆచరించారు. పిండివంటలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం ముత్తైదువులను ఇంటికి పిలిచి వాయనాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

అవార్డులతో ఆదర్శంగా నిలిచారు

ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వీడ్కోలు సభలో వక్తలు

అనంతపురం జిల్లా పరిషత్తు : ఉద్యోగ విధులు నిర్వర్తించడంతో పాటు అవార్డులు పొందిన ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వైఆర్ సుబ్రహ్మణ్యం ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక మూడోరోడ్డులోని గొంగడి రామప్ప కల్యాణ మండపంలో ఎస్ఈ సుబ్రహ్మణ్యం పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ ఎస్ఈ శివకుమార్ మాట్లాడుతూ జేఈ నుంచి ఎస్ఈ వరకు వివిధ హోదాల్లో పనిచేసిన సుబ్రహ్మణ్యం రహదారులు, భవనాల శాఖలో ఉన్నత సేవలు అందించారన్నారు. జిల్లా కేంద్రంలో పనిచేసిన మూడేళ్లలో రహదారుల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. సింగిల్ లేన్ రోడ్లను డబుల్ లేన్లు రహదారులుగా మార్చడంతో పాటు పలు ప్రాంతాల్లో బ్రిడ్జిలు నిర్మించారన్నారు. ఎస్ఈ శ్రీనాథ్, సిరికల్చర్ జేడీ అరుణకుమారి మాట్లాడుతూ ఎస్ఈ సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయమన్నారు. అవార్డులు పొంది పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఎస్ఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి పంచాయతీరాజ్ శాఖలో గుమస్తాగా పనిచేశారని, ఆయన సూచనల మేరకు ఇంజనీరింగ్ చదివానన్నారు. అధికారిగా సేవలందించడంతో పాటు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడమూ తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. ఆ క్రమంలోనే అవార్డులు పొందినట్లు చెప్పారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కాంట్రాక్టర్ల సహకారం మరువలేనిదన్నారు. అనంతరం ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఈలు పుల్లయ్య, సంజీవరాయుడు, మురళీకృష్ణ, రాధిక, రిటైర్డ్ ఈఈ మనోహర్, బలిజ సంఘం అధ్యక్షుడు వెంకటరాముడు, రమణ పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

తరగతుల నిర్వహణపై వీసీ ఆకస్మిక తనిఖీ

పలువురు ఆచార్యులు, విద్యార్థులకు మెమోలు

ఎస్కేయూ : ఎస్కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య రాజగోపాల్ శుక్రవారం వర్సిటీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాటనీ, జువాలజీ, ఫైనాన్స్ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాటనీ, జువాలజీ విభాగంలో తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల్లో నలుగురు ఆచార్యులు, 8 మంది పరిశోధక విద్యార్థులు అందుబాటులో లేకపోవడంతో మెమోలు జారీ చేయాలని రిజిస్ట్రార్ సుధాకర్‌బాబును ఆదేశించారు. విధులకు హాజరుకాకుంటే ఇంటికి పంపుతామని హెచ్చరించారు. చివరగా ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించారు. వీసీ వెంట ప్రధానాచార్యులు సీఎన్ కృష్ణానాయక్, రంగస్వామి ఉన్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు

ప్రత్యేక ప్రణాళికలు : ఎస్పీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం : విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదలైంది. జిల్లాలోని ఏ విద్యాసంస్థల్లోనూ ర్యాగింగ్ జరగకుండా ఉండేలా కార్యాచరణకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ముందుగా జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్, మెడికల్, వృత్తి విద్యాకోర్సుల కళాశాలల యాజమాన్యాలు, ఆయా ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలతో ఈ నెల 6వ తేదీన అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. నగరంలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో అదే రోజు ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభమవుతుం దన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, కమిటీలు హాజరుకావాలన్నారు. విద్య ముసుగులో వికృతక్రీడలకు పాల్పడితే సంబంధిత కళాశాలల యాజమానులు, ఘటనలకు పాల్పడినవారు, ప్రోత్సహించే వారికి చట్టం ఎలా వ్యవహరిస్తుం దో అవగాహన పరుస్తామన్నారు. పీవీకేకే కళాశాల విద్యార్థి నితీష్‌కుమార్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో స్వతహాగా గొంతుకోసుకున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. ఈ ఘటనపై ఇంకా దర్యాప్తు కొన సాగుతోందన్నారు. తాజాగా అనంతలక్ష్మి కళాశాలలో శుక్రవారం జరిగిన ఘటనపైనా విచారణ జరు గుతోందన్నారు. ర్యాగింగ్ జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత విద్యార్థులు, కళాశాల ర్యాగింగ్ నిరోధక కమిటీపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ర్యాగింగ్‌ను ఉపేక్షించబోమన్నా రు.

ఉచిత శిక్షణకు గిరిజన యువత దరఖాస్తు చేసుకోండి

అనంతపురం సెంట్రల్ : గిరిజన యువత ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ అధికారి కొండలరావు తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువత, యువకులకు సూర్యమిత్ర నైపుణ్య శిక్షణాభివృద్ధిలో భాగంగా సోలార్ సిస్టమ్, హ్యాండ్ రింగ్, ఇన్‌స్టాలేషన్ నిర్వహణపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో మూడు నెలలు శిక్షణను ఎన్ఆర్ఈడీసీఏపీ, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇస్తుందన్నారు. 18 నుంచి 30 సంవత్సరాలలోపు యువతీ, యువకులు అర్హులన్నారు. ఐటీఐలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, డిప్లమో మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి, విద్యార్హత ఉన్న యువతీ, యువకులు బయోడేటా, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో దరఖాస్తును ఈ నెల 15లోగా పెన్నార్ భవన్‌లోని జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అందించాలని కోరారు.

వెంగమునిస్వామికి మారుపూజ

ముదిగుబ్బ: మండలంలోని తిమ్మానాయునిపాలెంలో వెలసిన అవదూత వెంగమునిస్వామి(వెంగ గురుడు)కి శుక్రవారం మారుపూజ నిర్వహించారు. చందనోత్సవం, ఆరాధన అనంతరం స్వామివారికి మారుపూజ చేయడం ఆనవాయితీ. అందులో భాగంగానే శుక్రవారం మారుపూజ చేశారు. మారుపూజకు వందలాదిగా భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. పూజారి వెంగమునిరెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



ప్రత్యేక అలంకరణలో వెంగముని స్వామి ←

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం





ధర్మవరంలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న బాష్యం విద్యార్థులు - బత్తలపల్లిలో అలంకరణలో లక్ష్మీదేవి

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వడ్డేవీధిలోని లక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు. అమ్మవారిని రకరకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. సామూహిక కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం వరలక్ష్మిదేవి ఉత్సవ విగ్రహాన్ని హంసవాహనంపై ఉంచి గ్రామమంతా ఊరేగించారు. రకరకాల టపాసులు కాల్చారు. భక్తులు ఉత్సవ విగ్రహానికి కొబ్బరి కాయలు కొట్టించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని బాష్యం పాఠశాలలో వరలక్ష్మీవ్రతాన్ని ఉపాధ్యాయబృందం, విద్యార్థులు శుక్రవారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.వరలక్ష్మీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ చక్రవర్తి విద్యార్థులు, తల్లిదండ్రులు ఎల్లవేళలా వారికి మంచి జరగాలని ఈ వ్రతం ద్వారా ఆ దేవుడుని మనసారా కోరుకుంటున్నానన్నారు. విద్యార్థులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చామ్స్ ఇన్‌చార్జ్ ఉమాదేవి, సురేశ్, జయక్రిష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విశేష అలంకరణలో అమ్మవారు (తాడిమర్రి)

తాడిమర్రి: మహావరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని తాడిమర్రిలో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఉదయమే అమ్మవారి ప్రతిమను తయారు చేసి పసుపు కుంకుమతో అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం మహామంగళహారతి ఇచ్చి ఇంటిల్లిపాది తీర్థప్రసాదాలు తీసుకున్నారు. దీనికి తోడు స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా పూజలు చేశారు.



స్మశానాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, అధికారులు

శ్మశానాన్ని పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్

ధర్మవరంఅర్బన్: పట్టణంలో శ్మశానాన్ని మున్సిపల్ ఛైర్మన్ బీరే గోపాలక్రిష్ణ, కమిషనర్ గుర్రంరవి, అధికారులు శుక్రవారం పరిశీలించారు. శ్మశాన వాటికలో ఉన్న రాళ్లగుట్టలను, ముళ్ళకంపలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ మురళి, శానటరీ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణశర్మ, బాబ్జాన్, కౌన్సిలర్ బండారు రామాంజినేయులు, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు పరిశే సుధాకర్, టీడీపీ నాయకులు లింగం చంద్రశేఖర్, చారుగుండ్ల ఓబుళేశు, యజ్జేరామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల ర్యాలీ

ధర్మవరంఅర్బన్: కార్మికుల పొట్టకొట్టే జీఓ 279ను వెంటనే రద్దుచేయాలని, జీఓ నెంబర్ 151 ప్రకారం వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్టు యూనియన్ నాయకులు, పారిశుధ్య కార్మికులు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సీపీఎం కార్యాలయం నుండి ప్రారంభమై ప్రధాన రహదారులలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఈటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాగైన 279 జీఓను అమలుచేసి మున్సిపల్ కార్మికుల పొట్టలు కొట్టి రోడ్డు పాలు చేయాలని చూస్తోందన్నారు. కావున పోరాటాల ద్వారా మున్సిపల్ కార్మికులు రూ.11వేలు జీతాలు సాధించుకొన్నారని వచ్చే కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు ఉద్యోగ భద్రత తదితర విషయాలు ఈ జీఓలో స్పష్టత లేదన్నారు. గతంలో ఒక మైక్రో ప్యాకెట్‌కు 350 నుండి 370 కుటుంబాలకు ముగ్గురు కార్మికులు ఉండాలని, అలాంటిది కొన్నిమున్సిపాలిటీల్లో 550 కుటుంబాలకు పెంచి, పనిభారం పెంచారన్నారు. ఈనెల 12న మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామన్నారు. ఈ ర్యాలీలో సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు ఎల్ ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి జేవీరమణ, కోశాదికారి హైదర్‌వలీ, నాయకులు హయూబ్, నారాయణ, పుల్లన్న, వెంకటేశ్, ఆది దస్తగిరి, చౌరెడ్డి, వెంకట రాముడు, ఓబుళేశు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న కార్మికులు

బడిబయటి పిల్లలకూ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి : డిప్యూటీ డీఎంహెచ్ఓ

ధర్మవరంఅర్బన్: మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌ను బడిబయట పిల్లలకు కూడా తప్పని సరిగా వేయించాలని డబ్ల్యూహెచ్ఓ రెప్రజెంటేటివ్ జయచంద్రా, డిప్యూటీ డీఎంహెచ్ యుగంధర్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రితో పాటు నాలుగు సీఎం ఆరోగ్య కేంద్రాలను వారు పరిశీలించి ఎంఆర్ వ్యాక్సిన్ ఎలా వేస్తున్నారు, ఎంత మంది వేశారని తదితర విషయాలను వైద్యాధికారులను, వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం సెలవు రోజు అయిన 9 నెలల నుండి 3సంవత్సరాల వయస్సు పిల్లలను గుర్తించి ఆరోగ్య కేంద్రాలను తీసుకొనివచ్చి ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వారు సూచించారు. ప్రభుత్వం విధించిన గడువులోగా వందశాతం పిల్లలకు వ్యాక్సిన్ వేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. దీనివల్ల భవిష్యత్తులో బిడ్డలకు కొన్ని రోగాలు సోకే ప్రమాదం ఉండదన్నారు. టీకాలు వేసిన తరువాత కొందరు పిల్లలకు ఇంజక్షన్ పొంగే అవకాశం ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆయన తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న వైద్యాధికారి

కేజీబీవీ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్: మండల పరిధిలోని దర్శినమలప్రాథమికో ఆరోగ్య కేంద్ర వైద్యులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో మోటూమర్లవద్ద ఉన్నకస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలోని 218 మంది విద్యార్థినిలకు ఎంఆర్‌వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బందివేశారు. శుక్రవారం కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినిలకు మీజిల్స్- రుబెల్లా టీకాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ వాణిశ్రీ, ఎంపీహెచ్ఈఓ రామక్రిష్ణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణ సమీపంలోని సత్యసాయినగర్‌లో ఐజేఎన్ పాఠశాలలో విద్యార్థుళకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాయిప్రసాద్, కరస్పాండెంట్ ఆంజనేయులు, ఎంపీహెచ్ఎస్ ఈశ్వరమ్మ, ఎంపీహెచ్ఏ శ్యామల, ఆశావర్కర్స్ సువర్ణ, సులోచన పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రి, గంటాపురం, తంబాపురం, కోడేకండ్ల గ్రామాల్లో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రపంచ్ ఆరోగ్య సంస్థ ఆఫీసర్ డాక్టర్ రితేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ వ్యాక్సినేషన్ విధానాన్ని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉపఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున జరిగే ప్రచారంలో ఆయన పాల్గొంటారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 60, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** రాధా, **లక్ష్మీచక్రవర్తి:** వైశాఖ,
వరలక్ష్మి: డీజే, **విజయలక్ష్మి:** బాహుబలి-2,
రంగా సెంట్రల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద దండుపాళ్యం-2, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

హంతకులను అరెస్టు చేయాలి

పోలీస్ స్టేషన్ ఎదుట వాల్మీకుల ధర్నా



పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వాల్మీకులు

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన పవన్ కుమార్‌ను హత్యచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షించాలని డిమాండ్ చేస్తూ వాల్మీకులు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. పవన్‌కుమార్ అనే విద్యార్థిని హత్య చేసిన వారిని పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్‌ఎదుట బైఠాయించిన కాసేపు ధర్నా చేశారు. గురువారం జిల్లాలో ఇద్దరు వాల్మీకులను హత్య చేశారని, వాల్మీకులపై నిర్వహిస్తున్న దాడులు నిర్వహిస్తున్నారన్నారని ఆగ్రహించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు విజ్ఞప్తి చేశారు. నిందితులను అరెస్టుచేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ఈ ధర్నాలో గొట్లూరు చంద్ర, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ధర్మవరంఅర్బన్: ప్రస్తుతం ప్రబలుతున్న విషజ్వరాలను దృష్టిలో ఉంచుకొని స్పందన ఆస్పత్రిలో ఈనెల 6న ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్టు ఆస్పత్రి వైద్యులు బషీర్, సోనియాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరం ఆదివారం ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోటగడ్డ పెద్దమ్మకు ప్రత్యేక పూజలు



ధర్మవరంఅర్బన్: శ్రావణ మాసం, వరలక్ష్మీవ్రతం సందర్భంగా పట్టణంలోని యాదవవీధిలో వెలసిన కోటగడ్డ పెద్దమ్మతల్లికి పూజారి రాంప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నారాయణమ్మ, కమిటీ సభ్యులు నారాయణస్వామి, గుంజరరాము, లక్ష్మణ్, నారప్ప, వెంకటనారాయణ, క్రిష్ణవేణి, ప్రమీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

చంద్రబాబుపై విమర్శలు తగవు : టీడీపీ

ధర్మవరంఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనుచిత వ్యాక్యలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నిక బహిరంగ సభలో జగన్ మాట్లాడిన తీరు అభ్యంతకరంగా ఉందన్నారు. ఆయనకు పెద్దలంటే ఏ మాత్రం గౌరవం లేదన్నారు. ఇకపై ఇలాంటి ఆరోపణలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డ్‌చైర్మన్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు చిప్పలమల్లికార్జున, నాయకులు శ్యామరావు, ఇనయ్‌తుల్లా, కేహెచ్‌ప్రకాశ్, పురుషోత్తంగౌడ్, బీరేకిష్ట, చిగిచెర్ల అరవిందరెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి వేయాలని వైఎస్ జగన్ అంటున్నాడంటే జగన్‌లోని మరోవ్యక్తి ఎలా ఉంటాడో చెప్పకనే తెలుస్తోందని టీడీపీ మండల నాయకులు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తండ్రితో సమాన వయసు గల సీఎం చంద్రబాబును జగన్, అతని అనుచరులు ఇష్టారాజ్యంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామానాయుడు, రవీంద్రారెడ్డి, చలపతి, పెద్దరస, కొంకా నాగార్జున, రమణ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మతి భ్రమించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ముదిగుబ్బలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ కన్వీనర్లు నారాయణస్వామి, దేవేంద్రనాథ్‌రెడ్డి, తుమ్మల సూరి, చికెన్ తిరుపాలు, కేశవనాయుడు, జయకృష్ణ, సుబ్బరాయుడు, కృష్ణమూర్తియాదవ్, మల్లెల నారాయణస్వామి, వెంకటపతి, వడ్డే శీనా, సుధీర్, చంద్ర తదితరులు మాట్లాడారు.

జగన్‌వి చౌకబారు మాటలు : బీజేపీ

వైసీపీ అధినేత జగన్ చౌకబారుమాటలు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునే కాల్చి చంపమని అనడం పద్ధతి కాదని ముదిగుబ్బ బీజేపీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మాలపాటి రామకృష్ణ, కన్వీనర్ సోమలప్రకాశ్‌లు వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

గృహ నిర్మాణాలపై అధికారుల సర్వే

ముదిగుబ్బ: గ్రామాల్లో హౌసింగ్‌కు అర్హులను గుర్తించడానికి శుక్రవారం అధికారులు గ్రామాల్లో సర్వే చేపట్టారు. 3 బృందాలుగా వెళ్లి సర్వేలో పాల్గొన్నారు. దొరిగల్లులో తహసీల్దార్ బృందం, జేకే.పల్లిలో ఎంపీడీఓ బృందం, మలకవేమలలో ఎంఈఓ బృందం ఈ సర్వే నిర్వహించింది. మాజీ ఎమ్మెల్యే మలకవేమల వెంకటరెడ్డి, నాయకులు నాగిరెడ్డి, పతిరెడ్డి, నాగారెడ్డిపల్లి రమణ, కుళ్లాయప్ప, గంగాద్రి, దేవుడు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ధర్మవరంఅర్బన్: ఎస్కేయూ విడుదల చేసిన డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బీఎస్సీలో రుహేనాతాజ్ 95 శాతం, చందన, సత్యరూపేశ్‌లు 94 శాతం, మమత 94 శాతం, సునిత, ఆమని, లావణ్యలు 92 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా బీకాంలో జగదీశ్ 85, ముకుంద 84.5, మాలతి 83, సాయిలీల 83, ధరణి 83 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బీఎస్సీలో 51 మంది, బీకాంలో 23 మంది డిస్టిన్షన్లు సాధించారన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కరస్పాండెంట్

ఘనంగా పెద్దమ్మ ఆలయ కలశ ప్రతిష్ఠ

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో పెద్దమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు హాజరై క్షీరాభిషేకం చేశారు. మాజీ పీఠాధిపతి శంకరజీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ముదిగుబ్బ పాతవూరు పులకించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దాదాపు 10వేల మంది భక్తులు హాజరయ్యారు. వీరికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మహా గణపతిపూజ, శిఖర ప్రతిష్ఠ, గోమాతపూజ, హోమాలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను వేపమండలు, బంతిపూలతో అలంకరించి వెండికిరీటం, గొడుగులు ధరింపజేశారు. భక్తులకు ఆలయకమిటీ అన్ని వసతులు కల్పించింది. ముదిగుబ్బ పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా జనం హాజరయ్యారు. తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఎస్ఐ మగ్బుల్‌బాషా, ఏఓ మల్లేశ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. హోమం ఏర్పాటు చేసి శిఖరప్రతిష్ఠ జరగడం వల్ల 40 రోజులు ఆలయ ప్రాంగణంలో జంతు బలిని నిషేధించినట్టు గ్రామస్థులు తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు గమనించాలని సూచించారు. నలభైరోజులు గ్రామంలో నిష్ఠగా ఉంటారు కావున జంతుబలులు జరగవన్నారు. ఆలాగే ఉచిత పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.



కలశాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం





ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు - అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చేనేత పరిశ్రమను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

ధర్మవరంఅర్బన్: అసలే చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోతుంటే దాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత నిర్వీర్యం చేస్తున్నాయంటూ చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు మండిపడ్డారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర పాలనలో చేనేత రంగం కుదేలవుతోందన్నారు. పెరిగిన ముడిసరుకు ధరలు, పట్టుచీరలకు లబించని గిట్టుబాటు ధర కారణంగా కార్మికులు రోజు కూలీ కూడారాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం 7న చేనేత దినోత్సవం రోజున చేనేత సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించి నిరసన తెలుపుతున్నామన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సెప్టెంబర్ 9న కేంద్ర మంత్రులకు వినతి పత్రాలను అందజేసి 10న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న చేనేత నాయకులు

11న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఐక్యంగా చేనేత సంఘాలన్నీ ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ఎస్‌హెచ్‌బాషా, ఖాదర్‌బాషా, మోహనరంగ తదితరులు పాల్గొన్నారు.

చిగిచెర్ల వద్ద ఆటో బోల్తా : 8 మందికి గాయాలు

ధర్మవరంఅర్బన్: మండల పరిధిలోని చిగిచెర్ల సమీపంలో శుక్రవారం ఉదయం ఆటో బోల్తా పడి 8మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల మేరకు చిగిచెర్ల గ్రామం నుంచి ఉదయం 8గంటలకు విద్యార్థులు, ప్రయాణీకులతో కలిసి ధర్మవరం వైపునకు వస్తుంది. అయితే డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ధర్మవరంలోని సీతారామయ్య, శ్రీసాయి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు స్వాతి, నందిని, శ్రీలక్ష్మీ,ఉమాపతి, విజయ్, సతీశ్‌లతో పాటు బాషా, అమ్మాజాన్ అనే దంపతులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు వెంటనే ఆటోలో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో అమ్మాజాన్ అనేమహిళకు తీవ్రగాయాలయ్యాయి. అయితే డ్రైవర్ అతివేగంగా ఆటో నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ యతేంద్ర అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పీఏ బాషా, టీడీపీ ప్రధానకార్యదర్శి విజయసారధిచౌదరి, చిగిచెర్ల టీడీపీ నాయకులు అరవిందరెడ్డి, పార్థారెడ్డి, జయచంద్రారెడ్డి, శ్రీనివాసులు, ఓబుళపతి, రామాంజినేయులు, గోవిందరెడ్డి, నాగరాజులు గాయపడిన వారిని పరామర్శించారు.



బోల్తా పడిన ఆటో

మర్తాడులో ఈ క్రాప్ బుకింగ్

ముదిగుబ్బ: పంటసాగు చేసిన రైతుల పొలాల్లో వ్యవసాయాధికారులు ఈక్రాప్ బుకింగ్ ద్వారా పంటల వివరాలు నమోదు చేసుకున్నారు. శుక్రవారం వ్యవసాయశాఖ సిబ్బంది మర్తాడులో ఈ క్రాప్ బుకింగ్ చేశారు. ఎంపీఈఓ తేజశ్విని, వీఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, రైతులు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పెయిన్ వైద్యులచే

దంత వైద్యశిబిరం



దంత చికిత్సలు చేస్తున్న వైద్యులు

ముదిగుబ్బ: ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దంత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. వందలాదిమంది చికిత్సలు పొందారు. స్పెయిన్ వైద్య బృందం చికిత్సలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎల్ నరసింహులు, సోమల ప్రకాశ్ పాల్గొన్నారు.

సంగాలలో గ్రామసభ



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్

బత్తలపల్లి: మండలంలోని సంగాల గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల నుంచి ఐదు అర్జీలు వచ్చినట్టు ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, కావున ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి నష్టపోకూడదనే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అధికారులే గ్రామాలకు వచ్చి మీసమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేశ్, ఆర్ఐ అనూరాధ, వీఆర్‌ఓలు, రాముడు, నరసింహమూర్తి, ఆది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూక్ష్మపోషకాల పంపిణీ

ముదిగుబ్బ: పంటసాగు చేసి భూసారపరీక్ష పత్రాలు ఉన్న రైతులకు శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ మల్లేశ్‌కుమార్ రైతులకు సూక్ష్మపోషకాలు అందించారు. జింక్, జిప్సం, బోరాన్ పూర్తీ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోందని, రైతులు వీటిని తీసుకెళ్లి పొలాల్లోకి వేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. భూసార పత్రాలు ఉన్న రైతులు వీటిని ఉచితంగా తీసుకెళ్లవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రహంతుల్లా, ఎంపీఈఓ తిరుమలేశు, రైతులు చికెన్ తిరుపాలు, కృష్ణారెడ్డి, నారాయణ స్వామి, ఆర్‌సీ.ఫకృద్దీన్, హుస్సేన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

గుంతకల్లుటౌన్: వరలక్ష్మి వ్రతం సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు సాయికుమార్ శర్మ అమ్మవారి కి అభిషేకాలు చేసి బంగారు కవచాన్ని ధరింపజేసి విశేష అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.


అలంకరణలో అమ్మవారు

నరకయాతన

- రైల్వే డంపింగ్‌యార్డ్‌తో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- వృద్ధాల కంపు, పొగ భరించలేమంటూ ఆవేదన
- మరో చోటికి తరలించాలని కోరినా స్పందించని రైల్వేశాఖ


రైల్వే డంపింగ్ యార్డు

గుంతకల్లుటౌన్: రైల్వే అధికారులు పట్టణానికి ఆనుకుని డంపింగ్ యార్డును నిర్వహిస్తుండటం శివారు ప్రాంత ప్రజలకు సంకటంగా మారింది. రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల నుంచి వెలువడుతున్న వ్యర్థాలను పోర్టర్స్‌లైన్‌కు సమీపంలో వేస్తుండటం పట్టణ వాసులను ఇబ్బంది పెడుతోంది. ఆలూరు రోడ్డులో రైల్వే అధికారులు డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. దీన్ని రైల్వే హెల్త్ అధికారులు సక్రమంగా నిర్వహించకపోవడంతో పోర్టర్స్ లైన్, డీజిల్ షెడ్‌కు సమీపంలో నివసిస్తున్న పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పశువుల కళేబరాలు తెచ్చి వేస్తుండటం, ఇతర కుళ్లిన పదార్థాలతో సమీప ప్రాంతాలు దుర్గంధంగా మారుతున్నాయి. రైల్వే పారిశుధ్య సిబ్బంది యార్డులోని చెత్తకు నిప్పు పెడుతుండటంతో పొగ ఇళ్లల్లోకి వస్తోందని ఊపిరాడక ఉక్కిరి బిక్కిరవుతున్నామని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. కొందరు చనిపోయిన గేదెలు, కుక్కలు, ఆవులు, పందులను యార్డులో వేస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు గాలికి ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. డపింగ్ యార్డు సమీపంలోని పాఠశాల విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. చికెన్ సెంటర్ల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను రోడ్డుకు ఇరువైపులా వేస్తున్నారు. ఈ విషయంగా మున్సిపల్ అధికారులు రైల్వే అధికారులను సంప్రదించి యార్డును మరో చోటికి తరలించాలని స్థానికులు కోరినా రైల్వే శాఖ పెద్దగా పట్టించుకోలేదు.

పొగ ఇళ్లలోకి వస్తోంది



డంపింగ్ యార్డులో రైల్వే పారిశుధ్య సిబ్బంది చెత్తకు నిప్పు పెట్టడంతో పొగ ఇళ్లలోకి వస్తోంది. పొగ వల్ల దగ్గుతో పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. డంపింగ్ యార్డు వద్ద వాచ్‌మన్‌ను ఏర్పాటు చేసి చెత్తచెదారానికి నిప్పుపెట్టకుండా చర్యలు తీసుకోవాలి.
- ఎంఎం బాబు, పోర్టర్స్‌లైన్ నివాసి

దుర్వాసన భరించలేకున్నాం



డంపింగ్ యార్డులో చనిపోయిన పశు కళేబరాలను వేస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నాం. ఇళ్ల వాకిళ్లను ఎప్పుడూ మూసి ఉంచాల్సి వస్తోంది. కళేబరాలను కుక్కలు పీక్కుతిని ఇళ్ల వద్దకు ఎముకలు తెచ్చి వేస్తున్నాయి.
- జూబేదాబీ, ఆలూరు రోడ్డు కాలనీ నివాసి

యార్డును తొలగించాలి




ఆలూరు రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును తొలగించాలి. పొగ, దుర్వాసన వల్ల రోగాల బారిన పడుతున్నాం. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వెంటనే డపింగ్ యార్డును ఊరి బయటకు తరలించి, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి.
- నబీరసూల్, ఆలూరురోడ్డు కాలనీ

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్‌జితేంద్రగౌడ్ శనివారం ఉదయం సంధ్యాలకు వెళ్లారు. కనుక ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 40, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 30

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : గౌతమ్‌నందా
చైతన్య : నక్షత్రం
కేపీఎస్ : ఫిదా
అమృత్: ఫిదా
కేపీఎస్ : గౌతమ్‌నంద
గుత్తి
పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : గౌతమ్‌నందా

జీఓ నెంబరు 279 రద్దు చేయాలంటూ నిరసన


నోటికి నల్లరిబ్బన్లను కట్టుకుని నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

గుత్తి: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రోడ్డుపాలు చేసే జీఓ 279 జీవోను రద్దు చేయాలంటూ స్థానిక మున్సిపల్ కార్మిక సంఘం, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం మౌన ప్రదర్శన నిర్వహించారు. నోటికి నల్లరిబ్బన్లను కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మున్సిపల్ పారిశుధ్యకార్మికుల జీవితాలతో చెలగాటమాడుతోందని, తక్షణమే జీఓ 279ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీఓ పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే జీఓ 279 రద్దు చేయని పక్షంలో ఈ నెల 22వ తేదీ వరకు దశల వారిగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షుడు మహేశ్, కార్యదర్శి రామాంజినేయులు, నాయకులు నాగేంద్ర, ఈరన్న, పుల్లన్న, సుధాకర్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లుటౌన్: మండలంలోని కదిరిపల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి, నాగేశ్వరరావుపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఎస్పీ నాయకులు డీఎస్పీ శ్రీధర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటకొండయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం మహేంద్ర మాట్లాడుతూ నారాయణస్వామి, నాగేశ్వరరావుపై అగ్రవర్ణకులాల వారు దాడిచేసి ఊరి నుంచి బహిష్కరించారన్నారు. నారాయణస్వామి భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గ్రామంలో పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రాన్ని ఇచ్చిన వారిలో పట్టణ అధ్యక్షుడు కోరి చంద్రశేఖర్, కార్యదర్శులు రామాంజనేయులు, పక్కుద్దీన్, మండల అధ్యక్షుడు గోవిందు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, వీరనాగరాజు ఉన్నారు.

భోజనశాల ప్రారంభం

గుంతకల్లురూరల్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ చెరువు నాగమ్మ ఆలయంలో భక్తులకోసం నూతనంగా నిర్మించిన భోజనశాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే గంగాభిషేకం, కుంకుమార్చనలు, విశేషపుష్పాలతో అలంకరణ చేశారు. శనివారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గుంతకల్లుటౌన్: పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద శుక్రవారం మధ్యాహ్నం రాజేశ్వరీ డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన కారు ట్రీగార్డు కోసం తవ్విన గుంతలో పడింది. పట్టణంలోని 60 అడుగుల రోడ్డులోని రాజేశ్వరీ డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన మారుతీ కారు బస్టాండ్ వైపు వెళుతూ ఆర్‌ఆర్ హోటల్ వద్ద గుంతలో పడింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కారు గుంతలో పడడంతో ట్రాఫిక్ జామ్ అయింది.

కనిపించని హెచ్చరిక బోర్డులు

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాముల విగ్రహం నుంచి టీవీ స్టేషన్ సమీపంలోని మదర్‌థెరిసా విగ్రహం వరకు టీగార్డు పనులను 20 రోజుల క్రితం ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కే అపర్ణ ప్రారంభించారు. 10 రోజుల నుంచి పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద నుంచి సీపీఎం కార్యాలయం వరకు డివైడర్లను తొలగించి గుంతలు తవ్వుతున్నారు. కాంట్రాక్టర్ పనులు జరిగే సమయంలో ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో కళాశాలకు వెళ్లే విద్యార్థులు గుంతలో పడి గాయపడుతున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

9న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

గుంతకల్లురూరల్: మండలంలోని జీ కొట్టాల గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఈ నెల 9వ తేదీన శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ, 8వ తేదీల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీన ఉదయం 7-49 గంటలకు ప్రతిష్ఠామహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు

పామిడి: మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఎస్‌ఐ రవిశంకర్ రెడ్డి ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. శుక్రవారం ఎద్దులపల్లి రోడ్డులో ఆటోలను తనిఖీ చేశారు. అప్పాజిపేటకు చెందిన ఓ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్‌తో పాటు, రికార్డులన్నీ దగ్గర ఉంచుకోవాలన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

పామిడి: పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విఠోబాస్వామి దేవాలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం చేశారు. కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని వాయనాలు సమర్పించుకున్నారు.

పలు ప్రాంతాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ

పామిడి: మండలంలోని పొళ్ళం, అప్పాజిపేట గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై మూడు వినతులు అందినట్లు తహసీల్దారు బాలాజీ రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ దివాకర్, వీఆర్వో సునీత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై గ్రామసభ


గుండాలతండాలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్


గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లురూరల్: మండలంలోని దోసలుడికి, గుండాతండా గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీఓ శంకర్, హౌసింగ్ అధికారులు కలిసి ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలందరికీ ఎన్టీఆర్ గృహాల నిర్మాణం చేపడుతోందన్నారు. అందులో భాగంగానే ఇళ్లులేని నిరుపేదలను గుర్తించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. స్థలం ఉండి ఇళ్లులేని వారిని, స్థలం, ఇళ్ల లేనివారిని గుర్తించి జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. వీటి ఆధారంగా నిరుపేదలకు ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తారన్నారు.

గుత్తిరూరల్: మండలంలోని లచ్చానుపల్లి, కొజ్జేపల్లి, వన్నేదొడ్డి గ్రామాల్లో శుక్రవారం ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై ఎంపీడీఓ జలజాక్షి, హౌసింగ్ ఏఈ రామాంజినేయులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరి ఇళ్లకు జియో ట్యాగింగ్ చేసి ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శశికళ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో గ్రామసభలు

బెళుగుప్ప: మండలంలోని కోనంపల్లి, ఎన్ గుండ్లపల్లి గ్రామా ల్లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ప్రజాసాధికారిక సర్వేలో తమకు ఇళ్లు మంజూరుచేయాలంటూ కోనంపల్లి నుంచి 107, ఎన్ గుండ్లపల్లి నుంచి 215దరఖాస్తులు రాగా, అర్హు లను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించారు. వీటితో పాటు తగ్గుపర్తిలో కూడా గ్రామసభ నిర్వహించాల్సి ఉం డగా, ఆ గ్రామానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామసభను నిర్వహించకుండా వాయిదా వేశారు.

కార్యక్రమంలో కోంనపల్లిలో హౌసింగ్ ఏఈ హరినా యక్, వీఆర్ఓ గంగన్న, గుండ్లపల్లిలో ఐసీడీఎస్ సూపర్వై జర్ రాధ, వీఆర్ఓ రమేష్‌బాబు, టీడీపీ నాయకులు శివప్ప, రమేష్, దేవప్ప, ఓబుళేషు, తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో వరలక్ష్మి వత్రంలో పాల్గొన్న మహిళలు





సేవాఘడ్‌లో వరలక్ష్మి అమ్మవారి వద్ద కలశాలను ఉంచిన దృశ్యం, ప్రత్యేక అలంకరణలో మాతాజగదాంబ





గుంతకల్లులో పూజలందుకున్న వరలక్ష్మి అమ్మవారు, ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మి అమ్మవారు(గుంతకల్లుటౌన్)

ఘనంగా వరలక్ష్మి వ్రతం

గుంతకల్లుటౌన్: పట్టణంలో పలువురు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్లల్లో వరలక్ష్మి ప్రతిమలను అందంగా అలం కరించి కొలువు దీర్చారు. చుట్టు పక్కల మహిళలను ఆహ్వానించి వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అనంత రం మహి ళలకు పసుపు, కుంకుమతో పాటు జాకెట్, పండ్లను అందజేశారు.

సరస్వతీ విద్యామందిరంలో....

స్థానిక పీడబ్ల్యూడీ కార్యాలయం వెనుక ఉన్న సర స్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని వివిధ పుష్పాల తో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని వాసవీకన్యకా పరమే శ్వరి ఆలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యమహిళలు అమ్మవారికి భక్తి, శ్రద్ధ లతో పంచామృతాభిషేకం, తొమ్మిది రకాల పూలతో అలంకరణ చేశారు. వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుత్తిరూరల్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలోని సేవాఘడ్‌లో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మాతాజగ దాంబ ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వ హించారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తొండపాడు బొలికొండ రంగనాథస్వామి ఆలయంలో కూడా వర లక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

విడపనకల్లు: అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ రామక్రిష్ణ పేర్కొన్నారు. మండలంలోని పెద్దకొట్టాలపల్లి, చీకలగురికి, పాల్తూరు గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై అధికా రులు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్టీఆర్ గృహాలు మంజూరైన ఇళ్లకు జియో ట్యాగ్ చేస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో పేర్లను పరిశీలించి అర్హత ఉన్న వారికి పీఎంజీవై ఇళ్లను, ఆన్‌లైన్‌లో లేని వారికి ఎన్టీఆర్ గృహాలను మం జూరు చేస్తామని పేర్కొన్నారు. 5వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిం చి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షకిలాబేగం, డీటీ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని చాబాల, ధర్మపురి, గూళ్లపాళ్యం, కమలపాడు, వజ్రకరూరు గ్రామాల్లో హౌసింగ్ ఏఈ షౌకత్ అలీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణంలో సమస్యలుంటే గ్రామసభ లో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ఆదిలింగయ్య, ఎంపీడీఓ జాషువా, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఆయా గ్రామాల సర్పంచులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ

గుత్తిరూరల్: మండలంలోని రజాపురం, మార్నేంపల్లి గ్రా మాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం శుక్రవారం ని ర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దారు మునివే లు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. రజాపురంలో నాలుగు, మార్నేంపల్లిలో మూడు అర్జీలను రైతు ల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాము, ఎంపీ టీసీ సభ్యుడు శంకర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

గుంతకల్లులో వర్షం

గుంతకల్లుటౌన్: పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం వ ర్షం కురిసింది. ఉదయం 11-30 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3-30 గంటల వరకు కురిసిన వర్షానికి గుంతబావి వీధి, పాతబస్టాండ్, అంబమ్మ దేవా లయం వద్ద వర్షం నీరు నిండిపోయింది. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు.

హత్య కేసులో భర్త, మరో ఇద్దరి అరెస్టు

గుంతకల్లురూరల్: తనకు మగతనం లేదని నలుగురికీ తె లిస్తే సమాజంలో గౌరవాన్ని కో ల్పోతానని భావించిన ఓ భర్త త న భార్యను కడతేర్చాడు. వజ్రక రూరు మండలంలోని ఎన్ఎన్‌పీ తండాకు చెందిన హరి నాయక్ తనకు సమీప బంధువులైన మ రో ఇద్దరి సహాయంతో పథకం ప్రకారం హత మార్చి పోలీసుల కు దొరికి పోయాడు. ఈ కేసుకు సంబంధించి గుంతకల్లు రూరల్ సీఐ గురునా థ్‌బాబు తెలిపిన మేరకు... వజ్రకరూరు మం డలం ఎన్ఎన్‌పీతండాకు చెందిన సోమ్లానా యక్, దేవమ్మ దంపతుల పెద్దకుమార్తె అంజ లీ బాయి అదే గ్రామానికి చెందిన సుధాకర్ నాయక్, సుంకిబాయి దంపతుల రెండవ కొ డుకు అయిన హరినాయక్ రెండు సంవత్సరా లనుంచి ప్రేమించుకున్నారు. తల్లిదండ్రులను ఒప్పించి 2017 మార్చి 15న పెద్ద సమక్షం లోనే పెళ్లి చేసుకున్నారు. ఈ సందర్భంగా రూ. 50వేల కట్నం ఇచ్చారు. పెళ్లి అయిన కొద్ది రో జులకే దంపతలు మధ్య గొడవలు మొదల య్యాయి. ఈ క్రమంలో హరినాయక్‌కు హె ర్నియా ఆపరేషన్ జరిగింది. ఈ సంఘటనతో వైవాహిక జీవితానికి పనికిరాకుండా పోయా డు. ఈ విషయాన్ని అంజలీ బాయి తన పె ద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించింది. త నకు మగతనం లేదని గ్రామపెద్దలకు తెలియ జేస్తే గ్రామంలో గౌరవాన్ని కోల్పోవడం ఖాయ మని భావించిన హరినాయక్ భార్యను హత్య చేయాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో ఆమెను శింగనమల మండలం చెరువు సా యిబాబా దర్శనం కోసం జూలై 11న తీసుకె ళ్లాడు. సమీప బంధువులైన శింగనమల మం డలం నాగులగుడ్డంతండాకు చెందిన గణేష్‌నా యక్, వజ్రకరూరు మండలం బోడిసానిపల్లి తండాకు చెందిన అనిల్‌కుమార్‌లు కలిసి ఆ మెను కడతేర్చాలని పథకాన్ని రూపొందించా రు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం భార్యను ద్విచక్రవాహనంలో శింగనమల మరు వ వంక వద్దకు రాత్రి 8-30 గంటల స మయంలో తీసుకెళ్లాడు. హరినాయక్ స్నేహి తులు పథకం ప్రకారం ముందే అక్కడకు వెళ్లి అంజలిబాయిని చంపి పాతిపెట్టడానికి గొయ్యి ని తవ్వి ఉంచారు. ద్విచక్ర వాహనంలో అం జలీ బాయిని తీసుకెళ్లిన భర్త హరినాయక్ ఆ మె చున్నీతో గొంతుకు బిగించగా, గణేశ్‌నాయ క్, అనిల్‌కుమార్ నాయక్‌లు కాళ్లు, చేతులు ప ట్టుకుని చంపారు. అంజలీబాయి మృతదేహం పై పెట్రోల్‌పోసి నిప్పంటించారు. తర్వాత శ వాన్ని పూడ్చేసి ఎవరిళ్లకు వారు వెళ్లిపోయా రు. తర్వాత తన భార్య కనిపించడం లేదం టూ జూలై 14వ తేదీన వజ్రకరూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారణ చేపట్టారు. సమీప బంధువులు, గ్రా మాలలోనూ విచారణ చేశారు. హరినాయక్ ఫిర్యాదు ఇచ్చిన మూడు రోజుల తరువాత గ్రామంలో కనిపించకుండా పోయాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు హరినాయ క్‌పై నిఘా ఉంచి అదుపులోకి తీసుకుని తమ దైనశైలిలో విచారణ చేయగా వాస్తవాలు వెల్ల డైనట్లు సీఐ గురునాథ్ బాబు వెల్లడించారు. నిందితులందరినీ అదుపులోకి తీసుకుని వా రు ఇచ్చిన సమాచారం మేరకు శింగనమల చె రువు వద్దకు వెళ్లి మృతదేహాన్ని వెలికితీసి పో స్టుమార్టం చేయించి బాధిత కుటుం బీకులకు అప్పగించామన్నారు. నిందితులపై హత్యకేసు ను నమోదు చేసి ముగ్గురినీ అరెస్టు చేశామ న్నారు. సమావేశంలో వజ్రకరూరు ఎస్ఐ జనా ర్దననాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

సరుకు రవాణాకు పూర్తి సహకారం : డీఆర్ఎం

గుంతకల్లు: సరుకు రవాణాకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని సిమెంటు, తదితర సరుకు రవాణా వినియోగదారులకు డీఆర్ ఎం విజయ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు. శుక్ర వారం ఉదయం స్థానిక డీఆర్ఎం కార్యాల యంలో రైల్వే సరుకు రవాణా సేవల విని యోగదారుల సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ సిమెంటు కంపెనీల ప్ర తినిధులు, రైల్వే శాఖల అధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా డీఆర్ఎం విజయ్ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ రైల్వే తరఫు నుంచి అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తా మని, సరుకు లోడింగ్‌ను పెంచాలని రైల్వే గూడ్స్ వినియోగదారులను కోరారు. ఇప్పటి దాకా లక్ష్యాలకు అనుగుణంగానే సరుకును రవాణా చేశామన్నారు. రానున్న ఏడు నెలల కాలంలో ఎగుమతులను మరింత పెంచాలని సూచించారు. సిమెంటు కంపెనీల ప్రతిని ధులు మాటాడుతూ బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో హైలెవెల్ గూడ్సు ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేయాలని, పూర్తి రేక్ రవాణాకు సిద్ధంగా లేకున్నా, సరుకు రవాణా తక్కువ పరిమా ణంలో ఉంటే గూడ్సు వాగన్లను తగ్గించి సే వలందించాలని కోరారు.

లోడింగ్, అన్‌లో డింగ్ టైమింగ్‌లను పొడిగించాలన్నారు. విజ్ఞప్తులను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తానని డీఆర్ఎం హామీ ఇచ్చారు. సమా వేశంలో వీజీ మైన్స్, జాయ్ ఇండస్ట్రీస్, ఎస్ జేసీఎల్ మైహోం ఇండస్ట్రీస్ లిమిటెడ్, వాసవదత్త సిమెంట్స్, పెన్నా సిమెంటు ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్, భారతి సిమెంట్స్, జువారి సిమెంట్స్, ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, దాల్మియా సిమెంట్స్, తదితర కంపెనీల ప్రతినిధులు, ఏడీఆర్ఎం సుబ్బరా యుడు, సీనియర్ డీసీఎం సీహెచ్ రాకేశ్, సీనియర్ డీఓఎం వీ ఆంజనేయులు, డీఓఎం లు బసవరాజ్, కుమార్ గౌరవ్, ఏఓఎం మురళి మనోహర్, తదితర అధికారులు పాల్గొన్నారు.




రైల్వే వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఎం

9న తైలాభిషేక పండుగ

హిందూపురం అర్బన్: స్థానిక లక్ష్మీపురంలోని బైబిల్ మిషన్ చర్చిలో 9న తైలాభిషేక పండుగ నిర్వహించనున్నట్లు రెవరెండ్ బందెలరాజు, రెవరెండ్ దేవరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తైలాభిషేక పండుగ బైబిల్ మిషన్ ఉపాధ్యక్షుడు శ్యాముల్‌కిరణ్ ఆశీర్వాదంతో జరుగుతున్నదని ఈ పండుగకు బీమవరం నుంచి శాంతిరాజు, హైదరాబాద్ నుంచి జాన్‌క్రీస్తుదాసు, డోన్ నుంచి బందెలరాజు బైబిల్‌మిషన్ రాయలసీమ డైరెక్టర్లు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లు విడుదల చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పండుగలో పాల్గొనాలని వారు కోరారు.

కోరలు చాస్తున్న కాలుష్యం

- పారిశ్రామికవాడను కమ్మేస్తున్న పొగ
- కార్మికులకు శ్వాసకోశ వ్యాధులు..
- కొత్త పరిశ్రమలు పెట్టడానికి జంకుతున్న వైనం
- ఫిర్యాదులందుతున్న పట్టించుకోని అధికారులు


ఐరన్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ

హిందూపురం: హిందూపురం పారిశ్రామిక వాడ రాత్రింబవళ్లు కాలుష్య కోరల్లో చిక్కుకుంది. ఈ కాలుష్యంతో పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులతో పాటు హిందూపురం పరిసర గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ కాలుష్యానికి పొగరహిత పరిశ్రమలు తట్టుకోలేక పరిశ్రమలను మూసివేస్తామనే స్థాయికి సమస్య తలెత్తుతోంది. హిందూపురం మండలం తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడతోపాటు మోదా, మణేసముద్రం ప్రాంతంలో 25 ఐరన్ ఫ్యాక్టరీల్లో 6 మూతపడగా మిగిలిని పనిచేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా గుజిరీ, ముడిఇనుములను ఐరన్ ఫ్యాక్టరీల్లో తుక్కు, అల్యూమినీయం పదార్థాలను పూర్తిగా వేడి చేసి ఐరన్‌బార్ కడ్డీలను తయారు చేస్తున్నారు. తుక్కు పదార్థాలను వేడి చేయాలంటే భారీగా వేడి చేయాల్సి వస్తుంది. పరిశ్రమల నుంచి వచ్చే పొగ భారీగా వస్తోంది. కాలుష్య నియంత్రణ చేపట్టాల్సిన పరిశ్రమల యాజమాన్యం నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ బహిరంగంగా బయటకు వదిలేస్తున్నారు. ఫలితంగా పారిశ్రామిక వాడలోని ఇతర పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు ఈ కాలుష్యానికి గురై అనారోగ్యాలపాలవుతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా తూమకుంట, గోళ్లాపురం వాడలో ఇటీవల పొగ భారీగా బయటకు వస్తూ పారిశ్రామికవాడనే కమ్మేస్తున్నాయి. వాడలోకి అడుగు పెడితే ముక్కులు మూసుకుని వెళ్లాల్సి వస్తుందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలో 220 ఫ్యాక్టరీల వరకు ఉండగా ఇందులో ఐరన్ ఫ్యాక్టరీలు భారీగా పొగ పెడుతున్నాయి. వీటితో పాటు పారిశ్రామికవాడలోని ఔషధ పరిశ్రమలు దుర్గంధమైన వాసన వ్యాపిస్తుంది. గుజరీని కరిగించినప్పుడు విపరీతమైన పొగ చిమ్మేస్తుంది. కాలుష్య నియంత్రణ నిబంధనలు పక్కన పెట్టి ఇష్టానుసారంగా పొగబెడుతున్నారు. దీనికి తోడు కొన్ని ఫ్యాక్టరీల్లో వృథా గా పడవేసే ఇనుము పౌడర్‌ను మ రోసారి కాల్చుతుండటంతో పొగ విపరీతంగా వస్తుంటుంది. అదేవిధంగా కొందరు ఇనుము కోసం తుక్కు అట్టలను కాల్చడం వలన పారిశ్రామిక వాడంతా పొగతో కమ్మేస్తుంది. రాత్రి వేళల్లో ఈ పారిశ్రామికవాడకు సమీపంలో ఉన్న గోళ్లాపురం, గుడ్డంపల్లి, సంతేబిదనూరు, తూమకుంటతో పాటు కర్ణాటక సరిహద్దున గల గ్రామాల ప్రజలు ఈ పొగ కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశ్రామికవాడలోనే కా కుండా మోదా, మనేసముద్రం గ్రామాల ప్రజలు ఇబ్బందుల పడుతున్నారు. అదే విధంగా పరిశ్రమల్లో తయారైన మిశ్రమాన్ని మరో పరిశ్రమకు తరలిస్తూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వదిలేస్తున్నారు. పర్యావరణాన్ని దెబ్బ తీస్తూ భారీ కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఎన్నిసార్లు ఈ సమస్యను చెప్పిన స్పందించే నాథుడే లేడని ఎవరికి చెప్పాలో అర్థంకావడం లేదంటున్నారు. ఇక పారిశ్రామకవాడలో పొగరహిత పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ కాలుష్యం దెబ్బకు శ్వాసకోశ రోగాల బారిన పడుతున్నట్లు కార్మిక సంఘం నాయకులు అంటున్నారు. కాలుష్య నియంత్రణ అధికారులు వస్తున్నారు. పోతున్నారే తప్ప చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని ఇంతకీ కాలుష్య ఉందా ? లేదా? అని పారిశ్రామికవాడలో చర్చించుకుంటున్నారు. ఐరన్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే పొగపై ఇటీవల పలు పరిశ్రమలు కాలుష్యం దెబ్బకు తట్టుకోలేకపోతున్నామని ఫిర్యాదులు సైతం చేశారు. ఈ విషయాన్ని నియంత్రణ శాఖకు విన్నవించినా చర్యలు చేపట్టకపోవడంపై ఏపీఐఐసీ అధికారులు గుర్రుగా ఉన్నారు. ఇటీవల పారిశ్రామికవాడలో కొత్త పరిశ్రమలు క్యూ కడుతుండగా ఐరన్ ఫ్యాక్టరీలు వదులుతున్న పొగను చూసి భయభ్రాంతులు చెందుతున్నారు. పారిశ్రామికవాడపై అధికారులు ప్రత్యేక చొరవ చూపి కాలుష్య నియంత్రణ, పర్యావరణాన్ని పెంపొందే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికులు, సమీప గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ఐరన్ ముక్కల కోసం అట్టపెట్టెలకు నిప్పుపెట్టిన స్థానికులు, మిశ్రమాన్ని తరలిస్తున్న దృశ్యం


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.60, ఉల్లి 15, మిరప 60-80, బీరకాయ 40, ఉర్లగడ్డ 30, వంకాయ 20, బెండకాయ 60, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 80, ముల్లంగి 30, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 80, దొండకాయ 60, బీట్‌రూట్ 20, క్యాబేజి 30, తెల్లగడ్డలు 120, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 60, చిక్కుడు 60, క్యాప్సికమ్ 60, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్టం (సీబీ) రూ.301.00, (బైవోల్టీన్) 358.00,గరిష్టం (సీబీ)415.00,(బైవోల్టీన్) 447.00, సగటు (సీబీ) 358.00, (బైవోల్టీన్) 402.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - దండుపాళ్యం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - రారండోయ్ వేడుక చూద్దాం
లక్ష్మి - డీజే దువ్వాడ జగన్నాథం, **బాలాజీ** - బాహుబలి -2

ఈఎస్ఐ ఆసుపత్రి కోసం
కేంద్రమంత్రికి వినతి


కేంద్రమంత్రి దత్తాత్రేయకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: హిందూపురం పరిసర ప్రాంతాల్లో వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు సుమారు 25వేల మందికిపైగా ఉన్నారు. అయితే వారికి తగ్గట్టు పురంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని కేంద్ర కార్మికశాఖమంత్రి బండారు దత్తాత్రేయకు పురం బీజేపీ నాయకులు వినతిని అందించారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని పురం బీజేపీ నాయకులు పార్థసారథి, రమేష్‌రెడ్డి, వరప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా 25వేల మంది కార్మిక కుటుంబాలున్న రోగులు ఈఎస్ఐ డిస్పెన్సరీలో కేవలం ఔట్‌పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారు. 24,500మందికి ఈఎస్ఐ కార్డులున్నాయి. దీంతో 30పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. వెంటనే కార్మిక కుటుంబాలకు న్యా యం చేయాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను సత్వరం పూర్తి చేయాలి: ఎంపీడీఓ

చిలమత్తూరు: వ్యక్తిగత మరుగుదొడ్ల సత్వరం పూర్తిచేయాలని లబ్ధిదారులు ఏజెన్సీ నిర్వాహకులను ఎంపీడీఓ శివానందనాయక్ ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మోహన్ కోరారు. మండలంలో అప్పన్నపల్లిలో స్వచ్ఛ భారత్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను వారు శుక్రవారం పరిశీలించారు. అప్పన్నపల్లి గ్రామానికి మొత్తం 115 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వాటిలో 65 ఐఎస్ఎల్ దాదాపు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జనను నిర్మూలించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ఇంటికో మరుగుదొడ్డిని మంజూరు చేసిందన్నారు. అందుల్ల లబ్ధిదారులు ఐఎస్ఎల్ సకాలంలో నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సుబ్రహ్మణ్యం ఫీల్డ్ అసిస్టెంట్ చలపతి పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

చిలమత్తూరు : మండలంలోని కనిశెట్టిపల్లి గ్రామంలో గంగాభవానీ(26)అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమాను తక్షణ సాయంగా రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యనారాయణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వేదా ఇంటెల్ ఇండియా ఫ్యాక్టరీని
సందర్శించిన మంత్రి దేవినేని


ఉత్పత్తుల గురించి మంత్రికి వివరిస్తున్న పరిశ్రమ ప్రతినిధులు

చిలమత్తూరు : మండలంలోని ముద్దపల్లి సమీపంలో ఉన్న వేదా ఇంటెల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని శుక్రవారం రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉమామహేశ్వర్‌రావు సందర్శించారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి గోరంట్ల నుంచి తిరుగు ప్రయాణంలో బెంగళూరుకు వెళ్తూ మార్గమధ్యంలో ఉన్న ఇంటెల్ ఇండియా ఫ్యాక్టరీని సందర్శించారు. సెంట్రలైజ్ ఏసీలో ఉపయోగించే ఇందాలియం డబ్బాలను తయారుచేస్తామని వాటిని బెంగళూరు, హైదరాబాద్ తదితర చోట్ల తరలించి విక్రయిస్తామని పరిశ్రమ సిబ్బంది మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ జమాల్‌బాషా, ఎఎస్ఐలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు

చిలమత్తూరు: మండలంలోని పలగలపల్లి, దేమేకేతేపల్లిలో శుక్రవారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పక్కా ఇళ్ల మంజూరు చేయాలంటూ అధికారులను కోరారు. దేమకేతేపల్లిలో జరిగే గ్రామసభలో సర్పంచ్ ఉమాదవి, ఈఓఆర్డీ శకుంతల, గ్రామ కార్యదర్శి కెంచరాయప్ప, వీఆర్‌ఓ ఉమా మంజునాథ్ పాల్గొన్నారు. పలగలపల్లి గ్రామసభలో ఎంపీడీఓ శివానందనాయక్, స్థానిక సర్పంచ్ శంకర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ ఉదయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్‌లో డ్రైనేజీలు ఏర్పాటు చేయండి

పరిగి: కొడిగెనహళ్లి గ్రామ పంచాయతీ పరిధిలో సాయి నగర్ కాలనీలో మురుగునీరు పోయేందుకు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు వాపోయారు. కాలువలు లేకపోవడంతో ఇళ్లమధ్యనే మురుగునీరు నిలువ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెందిన రోగాలబారిన పడుతున్న ట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా మురుగులు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు

హిందూపురం అర్బన్: బిడ్డకు తల్లిపాలే ముఖ్యమని, మొదటి 6 నెలలు తల్లిపాలు బిడ్డకు అందిస్తే రోగనిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని కౌన్సిలర్ మాలక్క పేర్కొన్నారు. శుక్రవారం కొట్నూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేస్తు తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సునిత, చంద్రకళ, మంజుళ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ పరికరాల పంపిణీ

లేపాక్షి: మండల పరిధిలోని ఎం.వెంకటాపురం పాఠశాలలో దాతల సహకారంతో పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్ క్రికెట్ వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రికెట్ పరికరాలు పంపిణీ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పాఠశాలకు అందించిన సేవలకు గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

లేపాక్షి: మండల పరిధిలోని వీజెడ్పీ హైస్కూల్‌వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొంగటిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి గాయాలపాలయ్యాడు. గొంగటిపల్లి నుంచి నగరిగెరకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా అదుపు బోల్తాపడ్డాడు. ఈ ప్రమాదంలో భాస్కర్‌రెడ్డికి కాలు విరిగింది. స్థానికులు 108 సాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు



దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్

పరిగి: ఎన్టీఆర్ గృహకల్ప గ్రామీణ సాధికారిక సర్వేలో భాగంగా శుక్రవారం రెవెన్యూ, మండలాధికారులు శిరేకోళం, శాసనకోట గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలో ఇళ్లులేని నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించడం, వాటిని పరిశీలించారు. గతంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారులను ఎంపిక లిస్ట్‌లో చేర్చడం జరిగింది. శిరేకోళంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఆర్ఐ హారతి, వీఆర్ఓ గిరిధర్, పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీడీఓ బాలమునయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతం

హిందూపురం అర్బన్: సిరులు కురిపించే వరమహాలక్ష్మీ అమ్మవారి పండుగను ఇంటింటా వైభవంగా నిర్వహించారు. ఆడపడుచులను ముత్తయిదువలను పిలిపించి పసుపు కుంకుమ అందించి పెద్దల ఆశీర్వాదం పొందారు. కీర్తనలు, భజనలు, అర్చనలతో ఇంటిల్లిపాది అమ్మవారిని కొలిచా భక్తిప్రపత్తి చాటారు. పట్టణ పరిధిలోని డబికాలనీలో నెలకొన్న అష్టలక్ష్మీఆలయంలో ఉదయం అమ్మవారి, మహా విష్ణు విగ్రహాలకు వివిధ అభిషేకాలు చేసి పూలతో అలంకరించారు. తులాభారం అమ్మవారికి ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయంను విద్యుత్ కాంతులతో అలంకరించారు. మూలవిరాట్ అమ్మవార్లకు బంగారు నాణెములతో చూడ ముచ్చటగా అంకరించి భక్తుల దర్శినం కల్పించారు. అమ్మవారిని దర్శించడానికి భక్తులు క్యూ కట్టారు.

చిలమత్తూరు: శ్రావణమాసం రెండో శుక్రవారం పురస్కరించుకుని మండలంలోని గ్రామీణ ప్రజానీకం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్లలో లక్ష్మీదేవి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాటి మహిళలకు వాయనాలు సమర్పించారు.

లేపాక్షి : మహిళలు పవిత్రంగా జరుపుకునే వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం లేపాక్షి మండలంలోని పలుగ్రామాల ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. గృహాలను పరిశుభ్రంగా అలంకరించి గంధం, పూలు, ఫలాల ను, పిండివంటలతో వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. ముత్తైదువులను పూజలకు ఆహ్వానించి వారికి గాజులు, రవికలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

పరిగి: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో ప్రతి ఇంటా వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉ దయం 4నుంచే మహిళలు ఇంటి ముందు కళ్లాపు చెల్లి, ముగ్గులతో సర్వాంగ సుందరం గా అలంకరించారు. ఇంట్లో వరలక్ష్మీ విగ్రహానికి నగలు అలంకరించి వరలక్ష్మీ వ్రతాన్ని పాటించారు. ఉదయాన్నే మహిళలు సమీపంలోని దేవస్థానంలో పూజలు నిర్వహించారు.



అష్టలక్ష్మీ అమ్మవారు





ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీ అమ్మవార్లు

ఎన్‌బీకే క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్: ఎన్‌బికె టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నీ ఎంజీఎం క్రీడా మైదానంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మా జీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ విద్యాసాగర్ హా జరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. ఈ టోర్నమెంట్‌లో 14జట్లు పాల్గొంటాయని ఈనెల 9వరకు పోటీ లు జరుగుతాయన్నారు. మొదటి రోజు ఎస్‌డిజిఎస్ కళాశాల, సప్తగిరి కళాశాల మధ్య పోటీ జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎహెచ్‌ఎం బాలకంబన్న, పీడీలు, లోక్‌నాథ్, కౌన్సిలర్ రహిమాన్, రాజేంద్రప్రసాద్, జబీవుల్లా, మ న్సూర్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న ర్యాలీ

హిందూపురం అర్బన్: మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుకు నిరసనగా నోటికి నల్లగుడ్డ కట్టుకుని వినూత్న ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఇందిరా పార్కు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల మంది మున్సిపల్ కార్మికులు 22 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారన్నారు. జీఓ 279 రద్దు చేసి జీఓ 151ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టుకూడా కార్మికులకు అనుకూలంగా తీర్పును కొనసాగించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఒకలాగ చెప్పి కార్మికుల ఓట్లు దన్నుకొందని ఇప్పుడు విమర్శించడం సరికాదని వారి ఆవేదన చెందారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ గౌరవాధ్యక్షుడు రాజప్ప, రామచంద్ర, ఆనంద్, సిద్దప్ప, ఈశ్వరప్ప, నాగరాజు తదితరులు ఉన్నారు.



నోటికి నల్లబ్యాడ్జిలు కట్టుకుని ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు



కొడికొండలో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

భూ సమస్యలు పరిష్కరించుకోండి

హిందూపురం టౌన్: భూసమస్యలను పరిష్కరించడానికే రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి భూసమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. 1బి పాసుపుస్తకాల మార్పు భూ విక్రయాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు చందు, రామాంజినేయులు, వీఆర్ఓలు మద్దిలేటి, లక్ష్మీనర్సప్ప, క్రిష్ణమూర్తి, రైతులు పాల్గొన్నారు.

లేపాక్షి : రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించడానికి రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మైదుగోళం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను వినతుల రూపంలో అందించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడంగల్ -2, పాసుపుస్తకం 1, ఆధార్ అనుసంధానం ఆరు వినతులు అందినట్లు తెలిపారు.

చిలమత్తూరు: రైతు సేవలో రెవెన్యూశాఖలో భాగంగా మండలంలోని కొడికొండలో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఐదుగురు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీంసాబ్, వీఆర్ఓ రాజేంద్ర, స్థానిక సర్పంచ్ బాలాజీ పాల్గొన్నారు.

నేడు పాలపాటిదిన్నెలో ప్రత్యేక పూజలు

నల్లచెరువు: మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో రెండవ శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆలయం వద్ద దుకాణ దారులు ఆలయానికి వచ్చే భక్తులకు అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులు విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

డబ్బులు ఇస్తేనే...
ఎన్టీఆర్ గృహం..?
మంజూరైనా.. నిర్మాణాలు నత్తనడకనే..


నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహం

కదిరిటౌన్: డబ్బులు ఇస్తేనే ఎన్టీఆర్ గృహాలు మంజూరు అవుతాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపాల్టీలో ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు జీప్లస్-2లో 3200 గృహాలు ఆన్‌లైన్ చేశారు. వాటిలో 1000 గృహాలు మాత్రమే మంజూరు అయ్యాయి. వీటిలో కూడా 438 ఎన్టీఆర్ గృహాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటిలో 418 గృహాలు మాత్రమే గ్రౌండ్ అయ్యాయి. పునాధులకు మాత్రమే బిల్లులు అయ్యాయని గృహాల లబ్ధిదారులు తెలిపారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులను కదిపితే పలు సమస్యలు తెలియజేశారు. కదిరి మున్సిపాల్టీలో 36 వార్డులలో ఎన్టీఆర్ గృహనిర్మాణాలు చేపట్టారు. అయితే 36 వార్డులలో కౌన్సిలర్లు కొ న్నింటిని ఇవ్వడంతో వారు కొంత మంది కౌన్సిలర్లు డబ్బులు ఇస్తేనే మీకు గృహాలు మంజూరు చేయిస్తామని చెపుతున్నారని ఆరోపించారు. మొదటి జాబితాలో కొంత మంది పేర్లు ఉన్నా వారితో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి జాబితాలో ఉన్న పేర్లు రెండవ జాబితాలో లేక పోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొందరు కౌన్సిలర్లు ఏకంగా ఇల్లు మంజూరు కావాలంటే రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు గృహనిర్మాణ దారులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మంజూరు అయిన వాటిలో కొంత మందికి స్థలాల ఉన్నా.. వారి పేర్లు జాబితాలో లేవు.. అలాగే జాబితాలో పేర్లు ఉన్న వారికి స్థలాలు లేవు. ఇలాంటి లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏది ఏమైనా ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే అవి లబ్ధిదారులకు అందడంలో జా ప్యం జరుగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం ఆర్భాటంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని పత్రికా ప్రకటనలకు మా త్రమే పరిమితమవుతున్నాయి. గృహనిర్మాణాలు చేపట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు లబ్ధిదారులు అప్పులు చేసుకుని గృహనిర్మాణాలు నిర్మించుకుంటున్నా.. వారికి బిల్లులు సకాలంలో అందించడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హౌసింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి సమస్యలు వ్యక్తమవుతున్నాయని గృహనిర్మాణ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. 2017 -18 సంవత్సరానికి గాను 597 గృహాల నిర్మాణాల కోసం నివేదికలు పంపామని టౌన్‌ప్లానింగ్ అధికారులు టీఎం రహిమాన్ తెలిపారు. అదేవిధంగా కదిరి మండలంలో కూడా మొదటి విడతలో 200 ఇళ్లు మంజూరు అయ్యాయి. వాటిలో 53 మాత్రమే గ్రౌండ్ అయ్యాయి. 155 పెండింగ్‌లో ఉన్నాయి. అదే రెండవ విడతలో 153 మంజూరు అయ్యాయన్నారు. ఇంత వరకు వాటి నిర్మాణాలు చేపట్టలేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంతోనే గృహాలు నిర్మించుకోలేక, ముందుకు సాగలేక పోతున్నాయని గృహ నిర్మాణ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. కదిరి మండలంలో కొంత మంది జన్మభూమి కమిటీ సభ్యు లు ఇళ్ళు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అర్హులైన వారి అందరికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి త్వరితగతిన గృహ నిర్మాణాలు చేపట్టి, బిల్లులు సకాలంలో అందించేలా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ విషయమై హౌసింగ్ ఏఈని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ఆయన అందుబాటులోకి రాలేదు.

లోకల్ గైడ్

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.35, టమోటా 50, బెండ 40, బీరకాయ 30, కాకరకాయ 50, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 40, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 60, కాప్సికమ్ 60

కదిరి సినిమాలు

సంగం - గౌతమ్‌నంద, **రాధిక** - నక్షత్రం
,**వేమల** - ఫిదా , **మౌనిక** - దువ్వాడ జగన్నాథం

ఎమ్మెల్యే డైరీ

శనివారం ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

బాల్య వివాహాలతో అనర్థాలు: తహసీల్దార్

తనకల్లు: బాల్య వివాహాలను నిరోధించడం మన అందరి బాధ్యత అనే పోస్టర్లను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మేనాయక్ విడుదల చేశారు. హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో గర్ల్స అడ్వకసీ అలియన్స్ ప్రోగ్రామ్ కార్యక్రమం కింద పోస్టర్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు బాల్య వివాహాలు ఎక్కువగా చేస్తున్నారని, వాటి వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. బాల్య వివాహాలను అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తుంటే వెంటనే ఛైల్డ్ లైన్ 1098కి లేదా 100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ దేవేంద్ర, హ్యాండ్స్ సంస్థ కార్యకర్త చంద్రమోహన్, వీఆర్ఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కాగృహాలు: ఎంపీడీఓ

నల్లచెరువు: ఎన్టీఆర్ గృహాలకు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ మంజూరు చేస్తామని ఎంపీడీఓ మక్బుల్‌బాష పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మూడు టీంలుగా ఏర్పడి అల్లుగుండు, పంతులచెరువు, ఎం అగ్రహారం గ్రామాలల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జశ్వంత్‌కుమార్, వీఆర్ఓలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: మండలంలోని ఉడమలకుర్తి, కుర్లి, గుండువారిపల్లి గ్రామ సచివాలయాల్లో శుక్రవారం పక్కా గృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. సర్పంచులు బాలమ్మ, అరుణమ్మ, పుష్పావతి అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, తహసీల్దార్ శివయ్య, ఈశ్వరయ్య, రామక్రిష్ణ, హౌసింగ్ ఏఈ కులచంద్రారెడ్డి, ఎంఈఓ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు ఉయ్యాలసేవ


ఉయ్యాల సేవలో మహిళలు

కదిరిటౌన్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీమాతకు ముత్యాలతో అలంకరించారు. ఉదయం ఆలయంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు భారీఎత్తున దంపతులు హాజరై పాల్గొన్నారు. అష్టోత్తర స్త్రోత్రం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం ముత్యాలతో అలంకరించిన అమ్మవారికి ఉయ్యాల సేవను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

8న యువజనోత్సవాలు

కదిరిరూరల్: పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 8న డివిజన్ స్థాయి యువజనోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు, వీణ, సితార, తబలా, మృదంగం, గిటార్, హార్మోనియం, ఫ్లూట్, ఏకపాత్రాభినయం, వక్తృత్వం, జానపద గీతం, జానపద నృత్యం విభాగాల్లో పోటీలు ఉంటాయని, 15 నుంచి 29ఏళ్ళ లోపు వయసున్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని 12 మండలాల యువతీ, యువకులు దరఖాస్తులను ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌కు అందించాలన్నారు.

తాగునీటి కోసం గ్రామసభను అడ్డుకున్న గ్రామస్థులు

తలుపుల : మండలంలోని ఉడమలకుర్తి గ్రామంలో తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు శుక్రవారం ఎంపీడీఓ కే.పోలప్ప దృష్టికి తెచ్చారు. పక్కా గృహాల గ్రామ సభల కోసం వెళ్ళిన ఎంపీడీఓకు గ్రామస్థులు అడ్డుకుని ముందుగా తాగునీటి సమస్య పరిష్క రించాలని గ్రామసభను అడ్డుకున్నారు. ఎంపీడీఓ పోలప్ప గ్రామస్థులతో కలిసి గ్రామంలో కలియతిరుగుతూ ప్రజల నుంచి తాగునీటి సమస్య పై వివరాలను తెలుసుకున్నారు. 15 రోజుల నుంచి తాగునీటి రక్షిత మంచినీటి పథకం, చేతి పంపులలో తాగునీరు రాలేదని అనేక ఇబ్బందులు ప డుతున్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు. సమీప వ్యవసాయ బోరుబావుల యజమానుల దయాదాక్షిణ్యాల మీద తాగునీరు తెచ్చుకుంటున్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు. గ్రామ కార్యదర్శి , స ర్పంచులను వెంటనే బోరుబావుల్లో అదనపు పైపులు వేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

నివాసాల మధ్య మద్యం దుకాణాలు తొలగించాలని
రోడ్డుపై మహిళల బైఠాయింపు


రాస్తారోకో చేస్తున్న మహిళలు, టీడీపీ నాయకులు

కదిరిటౌన్: పట్టణంలోని నిజాంవలి కాలనీ, నారాయణరెడ్డి కాలనీలలో మద్యం దుకాణాలు తొలగించాలని ఆ ప్రాంత మహిళలు, టీడీపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం ఇండియన్ గ్యాస్ సమీపంలో రాయచోటి - కదిరి రహదారి పై మహిళలు, టీ డీపీ నాయకులు గంట పా టు రాస్తారోకో నిర్వహించారు. మద్యం దుకాణా లు నివాసాల మధ్య ఉండకూడదని నినాదాలు చేశారు. నిజాంవలి కాలనీలో బీడీ కార్మికులు, ప్ర తి రోజూ కూలీ పనులకు వెళ్ళే హమాలీలు ఎక్కువ మంది ఉన్నారని, ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే వారు కష్టపడిన సొమ్మును మొత్తం తాగుడుకే ఖర్చు చేస్తారని, దీని వల్ల వారి కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో మద్యం దుకాణం తొలగించాలని వారు నినాదాలు చేశారు. నివాసాలకు దూరంగా మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో ప్రాంతానికి వెళ్ళారు. మద్యం దుకాణాలను నివాసాల మధ్య ఏర్పాటు చేయకుండా చర్యలు చేపడతామని సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబ్‌జాన్, వీరారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఖాతున్, గుల్జార్, హైదర్‌వలి, మహబూబ్‌బాష, బాబ్‌జాన్, మహిళలు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాకు నీటి కొరత
ప్రజలు సహకరించాలి: కమిషనర్

కదిరి అర్బన్: మున్సిపాలిటీకి తాగునీటి సేకరణకు మూలాధారమైన పార్నపల్లి రిజర్వాయర్ అడుగంటిన కారణంగా నీటి లభ్యత కొరతగా ఉందని మున్సిపల్ కమిషనర్ పీ భవానీ ప్రసా ద్ తెలిపారు. అందువల్ల మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడి సహకరించాలని ఆయన కోరారు.

నూతన హెచ్‌ఎం బాధ్యతల స్వీకరణ

నంబులపూలకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా తిరుపాల్‌నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఉండేవారు. ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఎన్పీకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పరిచయం అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల సమయానికి హాజరై విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందరి సహకారంతో పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

'కూలీల వలసలు నివారించండి'

నల్లచెరువు: మండలంలో ఉపాధి కూలీల వలసలు నివారించాలని ఏపీడీ జ్యోతి ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలకు సకాలంలో పనులు కల్పించి, బిల్లులు మంజూరు చేసేలా ఉపాధి సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు.

అనంతరం ఉపాధి సిబ్బందితో కలిసి ఎం అగ్రహారం, నల్లచెరువు, ఎస్సీ, బీసీ కాలనీల్లో పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మరియమ్మ, టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కబ్జాపై కాలనీ వాసుల ఆగ్రహం

స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

కదిరిటౌన్: కదిరి పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ సమీపంలో మున్సిపాల్టీ కాలువను కొందరు నాయకులు ఆక్రమించుకుని అక్కడ బ్రాందీషాపు ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని, నిజాంవలి కాలనీ వెళ్ళే రోడ్డులో జేసీబీ ద్వారా రాత్రికి రాత్రే ఆ స్థలం చదును చేసి అక్కడ బంకులు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు బాబ్‌జాన్, నిజాంవలి కాలనీ వాసులు అక్కడకు వెళ్ళి ఇది మున్సిపాల్టీ ప్రధాన కాలువ అని, వంక పోరంబోకు స్థలం, ఆ స్థలంలో మీరు కబ్జా ఎలా చేస్తారని వారిని నిలదీశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో కొందరు పునాదులు వేసినా వాటిని తొలగించామన్నారు. ఇప్పుడు మీరు కాలువను చదును చేసి, ఎలా ఆక్రమించుకుంటారని, మీరు వెంటనే స్థలం ఖాళీ చేయాలని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ పీవీ రమణ, వీఆర్‌ఓ చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న టీడీపీ నాయకుడు బాబ్‌జాన్‌తో విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలం ప్రభుత్వ స్థలమని, మీరు ఆక్రమిస్తారని అధికారులు ప్రశ్నించగా మేము కొన్నామన్నారు. మీరు కొనుగోలు చేసిన పత్రాలు మాకు చూపాలని చెప్పడంతో వారు మిన్నకుండిపోయారు. తహసీల్దార్ పీవీ రమణ, మున్సిపాల్టీ టౌన్‌ప్లానింగ్ అధికారి రహీమాన్ మాట్లాడుతూ ఈ స్థలం ప్రభుత్వ స్థలమని, ఇక్కడ ఎవరూ ఎలాంటి బంకులు కానీ, బ్రాందీషాపులు కాని నిర్మించకూడదన్నారు. అలా నిర్మిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు.

'జగన్‌ది ఫ్యాక్షనిస్టు ధోరణి'

తలుపుల: రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రోడ్డుపై నిలబెట్టి కాల్చి చంపాలని పేర్కొన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై మండల టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరభార్గవరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాజకీయ అనుభవం అంత లేని వయస్సు గల జగన్ నంద్యాల బహిరంగ సభలో పేర్కొనడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నీటి కోసం యాగాలు చేయడం, అమలుకు వీలుకాని వాగ్దానాలు చేయడం వారికే చెల్లు అని పేర్కొన్నారు. చివరకు ప్రజలే జగన్‌ను తిప్పి కొడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామక్రిష్ణారెడ్డి, టీడీపీ నాయకులు ఎద్దులరాముడు, ముబారక్, జయచంద్ర, రాధాక్రిష్ణ, మహేశ్వర, అజంతుల్లా, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలపై రెవెన్యూ సదస్సులు

తలుపుల: మండలంలోని వేపమానిపేట గ్రామ సచివాలయంలో శుక్రవారం తహసీల్దార్ శివయ్య రైతుసేవలో రెవెన్యూశాఖలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రైతుల నుంచి భూ సమస్యలపైన ఫిర్యాదులను స్వీకరించారు. రైతుల నుండి ఫిర్యాదులు ఏడు వచ్చాయని తెలిపారు.

పేదలకు పక్కా గృహాలు మంజూరు చేస్తాం..

నంబులపూలకుంట: ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన పేదలకు పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ యోగానందరెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీరామరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెడబల్లి, బలిజపల్లి, మరికొమ్మదిన్నె గ్రామాల్లో శుక్రవారం పక్కా గృహాలకు గ్రామ సభలు నిర్వహించారు. సాధికారిక సర్వేలో ఇంటింటికి తిరిగి అధికారులు జాబితాను వెల్లడించారు. వారి జాబితా ఆధారంగా గ్రామాల్లో వారి పేర్లను వెల్లడించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి గ్రామస్థులు పాల్గొన్నారు.

పక్కాగృహాల నిర్మాణానికి స్థల సర్వే

కదిరిరూరల్: ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన శుక్రవారం కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువు, మొటుకుపల్లి గ్రామాల్లో అధికారులు పర్యటించారు. తహసీల్దార్ పీవీ రమణ, వీఆర్‌ఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శారదమ్మలు ఆయా గ్రామాల్లో పర్యటించి స్థలాలను పరిశీలించారు. మొత్తం 58 మంది లబ్ధిదారులకు స్థలాలు లేవని, వారికి కావాల్సిన స్థలాలను సేకరించడానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం

కదిరిటౌన్ : కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మరకత మహాలక్ష్మీఆలయం, అమ్మవారు ఆలయం, శ్రీ త్రిశక్తి పీఠం, కన్యకాపరమేశ్వరి, ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీవ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే మహిళలు పెద్ద ఎత్తు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు సుభిక్షంగా ఉండి సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మరకతమహాలక్ష్మీ ఆలయానికి బెంగుళూరు నుంచి పుష్పాలను తెప్పించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయంలో కుంకుమార్చన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



తలుపులలో..

తనకల్లులో.. మండలంలోని వివిధ ఆలయాలలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మీవ్రతం పూజలను నిర్వహించారు. ఆలయాలతో పాటు ఇళ్ళల్లో కూడా అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

నల్లచెరువులో.. మండలంలోని దుర్గామాత ఆలయం, ఎల్లమ్మ, గంగమ్మ, చౌడేశ్వరి ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు పూజారులు ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్ళి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.

తలుపులలో.. మండల కేంద్రంలోని బలిజిపేట శ్రీరామదేవాలయం, ఓబీఆర్‌రోడ్డులోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వరలక్ష్మీవ్రతాన్ని ఆలయ పూజారులు గోపీశర్మ, లక్ష్మీనరసింహశర్మ ఘనంగా శాస్త్రోక్తంగా, సామూహికంగా నిర్వహించారు.

నంబులపూలకుంటలో.. మండలంలోని తిమ్మమ్మమర్రిమాను ఆలయం, ఎల్లమ్మ, చౌడేశ్వరి, శివాలయాల్లో శుక్రవారం పూజారులు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మీవ్రతం సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



కొక్కంటిక్రాస్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారు

గాండ్లపెంటలో.. మండల కేంద్రంలో గంగమ్మ, వాసవీమాత, చౌడమ్మ ఆలయాలతో పాటు కటారుపల్లి ఆలయంలో కూడా వరలక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయాల్లో మహిళలు వరలక్ష్మీదేవీకి కాయకర్పూరాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు, మహిళలకు వరలక్ష్మీవ్రతం వైభవాన్ని పూజారులు వివరించారు.

వర్షం కోసం పోలేరమ్మకు పూజలు

తలుపుల : తలుపుల - గంజివారిపల్లి రహదారిలోని గ్రామ దేవత పోలేరమ్మకు శుక్రవారం వర్షం కోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఖరీఫ్‌లో అదును దాటి పోతున్నా.. వేరుశనగ సాగుచేయలేదు. వర్షం కోసం పోలేరమ్మకు శ్రావణమాసంలో ప్రతి రోజూ పూజలు నిర్వహిస్తున్నారు. అక్కడకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, సుబ్బయ్య, గంగిశెట్టి, రామచంద్ర, వెంకటరమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

రక్షకతడులు పరిశీలించిన ఏడీ

తలుపుల: మండలంలోని గంజివారిపల్లికి చెందిన రైతు సుబహాన్ వేరుశనగ పొలంలో శుక్రవారం రక్షకతడులను ఏడీ రమాదేవీ పరిశీలించారు. రైతు సాగు చేస్తున్న నాలుగు ఎకరాల్లో వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోతుండటంతో రక్షకతడుల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. రైతు పొలం దగ్గరలో ఫారంపండ్‌లో పుష్కలంగా నీరు ఉండటంతో రక్షతడులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నయాజ్, ఎంపీఈఓ జిలాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంతోనే ప్రమాదాలు నివారణ

- ఎల్ఎల్ఆర్ మేళాలో డీటీసీ సుందర్ వద్ది

కదిరిఅర్బన్: వాహన డ్రైవర్లు అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని డీటీసీ సుందర్ వద్ది పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్టీటీ ఆడిటోరియంలో ఎంవీఐ శేషాద్రిరెడ్డి ఆధ్వర్యంలో కదిరి డివిజన్‌లోని ఆటో రిక్షా, ట్రాక్టర్ డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డీటీసీ మాట్లాడుతూ వాహన డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టాలన్నారు. ముఖ్యంగా ఆటోరిక్షా డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణించకూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులు కూర్చొని డ్రైవర్‌తో మాట్లాడం వలన ఏకాగ్రతతో వాహనాన్ని నడపలేరన్నారు. ఆటోలో ఇరు పక్కలా రెండు రాడ్లతో కాని, డోర్‌తో కాని మూసి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి వాహనాలు ఇవ్వవద్దన్నారు. ఎప్పుడూ వాహనాలను కుడి పక్కనుండే ఓవర్ టేక్ చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. ప్రమాదాలలో మనరాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, ఇది చాలా బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకుని అప్రమత్తతో మెలగాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోతే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు బాధపడాల్సి వస్తుందన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు లేదని జైలుకు వెళ్ళాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి మేళాలు నిర్వహించడం వల్ల డ్రైవర్లకు సులభంగా ఎల్ఎల్ఆర్‌లు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎంవీఐ శేషాద్రిరెడ్డి మాట్లాడుతూ



సమావేశంలో డీటీసీ సుందర వద్ది

ట్రాక్టర్ డ్రైవర్లు అన్‌లోడ్ చేసిన తర్వాత డోర్ లాక్ చేయకుండా అలాగే వెళ్తుంటారని, వెనుక నుంచి వచ్చే వాహన దారులకు రేడియం స్టిక్కర్ కనిపించక పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా లైసెన్సులు కల్గి ఉండటం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు కావాల్సిన ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. లైసెన్సులు లేకపోవడం వలన ప్రశాంతంగా డ్రైవింగ్ చేయలేరని ఎప్పుడు పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్ అధికారులకు దొరికిపోతామేమోనని భయంతో డ్రైవింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎల్ఎల్ఆర్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరిరూరల్ సీఐ శ్రీధర్, కదిరి సబ్‌డివిజన్‌లోని మండలాల ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి మడకశిర
శనివారం 05, ఆగస్టు 2017
13
మడకశిర | అమరాపురం | రొళ్ల | గుడిబండ | అగళి

అదుపుతప్పిన కేఎస్ఆర్టీసీ తప్పిన ప్రమాదం

మడకశిర రూరల్: బెంగుళూరు నుంచి మడకశిర మీదుగా వెళ్తున్న కేఎస్ఆర్టీసీ టీడీపల్లి క్రాస్ వద్ద అదుపుతప్పి గుంతలో దూసుకెళ్లింది. అయితే డ్రైవర్ చాకచక్యం వల్ల బస్సును అదుపుచేసి అక్కడే నిలబెటా ్డు. గుంతలోకి దూసుకెళ్లే సమయంలో అం దులోని ప్రయాణీకులు దూకి పరుగులు తీశారు. అయితే డ్రైవర్ మాత్రం బండిని అదుపుచేసి నిలబెట్టాడు. దీంతో ప్రయాణీ కులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారం

రొళ్ల: నియోజకవర్గంలో గత పది రో జు లుగా నెలకొన్న విద్యుత్ సమ స్యను శుక్రవా రం పరిష్కరించినట్లు ట్రాన్స్‌కో ఏడీ రవిప్ర సాద్, ఏఈ సంజీ వప్పలు తెలిపారు. జమ్మ లబండ వద్ద మడకశిర నియోజకవ ర్గంలో ని ఐదు మండలాలకు అందించే ట్రాన్స్‌ఫా ర్మర్‌మరమ్మతులకు రావడంతో వి ద్యుత్ సమస్య నెలకొందన్నారు. విద్యుత్ సిబ్బంది శ్రమించి విద్యుత్ సమస్యను పరి ష్కరిం చారు. పది రోజులుగా విద్యుత్ అంత రా యం ఏర్పడినా సహకరించిన ప్రజలకు వా రు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తరహళ్లి ఆలయ అభివృద్ధి పనులు

మడకశిర రూరల్: భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లాడగుంట ఆంజనే యస్వామి ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు. భక్తులు ఇచ్చిన రూ.25 లక్షలతో ఆలయం లోని గర్భగుడిలోగ్రానైట్ వేసినట్లు ఈఓ శ్రీనివాసులు తెలిపారు. రూ.60 లక్షలతో రెండు దేవాలయాల చుట్టు గ్రానైట్ వేయిం చారు. భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

తల్లిపాలే శ్రేయస్కరం

అమరాపురం: తల్లిపాలే బిడ్డకు శ్రేయ స్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధి లోని కెంకర గ్రామంలో తలిపాల వారోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రత్నమ్మ, జయలక్ష్మీ ఉన్నారు.

పోలీసు పల్లెనిద్ర

మడకశిర రూరల్: గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించేందు కోసమే పోలీసు పల్లెనిద్ర నిర్వహిస్తున్నట్లు సీఐ శుభకుమా ర్, ఎస్ఐ కేఎం లింగన్నలు తెలిపారు. శుక్ర వారం సిద్దగిరి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్ర మాన్ని చేపట్టారు. సీఐ మాట్లాడుతూ గ్రా మీణులు చట్టాలపై అవగాహన పెంచుకో వాలన్నారు. వీరితో పాటు ఏడీసీసీబీ ఉపా ధ్యక్షుడు ఆనందరం గారెడ్డి, గ్రామస్థులు పల్లె నిద్రలో పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

అనంతపురం వైద్యం: సమాజంలోని ప్రతిఒక్కరూసేవా దృక్పథం అలవర్చుకొని పేద ప్రజల అభివృద్ధికి తమ వంతు సాయ మందించాలని ట్రీటౌన్ సీఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం సహృ దయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతినగర్ లోని స్పందన మానసిక వికలాంగుల ఆశ్రమంలో సంరక్షణ పొందున్న రేఖారాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా ట్రీటౌన్ సీఐ మురళీకృష్ణ, ఎస్ఐక్రాంతి కుమార్‌లు హజరయ్యారు. ముందుగా రేఖారాణి జన్మదిన వేడుకలు నిర్వహించి ఆశ్రమంలో సంరక్షణ పొందుతున్న చిన్నారు లకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సహృదయ ఫౌండేసన్ సంస్థ ఆనాధ ఆశ్రమాలకు తరమా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి పేద పిల్లలకు అండగా నిలబడటం అభినందనీయమ న్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులు,పేద ప్రజలకు అభివృద్ధికి దోహదపడాలన్నారు.

కన్నుల పండువగా వరలక్ష్మీ వ్రతం


ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరుడు


అలంకరణలో అమ్మవారు

మడకశిర టౌన్: మడకశిర పట్ట ణంలో వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించు కుని ఘనంగా పూజా కార్యక్రమాలు ని ర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించి న అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్లపక్షం పున్నమికి ముం దు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీవ్ర తంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పూజలు చేయడం వలన అష్టైశ్వర్యాలు ప్రాప్తిస్తాయని, విద్య, కీర్తి ప్రతిష్టలు పెంపొందుతాయనిభక్తుల నమ్మకం. భక్తులకు తీర్థప్రసాదాలను అంద జేశారు.

రొళ్ల: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరమహాలక్ష్మీపండుగను జరుపుకున్నారు. మహాలక్ష్మీ విగ్రహాలు, చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు.

ఘనంగా వరమహాలక్ష్మీ వ్రతోత్సవం

అమరాపురం: మండలంలో శ్రీ వరమహాలక్ష్మీ వ్రతోత్సవాన్నిఘనంగా ని ర్వహించారు. శ్రావణమాసంలో వరమ హాలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహిస్తారు. వరమహాలక్ష్మీ వ్రతాన్ని మహిళలు సౌభాగ్యం కోసం ఆచరిస్తారు. సత్రవ్ర త్న కలిగిన వారిని వరమహా లక్ష్మీ ఆశీ ర్వదిస్తుందని పూర్వీకుల నమ్మకం. ము త్తయిదువులకు వాయినం సమర్పిం చారు. వెంకటేశ్వరస్వామి, హేమావతి హెంజేరు సిద్దేశ్వరస్వామి, నవకోటమ్మ, చోళమాంబదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పావగడ: వరలక్ష్మీ వ్రత పర్వది నాన్ని పురస్కరించుకుని నియో జకవర్గ వ్యాప్తంగా వేడుకనుశుక్రవారం ఘ నంగా జరుపుకున్నారు.ఉదయం 10 గం టల నుంచి మహిళలు వరలక్ష్మీ చిత్రప టాన్ని పూలమాలలతో అలంకరించి పూలు, గాజులు, నగదు ఉంచి పూజలు చేశారు. ఈ వరలక్ష్మీని కొలిస్తే సకల సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం. తాలూకా వ్యాప్తంగా అన్ని గ్రామాలలోనూ భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు చేశారు.

రొళ్ల: మండల పరిధిలో కొత్తపాళ్యం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావ ణమాస శుక్ర వారం, వరమహాలక్ష్మీవ్రతం సంద ర్భంగా భక్తులు ఉదయం నుం చి సా యంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహిం చారు. శ్రీవారిని వెండి కవచాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలను అందజేశారు.

అగళి: వరమహాలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం ఘనంగా ఆచరిం చారు. వరలక్ష్మీదేవి చిత్రపటాన్ని, ప్రతి మలను వివిధ పూలతో, డబ్బులతో విశే షంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశా రు. భక్తులకు తీర్థప్రసాదా లను అంద జేశారు. అదేవిధంగా ఆలయాల్లోప్రత్యేక పూజలు చేయించారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

: గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్

గుడిబండ: విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్, కన్వీనర్ ప్రసాద్, జడ్పీటీసీ శ్రీనివాసమూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గుడిబండలో గురుకుల బీసీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ప్రారం భించారు. రాష్ట్ర కా ర్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత మైన గుడిబండలో గుకుల బీసీ బాలికల రెసిడెన్షియల్ కళా శాలను హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాం తంలో విద్యాభి వృద్ధి మెరుగు పడడంతో పాటు యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. 5 నుంచి ఇంటర్ వరకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థు లకు అన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరు గుతుందన్నారు. వారం రోజుల్లో తరగ తులుప్రారం భవుతా యని, విద్యార్థులు అందివచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని ఉత్తమ ఫలితా లుసాధించి ఉన్నతస్థాయికి చేరుకో వాలని ఆకాంక్షించారు. త్వరలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థినులకు అన్నివసతులు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీపీ సన్నీరప్ప, టీడీపీ మండల కన్వీనర్ మద్దన కుంటప్ప, వైస్ ఎంపీపీ తిప్పేస్వామి, నాయకులు దుర్గేష్, జీబీ సుధాకర్, శివకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, తహసీల్దార్ మోహన్ దాస్, ఎంపీడీఓ శివయ్య, ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

గుండుమలలో..

మడకశిర రూరల్: మండల పరిధిలోని గుండుమల గ్రామంలో గురుకుల పాఠశాలను శుక్రవారం సర్పంచు చం ద్రప్ప ప్రారంభించారు. 5 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు అడ్మిషన్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ వి ద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు జయరాం, అసిస్టెంట్‌వెల్‌ఫేర్ ఆఫీసర్ రామప్ప, క్రిష్ణమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతుల పడిగాపులు

రొళ్ల: పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సి డీ మంజూరు చేసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ మొత్తాన్ని తీసుకునేందుకు రైతులు బ్యాం కుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. చేతిలో చిల్లిగవ్వలేక ఖరీఫ్‌లో అప్పులు చేసి పంటలు సాగుచేశారు. రైతుల ఖాతాల్లో జమ చేసిన సబ్సిడీ తీసుకునేందుకు రైతులు ఇబ్బందులు పడు తున్నారు. ఉదయాన్నే బ్యాంకు వద్దకు చేరుకుని అక్కడే కాలం గడపాల్సి వస్తోంది. బ్యాంకులో నగదు కొరత, ఏటీఎంలను మూసి వేయడంతో రైతులు మరింత ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఏటీఎం కార్డులు ఉన్న రైతులు ఇతర ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయించి సమీప కర్ణాటక ఏటీఎంలలో, ఇతర ప్రాం తాలకు వెళ్లి డ్రాచేసుకుంటున్నారు. సామాన్య రైతులకు మా త్రం ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి రైతు ల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.


జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా హారతుల ఉత్సవం

గుడిబండ: మండల కేంద్రమైన గుడిబండలో వెలసిన లక్ష్మీదేవికి శుక్రవారం హారతుల ఉత్సవం నిర్వహించారు. లక్ష్మీదేవి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించా రు. వరమహాలక్ష్మీవ్ర తం కావడంతో మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యో తులు మోసుకుని వచ్చి అమ్మవారికి హారతులచ్చి మొక్కు బడు లు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో వందలాదిమంది భక్తు లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రా మస్థులు జీబీ శివకుమార్, కరుణాకర్, భక్తులు పాల్గొన్నారు.

అదివో అల్లదివో

శ్రీ శనివాసము..

కొలిచెడివారికి కొంగుబంగారం శనీశ్వరుడు



పావగడ: అదివో అల్లదివో శ్రీ హరివాసమని మన తెలుగు సాహిత్యకా రులు తిరుపతి తిరుమల వెంకటేశు నిపై ఎన్నో కావ్యాలు రచించారు. అదేవిధంగా మనకు ప ట్టిన శనిదోషాన్ని తొలగించుకోవాలంటే పావగడ శనీశ్వరు డిని తప్పని సరిగా దర్శించుకోవాల్సిందే.ఆంధ్ర, కర్ణాటక ఇరు రాష్ట్రాలవారు ఆరాధ్యదైవంగా కొలిచే పావగడ శనీశ్వరాల యం చరిత్ర ప్రసిద్ధిగాంచింది. 400 ఏళ్ల చరిత్రగల శీత లాంబ దర్శనంఆ ఆలయంలో విశేషంగా ఉంటుంది. శ్రావ ణమాసంలో పావగడ శనీశ్వరుడిని దర్శించు కుంటే చేసిన పాపాలు పైదొలుగుతాయని భక్తుల అపారనమ్మకం. ఈనేపథ్యంలో కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడులో కూడా వేల మంది భక్తులు తరలిరావడం ఆనవాయితీగామారింది.

శనీశ్వరుడి మహిమ: శనిమహాత్మా, శనీశ్వర, శనిదేవుడని కొలిచే ఈ దేవుడు పూర్వంలో శివుడినే బయ పెట్టి మర్రి చెట్టుతొర్రలో దాకునేలా చేసినందుకు శనీశ్వర అన్న పేరు వచ్చిందని చరిత్ర చెబుతోంది. చేసిన పాపాలకు వెన్నంటి ఉండే శనిమహాత్ముడు భక్తితో కొలిచేవారికి వెన్నె లా కరుగుతాడని భక్తుల అపార నమ్మకం. స్వామి వారికి ఎంతో ఇష్టమైన నల్లగుడ్డతో నల్లనువ్వులు కట్టి నూనె ఒత్తు లతో నవగ్రహ పూజలు చేస్తే శనిదోషం తొలుగుతుందని భక్తుల ప్రగాఢవిశ్వాసం.

ఆలయ చరిత్ర: 1945లో పావగడ చిన్న కుగ్రామంగా ఉండి భయం కరమైన కలరావ్యాధితో ప్రజలు కుప్పలుగా మృత్యువాత పడుతుండేవారు. ప్రస్తుతం ఇక్కడున్న శీత లాంబ విగ్రహం వద్ద ఒక భక్తుడు శనిమహ త్ముని చిత్రప టం ఉంచి పూజించడంతో అప్పటి నుంచి రోగాలు నయమై వర్షాలు కురిసి సమృద్ధి చెందడంతో శనీశ్వరుడు నిత్యపూ జలు అందుకున్నాడు. ఈ నేపథ్యంలో 1955లో ఎస్ఎస్కే సంఘం పేర భక్తులు, దాతల విరాళాలతో ఆలయాభివృద్ధి ఎంతో మెరుగుపడింది. అన్నపూర్ణేశ్వర ట్రస్టు, ఎస్ఎస్కే కళ్యాణమండపం, సముదాయ భవనం, ఎస్ఎస్కే విద్యా సంస్థలు కూడా నెలకొల్పడం జరిగింది. ఆలయాభివృద్ధితో పాటు పట్టణం లోని వేలాది కుటుంబాలు శనిమహాత్ముని దయ వల్ల జీవిస్తున్నాయి. దాదాపు ప్రతిశ్రావణ శనివారం నుంచి 50వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించు కోవడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు దర్మ పాల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి పెనుకొండ
శనివారం, 05, ఆగస్టు 2017
13
। పెనుకొండ । రొద్దం । సోమందేపల్లి । గోరంట్ల ।

బొడ్రాయికి పూజలు

రొద్దం : తురకలాపట్నం గ్రామంలో వర్షం కోసం శుక్రవారం బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఆ గ్రామంలో భజనలతో ఊరేగింపులు చేసి అనంతరం ప్రజలు పెద్దఎత్తున బొడ్రాయి వద్దకు చేరుకుని 101బిందెలతో బొడ్రాయికి జలాభిషేకం చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజలు చేస్తున్న గ్రామస్థులు


రెయిన్‌గన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు దేవినేని ఉమా, జవహర్, సునీత, ఎంపీ నిమ్మల

వేరుశనగకు రక్షక తడులు
అందించిన మంత్రులు

గోరంట్ల రూరల్ : మండలంలోని పాపిరెడ్డిపల్లి వద్ద రైతు నాగభూపాల్‌రెడ్డి వేరుశనగ పొలానికి శుక్రవారం మంత్రులు రక్షక తడులు ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమా మహేశ్వర్ రావు, జవహర్, పరిటాల సునీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్వే నంబరు 580/4లోని 1.70 ఎకరాలకు పొరుగు రైతు పిల్లప్ప, రామక్రిష్టారెడ్డికు చెందిన బోరుబావుల నుంచి నీరందించారు. రైతు నాగభూపాల్‌రెడ్డితో పంట స్థితిగతులు, ప్రభుత్వం సరఫరా చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రులు వేరుశనగ పంటపై నీటి ఎద్దడిని ట్రెస్ యంత్రం ద్వారా వ్యవసాయ అధికారుల సమక్షంలో పరీక్షించారు. నీరం దిం చిన రైతు రామక్రిష్టారెడ్డిని మంత్రి ఉమా అభినందించారు. ఎంపీ నిమ్మల కిష్టప్ప, కలెక్టర్ వీరపాండ్యన్, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ శ్రీరామమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ మసూద్ వలి, ఏఓ రాకేశ్‌నాయక్, టీడీపీ నాయకులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి
రూ.2లక్షలు ఆర్థిక సాయం


బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేబీకే పార్థసారథి

సోమందేపల్లి : మండలపరిధిలోని నాగానాయనిచెరువుకు చెందిన అలివేలమ్మకు రూ.2లక్షలు ఆర్థిక సాయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీకే పార్థసారథి శుక్రవారం అందజేశారు. ఈమె భర్త బాబయ్య గత యేడాది విద్యుత్‌ఘాతానికి గురై మర ణించడం జరిగింది. అతను టీడీపీలో ఉంటూ అప్పట్లో సభ్య త్వాన్ని కూడా చేయించడం జరిగింది. దీంతో విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే పార్టీ సహాయనిధి నుంచి కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా చొరవ తీసుకున్నారు. అందుకు సంబంధించిన చెక్కును సోమందేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కార్యక ర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక ర్తలు ఏవైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు డీసీ ఈశ్వరయ్య, సిద్దలిం గప్ప, డీవీ ఆంజనేయులు, సందీప్‌రెడ్డి, ఎంపీటీసీలు రామాంజి నే యులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

అనంతపురం టౌన్ : స్థానిక ఆరవరోడ్డులోని దాసరివీధినందు నూతనంగా రామాలయం నిర్మాణంకోసం భూమిపూజ చేశారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వం ఈ ప్రాంతంలో రామా లయ నిర్మాణం ప్రారంభదశలోనే ఆగిందని, దానిని పూర్తిచేయా లన్న స్థానిక ప్రజల కోరికమేరకు కార్పొరేటర్ విజయశ్రీ తమ సొంతనిధులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

చిత్రావతి వంతెన నిర్మాణానికి
మంత్రుల భూమిపూజ

గోరంట్ల రూరల్ : స్థానిక చిత్రావతి నదిపై నూతన వంతెన నిర్మాణానికి మంత్రి దేవినేని ఉమామ హేశ్వర్‌రావు శుక్రవారం భూమిపూజ చేశారు. రూ.4.75 కోట్లతో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అనంతరం మంత్రులు జవహర్, పరిటాల సునీత, ఎంపీ నిమ్మలకిష్టప్ప, ఎ మ్మెల్యే పార్థసారథిలతో కలిసి బస్టాండు సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కొత్త బస్టాండు కూడలిలో ఏర్పాటైన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి జవహర్ ఆవిష్కరించారు. స రస్వతి విద్యామందిరానికి వెళ్లే రహదారిలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి పరిటాల సునీత భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వీరపాం డ్యన్, ఆర్డీఓ రామ్మూర్తి, గెయిల్ కంపెనీ జీఎం క్రిష్ణమోహన్, జడ్పీ టీసీ ఇందిరమ్మ, ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నియోజక వర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, టీడీపీ నా యకులు నిమ్మ ల యువశేఖర్, శిరీష్, అంబరీష్, భాస్కర్‌రెడ్డి, సుబ్బారె డ్డి, సుబ్బరాయుడు, సోమశేఖర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, గడ్డం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


చిత్రావతి వంతెన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి దేవినేని ఉమా

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం


కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సామూహిక వ్రతాచరణ


గృహంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

పెనుకొండ : శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అష్టైశ్వ ర్యాలు నొసంగే వరలక్ష్మీ మాత పూజలను ఘనంగా నిర్వహిం చారు. పూజ అనంతరం మహిళలు చేతికి తోరాలు ధరించారు. అనంతరం వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సామూ హిక వరలక్ష్మీ వ్రతాలను అర్చకులు గిరిస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు నిత్య సుమంగళిగా జీవిం చాలని కోరుతూ వ్రతాలు ఆచరించారు.

రొద్దం : స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నిర్వహిం చారు. విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గణపతిపూజ అ నంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దఎ త్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎంఎస్ నాగ రాజు, రమేష్‌బాబు, సూర్య నారాయణ, మహిళా సంఘం సభ్యులు వీణ, పద్మావతి, మహిళలు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో : మండల వ్యాప్తంగా మహిళలు శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వరలక్ష్మీదేవిని ప్రత్యేక పూజలు చేశారు. సిరిసంపదలు అందించాలని అమ్మవారిని వేడుకు న్నారు.

సోమందేపల్లిలోని చౌడేశ్వరీదేవి, అంబాభవానీ, పెద్దమ్మ, వాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని ద ర్శించి పూజలు నిర్వహించారు. మాగేచెరువులోని కొల్లాపురి మహాలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు.

ఎంపీని సన్మానించిన బాలకృష్ణ అభిమానులు

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కృషికి అభినందన

గోరంట్ల రూరల్ : ఎన్టీరా మారావు విగ్రహాన్ని గోరం ట్లలో ఏర్పాటు చేయ డానికి కృషిచేసిన ఎంపీ నిమ్మలకిష్టప్పను శుక్రవారం ఎన్‌బికె ఫ్యాన్స్ అసోసి యేషన్‌వారు ఘనంగా సన్మానించారు. ఎంతోకాలంగా ఉన్న అభిమానుల కోరి కను తీర్చినందుకు అభిమాన సంఘం వారు నిమ్మల నివాసానికి వెళ్లి శాలువ, పూలమాలలతో సన్మానించి సత్కరిం చారు. కార్యక్రమంలో ఎన్‌బి కె ఫ్యాన్స్ వెంకటనారాయణ, హరి, త్యాగ, శంకర, సురేష్‌గౌడ్, రాజు, పరమేష్, ఈశ్వర్, మునీంద్ర తదిత రులు పాల్గొన్నారు.


ఎంపీ నిమ్మలను సన్మానిస్తున్న బాలకృష్ణ అభిమానులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

పెనుకొండ రూరల్ : అమ్మవారిపల్లి జాతీయరహదారిపై శుక్రవారం కారు టైరు పంచర్ కావడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న టాటాఇండికాకారు అమ్మవారిపల్లి సమీపంలోకి రాగానే టైర్ పంచర్‌అయి జాతీ యరహదారిపై నుంచి అవ తలవైపు ఎగిరి పడి ఎదురుగా వచ్చే ట్యాంకర్‌ను ఢీకొంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. అయితే కారు మాత్రం పాక్షికంగా దెబ్బతింది. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

పెనుకొండ రూరల్ : అమ్మవారిపల్లి జాతీయరహదారిపై ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు ఎస్ఐ జనార్దన్ అవ గాహ న కల్పించారు. జాతీయరహదారిపై వాహ నాలను ఆపి సీటుబెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా వాడాలని వాహనదారులకు సూచిం చారు. ప్రమాదాలు జరగకుండా ప్ర యాణం చేసేందుకు నిబంధనలను సూచించారు. అనంతరం ఆటోలో ప్రయాణికులకు ప్రమా దాల నివారణపై వివరించారు. ఆటో డ్రైవ ర్లకు పరి మితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కక్షలు వీడనాడండి..

సోమందేపల్లి: ప్రజలు కక్షలు వీడి ప్రశాంతంగా జీవించినప్పుడే గ్రామా లు అభి వృద్ధి చెందుతాయని ఎస్ఐ ప్రసాద్ పేర్కొ న్నారు. గురువారం రాత్రి మండ లంలోని సమస్యాత్మక గ్రామమైన మండ్లిలో ఆయన సిబ్బందితో కలిసి పల్లెనిద్ర చేప ట్టారు. పోలీసుల తరుపున మండ్లికి సహ యసహ కారాలు అందిస్తామన్నారు.

బూచర్లలో గ్రామసభ

రొద్దం : బూచర్ల గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెబ్‌ల్యాం డ్ లో చేరని సర్వే నంబర్లు, పట్టాదారు పాసు పుస్తకంలో అవకతవకలు భూమికి సంబం ధించిన సమస్యలు పరిష్కరించారు. అంతేకా కుండా గ్రామసభలో ఇళ్లలేని నిరుపేదలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామక్రిష్ణ, ఆర్ఐ నరేష్, వీఆర్ఓ అనిల్‌కుమార్,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

9న తైలాభిషేక పండుగ

పెనుకొండ టౌన్: ఈనెల 9న పట్టణం లోని నాగులకట్ట వీధిలో ఉన్న బైబిల్ మిషన్ చర్చినందు తైలాభిషేక పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాస్టర్ సుధాకర్ తెలిపారు. ఇందులో పాల్గొనే క్రైస్తవ భక్తులకు ఓలివ తైలంపోసి ఆశీర్వదించడం, అనంతరం ప్రా ర్థనలు ఉంటాయనారుఉ. ఈ సందర్భం గా శనివారం స్థానిక చర్చిలో పండగకు సంబం ధించిన గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్ ఉపాధ్యక్షులు డా.శ్యామ్యూల్‌కిరణ్ బాబు, శాంతరాజు, రా యలసీమడైరెక్టర్ బందెలరాజు, పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

గోరంట్ల రూరల్ : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో గోరంట్లలో శుక్రవా రం ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ నాగ మల్లీశ్వరీ, ఏసీడీపీఓ ఉమాశంకరమ్మ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బస్టాండు వరకు ర్యాలీ జరిపారు.

మరవపై బ్రిడ్జి తప్పనిసరి

బుక్కపట్నం: జానకంపల్లి-బుక్కపట్నం మధ్యన చెరువుమరవపై బ్రిడ్జి చాలా అవసరమని కేంద్ర హ్యూమన్ రీసోర్స్‌పర్సన్ కృష్ణమోహన్ తెలిపారు. శుక్రవారం బుక్క ప ట్నం చెరువుమరవ ప్రాంతాన్ని కృష్ణమోహన్, ఓఎన్‌జీసీ సంస్థ ఇంజనీర్ రమేశ్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ నిమ్మల కిష్టప్ప ఆదేశాల మేరకు ఈ మరవపై రెండుగ్రామాలను కలిపేందుకు బ్రిడ్జిని ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, సర్పంచ్ యశోద, ఆస్పత్రి కమిటీ చైర్మన్లు సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడు తున్న యువజనోత్సవాల్లో పాల్గొనడానికి ఉత్సాహవంతులైన యువ కులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సుబహాన్ పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీన కదిరి ఎస్టీఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో 15-29 సంవత్సరా ల్లోపు యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. శాస్త్రీయ నృత్యా లైన కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపురి, వాయిద్యాలు వీణ, గిటారి, ఫ్లూట్, తబలా, మృదంగం, హార్మోని, జానపద గీతాలు, నృత్యాలు, ఏక పా త్రాభినయం వంటివాటిలో అభ్యర్థులు దరఖాస్తు చేసు కోవచ్చ న్నారు. మతపరమైన, సినిమా ప్రభావం లేని, దేశభక్తి, దేశా భి వృద్ధి, పర్యా వరణం, జాతీయ సమైక్యత, విద్య, వైద్య రంగాలకు సంబంధించి అంశాలను ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించిన పరికరాలు, దుస్తులు, అలంకరణలు అభ్య ర్థులే సమకూర్చు కోవాలన్నారు. దరఖాస్తులను ఎస్టీఎస్ఎస్ కళా శాలలో 7వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. డివి జన్ స్థాయి విజేతలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగు తుం దన్నారు. అక్కడి నుంచి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుం దన్నారు. అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన పేర్కొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పుట్టపర్తి: పట్టణ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 9గంటల నుంచి 12 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏడీఈ కాళిదాసు, అర్బన్ ఏఈ నారాయణస్వామిలు ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా 3 గం టల పాటు సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలన్నారు.

కరువు సహాయకచర్యల్లో ప్రభుత్వం విఫలం

పుట్టపర్తి: వరుసకరువుతో కనీసం తాగునీరు, ఉపాధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేం ద్రంలో ఆ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మా ట్లాడుతూ వరుసక రువుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ప్రభుత్వం పట్టించుకోలే దన్నారు. ముఖ్యంగా రైతులకు పంటనష్ట పరిహారం, బీమా విడుదలలో గొప్పలు చెప్పారే కానీ, ఆచరణల్లో శూన్యమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాధవ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందులు వాడని ఉత్పత్తులకు గిరాకి

కొత్తచెరువు: పురుగులు మందులు వాడకుండా ఉత్పత్తి చేసిన పంటలకు మంచి గిరాకి ఉంటుందని నాబార్డ్‌ఏజీఎం డాక్టర్ రవీం ద్ర ప్రసాద్ తెలిపారు. కొత్తచెరువులో జైకిసాన్ రైతుసమాఖ్య చిరు దాన్యాల విక్రయశాలను నాబార్డ్ ఏజీఎం శుక్రవారం ప్రారం భించా రు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన విక్రయశాలలో ఆర్గాని క్ ఎరువులు, చిరుదాన్యాలను రైతులు కొనుగోలు చేసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో వాసన్ రాయలసీమ కో ఆర్డినేటర్ సుధా కర్, రైతు సమాఖ్య ప్రతినిధులు చెన్నప్ప పాల్గొన్నారు.

నిరుపేదలందరికి గృహాలు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నల్లమాడ : మండలంలోని పాతబత్తలపల్లి, రెడ్డిపల్లి, యర్ర వంకపల్లి పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస భలకు తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, హౌసింగ్ ఏఈ హరిప్రకాశ్‌రెడ్డిలు పాల్గొన్నారు. పాతబత్తలపల్లి పంచాయతీ పరిధిలో 116 గృహాలను , రెడ్డిపల్లి పంచాయతీలో 86 గృహాలను, యర్రవంకపల్లిలో 76 గృహాలను మంజూరు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పాతబత్తలపల్లి సర్పంచు లీలా వతి, రెడ్డిపల్లి సర్పంచు సూర్యనారాయణ, యర్రవంకపల్లి సర్పంచు అన్నంనరసింహులు, నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

బుక్కపట్నం చెరువును ఆధునీకరిస్తాం

పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె

బుక్కపట్నం: జిల్లాలోనే అతిపెద్ద చెరువైన బుక్కపట్నం చెరువును రూ.30 కోట్ల నిధులతో ఆధునీకరించడానికి చర్యలు చేపడు తున్నట్టు మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం బుక్కపట్నం చెరువు కట్టను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ...500 ఏళ్ల క్రితం బుక్క రాయలు ఈ చెరువును నిర్మించారన్నారు. ఈ చెరువు ఎంతో చారిత్ర కమైనది, జిల్లాలోనే అతిపెద్ద చెరువని తెలిపారు. హం ద్రీనీవా కాలువ ద్వారా చెరువుకు ఇప్పటికే నీరందిం చామని, రూ.30 కోట్లతో చెరువును ఆధునీకరించ డానికి చర్య లు చేప డుతున్నట్టు, త్వరలోనే బుక్కపట్నం చెరువుకట్టపై జాతీ య నాయకుల విగ్రహాలతో పర్యాటక కేంద్రంగా వెలు గొందు తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకట నారా యణ రెడ్డి, సర్పంచ్ యశోద, ఆస్పత్రి కమిటీ చైర్మన్లు సుబ్బారెడ్డి, అశో క్, నాయకులు సయ్యద్‌బాషా, రాయుడు, బాలు, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, రామాంజినేయులు, తెలుగు యువత నాయ కులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండలంలో పలు గ్రామాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెరఘునాథరెడ్డి శుక్రవారం పర్యటించారు. కేశాపురం వంతెన పనులు, ఎన్టీ ఆర్ గృహనిర్మాణాలను, బుక్క పట్నం చెరువును ఎమ్మెల్యే పల్లెరఘు నాథరెడ్డి పరిశీలిం చా రు. బుక్కపట్నం చెరువుకు నీరిచ్చిన ఘనత సీఎం చంద్ర బాబుకే దక్కుతుందన్నారు. బుక్కపట్నం చెరువుకు నీరివ్వక



కొత్తచెరువు బీసీ హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె

పోతే తాను ఎన్నికలలో పోటీ చేయన న్నానన్నారు. మండల కేంద్రంలోని బీసీలకు, నిరుపేదలకు దా దా పు 500 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామన్నారు. కాలనీలో రహదా రులు, విద్యుత్, నీటిసౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కార్యక్ర మం లో మండల కన్వీనర్ దామోదర్, ఆస్పత్రికమిటీ చైర్మన్ వేణు, సీనియర్ టీడీపీ నాయకులు సాలక్కగారిశ్రీనివాసులు, దాల్‌మిల్ సూరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండు వారాల్లో డమ్మీ ఖాతాల్లోని పరిహారం చెల్లిస్తాం: జేడీ

ఓబుళదేవరచెరువు : డమ్మీ ఖాతాల్లోని పరిహారాన్ని రెం డు వారాల్లో ఆయా రైతుల ఖాతాల్లోకి జమచేసేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతుల సమస్యలను ఆయన స్వయంగా వచ్చి తెలుసుకున్నారు. అనంతరం జేడీ విలేకరులతో మాట్లాడారు. ఇనగలూరు గ్రామ పంచాయతీలో రూ. అర కోటి వరకు రైతుల పరిహారం డమ్మీ ఖాతాల్లో ఉంచామని, ఆ డబ్బును 18వ తేదీలోగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామన్నారు. ని ర్లక్ష్యం వహించిన వ్యవసాయ అధికారి, ఎంపీఈఓపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాతావరణ బీమా, జిల్లాకు రూ.419 కోట్లు మంజూరు కాగా 5,07,000 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.ప్రస్తుతం ఖరీఫ్



జేడీతో చర్చిస్తున్న నాయకులు , రైతులు

సీజన్ దాటి పోయిందని, వేరుశనగ వేసినా దిగుబడి రాదని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఏడీ రామసురేష్‌బాబు, ఎంపీపీ ఇస్మాయిల్, ఎంపీఈఓలు సుధాకర్‌నాయక్, సునీత, నరేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

పుట్టపర్తి: వరలక్ష్మీవ్రతం వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహిళలు లక్ష్మి, దేర్గాదే వి ఆల యలకు వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పలువురికి పసు పు కుంకుమ, వాయనం అందించారు. ఈరోజు అమ్మవార్లను పూజిస్తే లక్ష్మీదేవి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతూ మహిళలు పూజల్లో నిమగ్నమయ్యారు. మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి.

బుక్కపట్నంలో: మండల వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీ కన్యాకపరమేశ్వరి, శ్రీ చౌడేశ్వరి ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి..

నల్లమాడ : మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థి, విద్యార్థులకు తప్పని సరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని రెడ్డిపల్లి వైద్యులు బాబ్‌జాన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నల్లమాడలో శ్రీబాలాజీ , న్యూబాలజీ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బాబ్‌జాన్, సీహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్లు రమేష్, రెడ్డెప్ప, ఆదెమ్మ, మంజుల, ఏఎన్‌ఎంలు ప్రమీల, సుభాషిణి, అరుణ, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా ఐక్యం కావాలి

పుట్టపర్తిరూరల్: బీసీలందరూ ఐక్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని బీసీ ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండలంలోని వెంకటగారి పల్లిలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ...బీసీలందరూ కలిసి కట్టుగా, ఐకమత్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమ వుతుందన్నారు.

ఘనంగా కామ్రేడ్ శివారెడ్డి వర్ధంతి

ఓబుళదేవరచెరువు : రైతు సంఘం నాయకులు మామిళ్ళకుంటపల్లి శివారెడ్డి 9 వ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్థూపం వద్ద పతాక ఆవిష్కరణ చేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివారెడ్డి సీపీఎం పార్టీకి , రైతుల కోసం చేసిన సేవలు మరువలేమన్నారు. ఆ యన ఆశయాలు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామక్రిష్ణ, సీపీఎం డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి వెంకటరమణ, నాయకులు శీన, షబ్బీర్ , చాంద్‌బాష, నారాయణ, ఉత్తప్ప తదితరులు పాల్గొన్నారు.



శివారెడ్డికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

గృహనిర్మాణాలపై గ్రామసభలు

కొత్తచెరువు: మండలంలోని లింగా రెడ్డిపల్లి, కొత్తచెరువు, బైరాపురం,ఇరగం పల్లి గ్రామాలలో ఎన్టీఆర్‌గృహ నిర్మాణాలపై గ్రామ సభలను అధికారులు శుక్రవారం నిర్వహిం చారు. బైరాపురంలో 68 మంది, కొత్తచె రువులో 150, లింగారెడ్డిపల్లిలో 15,ఇరగం పల్లిలో 75మందికి ఇళ్లు లేవని గుర్తించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వసంత కు మార్, ఎంపీడీఓ రఘునాథగుప్తా, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు గూడెన్న పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్: ఎన్టీఆర్ గృహని ర్మాణాల కోసం మండలంలోని చెర్లోపల్లి, పెడ బల్లి గ్రామాల్లో హౌసింగ్ ఏఈ నారాయ ణరెడ్డి, ఎంఈఓ వెంకటరమణనాయక్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. పెడబల్లిలో 289 దరఖాస్తులకు 40 మందిని, దిగువచెర్లోపల్లిలో 115 దరఖాస్తులకు 100 మందిని అర్హులుగా గుర్తించినట్టు ఏఈ, ఎంఈఓ పేర్కొన్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన

ఓబుళదేవరచెరువు : మండలంలోని గౌనిపల్లి, చింతమానుపల్లిలో ఉపాధి కూలీ లకు పనుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూలీలకు ఖాతాలు, ఆధార్‌కార్డు ఇన్‌యాక్టీవ్‌ను యాక్టీవ్ చేశారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలు అడిగితెలుసు కున్నారు. ఈకార్యక్రమంలో ఏపీఓ మంజుల, సాంకేతిక సహాయకులు రామలింగారెడ్డి, జహీర్, క్షేత్ర సహాయకులు సురేష్‌బాబు, అక్కులప్ప, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

కొత్తచెరువు: తనకు అవమానం జరిగిందని మనస్థాపంతో ఓ విద్యార్థి పురు గులు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన సంఘటన మండలంలోని కొడప గానిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుం ది.వివరాల మేరకు...కొడపగానిపల్లికి చెందిన మగ్గం శ్రీనివాసులు కుమారుడు హరి పుట్టపర్తి మండలం మంగళకర కళా శాలలో డిగ్రీ చదువుతున్నాడు. అయితే హరి అనే విద్యార్థిపై వైసీపీ కార్యకర్త సాలమ్మగారి శివ ప్రసాద్ అనే వ్యక్తి దాడి చేశాడని బంధువులు తెలిపారు. కళాశాలలో శివప్రసాద్, హరి ఇరు వురు గొడవపడినట్టు సమా చారం. ఇందులో భాగంగానే శివప్రసాద్‌అనే వ్యక్తి హరిపై దాడిచేసినట్టు బంధువులు పేర్కొంటు న్నారు. హరి అనంతపురం చికిత్స పొందుతున్నట్టు బంధువులు తెలిపారు.

బిడ్డకు ముర్రుపాలు శ్రేష్టం

ఓబుళదేవరచెరువు : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపడం వల్ల బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంగేడుకుంట, బుచ్చిరాజు ఎల్లి, మద్దకవారిపల్లి, ఓబుళదేవరచెరువులో తల్లిపాల వారోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భవతులు, బాలింతలు సమా వేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా మంది ముర్రుపాలు కా కుండా డబ్బాపాలు తాపుతున్నారని, తద్వారా బిడ్డ అనారోగ్యానికి గురవుతార న్నారు. బిడ్డకు ముర్రుపాలు తాపించడం శ్రేష్టమ న్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యక ర్తలు వరలక్ష్మీ, నాగలక్ష్మీ, లక్ష్మీనారాయణమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

'తల్లిపాలే బిడ్డకు అమృతం'

రాప్తాడు/ఆత్మకూరు/కనగానపల్లి: తల్లి పాలే బిడ్డకు అమృతం వంటిదని ఐసీడీఎస్ సీడీపీఓ శ్యామల తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గొందిరెడ్డిపల్లిలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం నుండి గ్రామ వీధులగుండా ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజన్ నాగవేణి తెలిపారు. మండల కేంద్రమైన కనగానపల్లిలో శుక్రవారం కల్పించారు. బిడ్డకు ముర్రుపాలు తాపించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, రమాదేవి, అనిత, వనిత, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

జగన్ దిష్టి బొమ్మల దహనం





రాప్తాడులో జగన్ దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతున్న మహిళ, రామగిరి, కళ్యాణదుర్గం బైపాస్‌లో జగన్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

రాప్తాడు: ప్రతి పక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పిచ్చిపట్టిందని, వెంటనే పిచ్చాస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించాలని మండల టీడీపీ నాయకులు తెలిపారు. గురువారం నంద్యాల సభలో జగన్ చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ శుక్రవారం రాప్తాడు బస్టాండ్ వద్ద జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి టీడీపీ నాయకులు ర్యాలీ చేసి జగన్ దిష్టిబొమ్మకు చెప్పుల హారం వేసి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం సైనికుడిలా శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని విమర్శించే హక్కు జగన్‌కు లేదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గవ్వల పరందాము, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ దగ్గుపాటి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రాజేంద్ర, నాగేంద్రరెడ్డి, రమణ, నారాయణస్వామి, శీనయ్య, రమేష్, జాఫర్, కుమార్, శివారెడ్డి, ప్రతాప్, రామాంజినమ్మ పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చి కుక్కలా మాట్లాడుతున్నాడని అనంతపురం రూరల్ జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్ మండిపడ్డారు. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వాఖ్యలను నిరసిస్తూ అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ చల్లా జయక్రిష్ణా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తలపెట్టారు. స్థానిక కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు వద్ద జగన్‌దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీటీసీ వేణుగోపాల్, ఎంపీపీ మాధవి మాట్లాడుతూ... సభకు వచ్చిన జనాన్ని చూసి జగన్ పిచ్చి పట్టిన వాడిలా ముఖ్యమంత్రిపై వాఖ్యలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, సూరి, కొండయ్య, మల్లికార్జున, రవీంద్ర, సర్దానప్ప, ఇమాముల్లా, లింగమయ్య, శ్రీనివాసులు, నారాయణస్వామి, పేరంహరి, శ్యామ్, నాగభూషణం, హరిష్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరిలో: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ నాయకులు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టీడీపీ మండల కన్వీనర్ సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి పేపర్‌శీనా ఆధ్వర్యంలో ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పోతన్న, నాయకులు నాగభూషణ, గోవర్ధన, కిష్టప్ప, క్రాంతి, నరసింహులు, లింగమయ్య, విశ్వనాథ్ పాల్గొన్నారు. అధికార దాహంతో జగన్‌కు మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతున్నాడని నాయకులు విమర్శించారు.

కనగానపల్లిలో: ఎన్నికల్లో ఓటమిపాలైన జగన్ మరోసారి ఓటమి తప్పదని తెలుసుకుని మతి భ్రమించి మాట్లాడుతున్నాడని టీడీపీ మండల కన్వీనర్ జోగి అంజినప్ప విమర్శించారు. స్థానిక పరిటాల భవనం ఎదుట టీడీపీ నాయకులతో కలిసి జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాలయ్య, ఆంజనేయులు, ముకుంద, నరసింహులు, నారాయణ, నాయకులు రాజాకృష్ణ, బాలకృష్ణ, ఆదెప్ప, సుబ్రహ్మణ్యం, మనోహర్‌నాయుడు, సొప్పలయ్య, రామస్వామి, యువరాజు, నాగభూషణ, లక్ష్మీదేవమ్మ, దామోదర్ పాల్గొన్నారు.



కనగానపల్లిలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఆత్మకూరులో: మండల కేంద్రంలోని ప్రధాన సర్కిల్‌లో శుక్రవారం టీడీపీ నాయకులు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. చంద్రబాబును విమర్శించే స్థాయి జగన్‌కు లేదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జైలుకి వెళ్లి వచ్చిన వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ సూరి, నాయకులు శ్రీనివాసచౌదరి, వెంకటనారాయణ, ఓబులపతి, రవీంద్రరెడ్డి, అక్కులన్న, సుధాకర్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

రాప్తాడు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. శ్రావణ మాసంలో మొదటి శుక్రవారం లక్ష్మీదేవతకు పలురకాల ప్రత్యేక పూజలు చేశారు. పలు రకాల పుష్పాలతో మహిళలు పూజలు జరిపి, సకలఐశ్వర్యాలు ప్రసాదించాలని మొక్కుకున్నారు.

కనగానపల్లిలో: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతం శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

స్ప్రింక్లర్ల చోరీ

రామగిరి: మండలంలోని కుంటిమద్ది గ్రామానికి చెందిన మీసాల రంగయ్య పొలంలో గురువారం రాత్రి స్ప్రింక్లర్లు, పైపులు, స్టార్టర్, కేబుల్‌వైరు చోరీకి గురయ్యాయి. రాత్రి విద్యుత్ పోయిన తరువాత ఇంటికి వచ్చిన సమయంలో ఈ చోరీ జరిగినట్టు బాధత రైతు తెలిపాడు. చోరీపై రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

కనగానపల్లి: దోమల ఆవాసాలను గుర్తించి తుదముట్టించాలని అడిషనల్ మలేరియా అధికారి వేణుగోపాల్ సిబ్బందికి సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. లార్వాలను గుర్తించి బ్లీచింగ్‌పౌడర్, మలాథిన్‌ను పిచికారి చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ లక్ష్మీనారాయణ, సబ్ యూనిట్ మలేరియా అధికారి జయరాంనాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్హులందరికి ఇళ్లు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అర్హులైన పేదలందరికి ఇళ్ల మంజూరు చేయడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ఎంపీడీఓ ఓబులమ్మ, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి, చియ్యేడు, పూలకుంట గ్రామాల్లో గ్రామ సభలునిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసాధికార సర్వే ప్రకారం ఉప్పరపల్లిలో 56, చియ్యేడు, పూలకుంటలో 178 మందికి ఇళ్లు లేవని తేలిందన్నారు. వీరిలో అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. అర్హుల తుదిజాబితాను జిల్లా అధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్ చౌదరి, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, చియ్యేడు సర్పంచ్ ఉజ్జినప్ప, పూలకుంట సర్పంచ్ భారతి ఆయా గ్రామాల పెద్దలు శ్రీనివాసరెడ్డి, లక్ష్మినారాయణ, ఓబులరెడ్డి, వన్నారెడ్డి, శివారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు మహ్మద్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడులో: భూ సమస్యల పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం పేరుతో ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. శుక్రవారం హంపాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ..... గ్రామ సభల్లో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రైతులు అందించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, ఆర్‌ఐ కుళ్లాయప్ప, ఎంపీటీసీ ఆంజనేయులు, టీడీపీ నాయకులు నాగరాజు, డీలర్ దనలక్ష్మి, వీఆర్‌ఓలు నాగేంద్ర ప్రసాద్, గోవింద్ నాయక్, గోవిందు రాజులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగనున్న గ్రామ సభలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: రూరల్ మండల పరిధిలో శనివారం గ్రామ సభలు కొనసాగనున్నాయి. ఎంపీడీఓ బృందం ఎన్‌ఎన్‌కుంట, తహసీల్దార్ బృందం అనంతపురం రూరల్, అకుతోటపల్లి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బృందం సోములదొడ్డి, తాటిచెర్లలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల అధికారులు తెలిపారు.

రామగిరిలో: సర్వే ఆధారంగా గృహనిర్మాణాల లబ్దిదారుల ఎంపికకు జాబితాతో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. శుక్రవారం 3 బృందాలుగా ఏర్పడి గంతిమర్రి, రామగిరి, ఎంసీ.పల్లి గ్రామాల్లో సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీఓ నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, హౌసింగ్ ఏఈ రాజేశ్, వీఆర్‌ఓ పాల్గొన్నారు.

రాప్తాడులో: మండలంలోని వివిధ గ్రామాల్లో గృహనిర్మాణానికి అర్హులను నేటి నుంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్, మండల ఇంజనీర్‌లు మూడు బృందాలుగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం మరూరు, చెర్లోపల్లి, పాలచెర్ల, బోగినేపల్లి, రాప్తాడు, గంగలకుంట గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లలకు రక్ష

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎంఆర్ వ్యాక్సిన్ పిల్లలకు వేయించడం వలన తట్టు, రుబెల్లా వ్యాదులు రావని డాక్టర్ నారాయణస్వామి పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని సిండికేట్ నగర్ సమీపంలోని రూట్స్ పబ్లిక్‌స్కూల్‌లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పాఠశాలలోని నర్సరీ నుంచి 10వ తరగతి వరకూ ఉన్న విద్యార్థులందరికి టీకా వేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి, కరస్పాండెంట్ చెన్నక్రిష్ణారెడ్డి, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కనగానపల్లి: ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొంది. శుక్రవారం వేపకుంట గ్రామంలో సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వరాలపై సర్వే చేశారు. దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతో పాటు ఇంటి ఆవరణలో పిరాత్రిన్‌ను పిచికారి చేయించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శీనా, రామాంజినమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల బృందం

రాప్తాడు : మండలంలోని హంపాపురం ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కొన్నేళ్ళుగా పాఠశాలలో పని చేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి మాట్లాడుతూ... అన్ని వృత్తులకన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైనదన్నారు. కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జునస్వామి, శివశంకర్‌రెడ్డి, సురేష్, శ్రీనివాసరెడ్డి, జాకబ్, లావణ్య, నాగేంద్ర,శేషు, అశ్వర్థమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, పాఠశాల కమిటీ చైర్మన్ నల్లప్ప, కేశవరెడ్డి పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు



బొడ్రాయికి అభిషేకం చేస్తున్న గ్రామస్థులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: రూరల్ మండల పరిధిలోని ఏ నారాయణపురంలో వర్షం కోసం శుక్రవారం పూజలు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయికి 101 టెంకాలు కొట్టి, 101 నిండు బిందెలతో అభిషేకం నిర్వహించారు అదే విధంగా గ్రామంలోని దేవతలకు ఆకుపూజ, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్ళారి తిరుపతయ్య, బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరాముడు మాట్లాడుతూ... వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. గుక్కెడు మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు జగన్‌మోహన్‌రెడ్డి, తిరుపాలు, ఎంపీటీసీ నాగరాజు, వెంకట్రామిరెడ్డి, రామలింగయ్య పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ

గార్లదిన్నె: నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు సీఐ శివనారాయణస్వామి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కల్లూరు, గార్లదిన్నె రహదారిపై సీఐ, ఎస్ఐ ప్రదీప్‌కుమార్ స్పీడ్ గన్ ఏర్పాటు చేశారు. స్పీడ్‌గన్ ద్వారా వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి వాహనడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారన్నారు. మండలంలో ఎక్కడా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. లగేజీ వాహనాలు అధిక లోడుతో ప్రయాణిస్తే చర్యలు తప్పవన్నారు. వాహనచోదకులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి

నార్పల : మండలంలోని బీ పప్పూరు గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 1681 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసామని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమలలో: మండలంలో చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తామని డాక్టర్ రమణా నాయక్ తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సున్న వారికి పాఠశాలలు, ఇంటింటా తిరిగి వ్యాక్సిన్ వేస్తామన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కారిస్తాం

కొరివిపల్లి (శింగనమల): గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆర్‌ఐ దేవపుత్ర తెలిపారు. శుక్రవారం మండలంలోని చిలేపల్లి, ఉల్లికల్లు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. రైతులు భూ సమస్యలపై పలు అర్జీలు అందజేశారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ అమర్‌నాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నార్పలలో : మండలంలోని వెంకటాంపల్లి, సిద్దరాచర్ల, రంగాపురం గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గృహాల మంజూరుపై గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలు ఇంటి మంజూరుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులకు ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

సీపీఎం సమావేశాలను విజయవంతం చేయండి

గార్లదిన్నె: జిల్లా కేంద్రంలో 10, 11, 12వ తేదీల్లో జరిగే సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి అక్బర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సమావేశాలకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, పోటూరు రామయ్య తదితర నేతలు హాజరవుతున్నారన్నారు. సమావేశాల్లో రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, రైతు సమస్యల పరిష్కారంపై చర్చిస్తారన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మునిరెడ్డి, రాముడు, వన్నూరప్ప, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకే ఎన్టీఆర్ గృహాలు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి

గార్లదిన్నె: అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎన్టీఆర్ గ్రామీణ గృహాలు మంజూరు చేస్తామని ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కల్లూరు, కృష్ణాపురం, కోటంక పంచాయతీల్లో శుక్రవారం ఎన్టీఆర్ గ్రామీణ గృహాల మంజూరు కోసం గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఇళ్లులేని పేదలకు ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తోందన్నారు. ఇందుకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అర్హులుగా గుర్తించేందుకు సర్వే చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్, సర్పంచులు వడ్ల సుంకమ్మ, పెద్దక్క, సుధాకర్‌రెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, వడ్ల రాము, మధు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

నార్పల: మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ వద్ద శుక్రవారం లైసెన్స్‌లేని వాహనదారులకు జరిమానా విధించామని ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. లైసెన్స్ లేని వాహనాలు, ఇసుక ట్రాక్టర్లు, అధిక లోడుతో వస్తున్న ఆటోలకు రూ.6700 జరిమానా విధించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

90 శాతం పింఛన్ల పంపిణీ

శింగనమల: మండలంలో 90 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ జయరాములు తెలిపారు. మండలం వ్యాప్తంగా 4,957 పింఛనుదారులు ఉండగా ఇప్పటి వరకూ 90 శాతం పూర్తి చేశామన్నారు.





తాగునీటి పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విప్‌యామినీబాల, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం : విప్

శింగనమల: రానున్న రెండేళ్లలో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రభుత్వ విప్ బీ యామినీబాల పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగులగుడ్డం తండా గురుగుంట్ల ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద తాగునీరు పథకాన్ని విప్, ఎమ్మెల్సీ శమంతకమణి ప్రారంభించారు. తండావాసులు విప్, ఎమ్మెల్సీలకు ఘనస్వాగతం పలికారు. అనంతరం విప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు ప్రాంతాలకు నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నాగులగుడ్డం తండాలో 15 సంవత్సరాలుగా తాగునీటి కొరత ఉందని, ప్రస్తుతం ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, రూ.11 లక్షలతో చెన్నవరం చెరువు నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేసి శాశ్వత పరిష్కారం చూపామన్నారు. టీడీపీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళుతోందన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే అధికారులను పంపి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి నాగేంద్ర, ఎంపీడీఓ ఆర్ జయరాములు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, సత్యనారాయణ, ఏపీఓ ఓబన్న, జేఈలు లత, శ్రీనివాసులు గంగాధర్, సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపీటీసీ సభ్యుడు కుళ్లాయప్ప, మండల అధ్యక్షుడు ఆదినారాయణ, డేగల కృష్ణమూర్తి, మారుతి నాయుడు, చితంబరి దొర, దాసరి గంగాధర్, మసూల చంద్రమోహన్, రహంతుల్లా, రవీంద్రరెడ్డి, సావిత్రమ్మ, భాస్కర్‌రెడ్డి, దేవయత్నం, రవిశంకర్, లక్ష్మీనారాయణ, వీరనారాయణ, గుర్రం లక్ష్మీనారాయణ, నాగభూషణ చౌదరి, ప్రతాప్, చెన్నయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, చంద్రాయుడు, పుల్లయ్య, డీలర్ నాగేంద్ర, శ్రీనివాసులు నాయక్, ఓబిరెడ్డి, కే సురేష్, పక్రుద్దీన్, సీ వెంకటేశ్, రాజాబాబు పాల్గొన్నారు.

నిదనవాడలో తాగునీటికి కటకట





వ్యవసాయ బోర్ల వద్దనుంచి నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

నిదనవాడ (శింగనమల): నిదనవాడ గ్రామంలో ప్రజలకు తాగునీటి కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. గ్రామ పంచాయతీకి చెందిన బోరులో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో సమస్యగా మారింది. మోటరు మరమ్మతులు చేయకపోవడంతో వారం రోజులుగా నీటి సమస్య నెలకొంది. గ్రామస్థులు కరెంట్ ఉన్న సమయంలో వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బోరు మోటరు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

నార్పల: స్థానిక చౌడేశ్వరి, రాజరాజేశ్వరీ ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే అమ్మవార్లను రకరకాల పూలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. కుంకుమార్చన, కలశస్థాపన సహస్రనామాలు తదితర పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

నార్పల: మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ వద్దనున్న మసీదులో శుక్రవారం ముస్లింలు వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వర్షాలు బాగా కురిసి రైతులు పాడిపంటలతో బాగుండాలని మూడు రోజులు ప్రార్థనలు చేస్తామని మత పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మతపెద్ద టిప్పువలి, మత పెద్దలు ఇక్బాల్, రెహమాన్, షామీర్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

నార్పల: మండల కేంద్రంలోని కూతలేరు వంకలో పూడికతీత పనులు, అపరిశుభ్రత తొలగిస్తున్నందున శుక్రవారం సర్పంచ్ ఆకుల నాగలలిత ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ డ్రైవ్ చేశారు. మురుగు కాలువలపై బ్లీచింగ్ చల్లించి, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందని కంప్యూటర్ విద్య

- దిష్టిబొమ్మల్లా కంప్యూటర్లు
- సాంకేతిక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

గార్లదిన్నె: ప్రభుత్వ పాఠశాలలో చదుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి కంప్యూటర్లను ఏర్పాటు చేసింది. అయితే కంప్యూటర్ విద్య అటకెక్కింది. మండలంలోని గార్లదిన్నె, మర్తాడు, ఇల్లూరు తదితర పాఠశాలలకు కంప్యూటర్లు అందచేసింది. కంప్యూటర్‌లో శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను కూడా నియమించింది. సంవత్సరం పాటు విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించారు. రానురాను పట్టించుకోవడం మానేశారు. పాఠశాలల్లో కంప్యూటర్ విద్యపై విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నా ప్రయోజనం లేకుండా పోయింది. కంప్యూటర్ నేర్పించే శిక్షకులు లేకపోడంతో అవి నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుంది. కంప్యూటర్ విద్య లేకపోడంతో పాఠశాలల్లో కంప్యూటర్లు దిష్టబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో అవి పాడైపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి శిక్షకులను నియమించి కంప్యూటర్ విద్యను బోధించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది చరిత, 9వ తరగతి



కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది. పాఠశాలలో చేరినప్పుడు కొద్దిరోజుల కంప్యూటర్ నేర్పించారు. రానురాను మానేశారు.

శిక్షకులు లేరు : శ్వేత, 9వ తరగతి



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా నేర్పించే శిక్షకులు లేరు. శిక్షకులను నియమించి కంప్యూటర్ విద్యను అందించాలి.

ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం ఎంఈఓ చంద్రానాయక్

పాఠశాలలో కంప్యూటర్ శిక్షకులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. విద్యార్థులు కొందరు కంప్యూటర్ నేర్చుకోవాలని అంటున్నారు. ఉన్నతాధికారులకు నివేదించాం.

ఆంధ్రజ్యోతి

4

తాడిపత్రి

శనివారం 05, ఆగస్టు 2017

● తాడిపత్రి ● తాడిపత్రి రూరల్ ● యాడికి ● పెద్దపప్పూరు● పెద్దవడుగూరు

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెద్దవడుగూరు: మండలపరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో చౌడేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

ఆక్యుపంచర్ శిబిరం

తాడిపత్రి టౌన్: పట్టణంలోని అమ్మవారిశాలలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆక్యుపంచర్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం వారం రోజులపాటు అందరికీ అందుబాటులో ఉంటుందని సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. మోకాళ్ల నొప్పులకు, అధికబరువు, బీపీ, షుగర్, అతిమూత్రం, పెరాలిసిస్ తదితర వ్యాధులకు దేవేంద్ర సింగ్ చికిత్స చేశారు.

కుంచించుకుపోతున్న బైపాస్ రోడ్డు!

● రహదారికి ఇరువైపులా నిండిన చెత్త ● దుర్గంధంతో వాహనదాలు అవస్థలు ● పట్టించుకోని అధికారులు




రోడ్డుపక్కన పడేసిన ఇంటి నిర్మాణ వ్యర్థాలు, చికెన్ వేస్ట్

తాడిపత్రిరూరల్: రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించిన తాడిపత్రి పట్టణం పరిసర ప్రాంతాలు చెత్తమయంగా మారాయి. పట్టణానికి ఆనుకుని బైపాస్ రోడ్డును రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేస్తుండటంతో కుంచించుకు పోతోంది. వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా మారింది. రోడ్డు పొడవునా వృథా మట్టిని, ఇళ్ల నిర్మాణంలోని వ్యర్థాలను, చికెన్ సెంటర్‌లోని మాంసపు వ్యర్థాలను తెచ్చి స్థానికులు రోడ్డుకు ఇరువైపులా పడేస్తున్నారు. రాత్రిపూట వెళ్లే వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 2006లో కడప రోడ్డు చర్చివద్దనుంచి యల్లనూరు, పుట్లూరు రోడ్డు గుండా టీటీడీ కల్యాణమండపం వెలుపల నుంచి నందలపాడు వరకూ 4.2 కి.మీ రోడ్డును వేయించారు. పట్టణానికి అత్యంత దగ్గర్లో ఉన్న ఈ రోడ్డును సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. పట్టణం లోనికి రాకుండా నేరుగా అనంతపురంరోడ్డు నుంచి కడపరోడ్డులోకి ప్రవేశించేందుకు వీలుగా అప్పట్లో రోడ్డు విస్తరణ చేశారు. అత్యంత విలువైన స్థలాల్లో రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ రూ.80 లక్షలు ఖర్చు చేసింది. 2008లో పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆర్అండ్‌బీ శాఖకు రోడ్డును బదలాయించారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లతోపాటు, చెత్తను వేస్తుండటంతో వాహనదాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాల్సిన అవసరం ఉంది.

లోకల్ గైడ్



తాడిపత్రి మార్కెట్‌లో

కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.50, టమోట-60, ఉల్లిగడ్డలు-20, ఉర్లగడ్డలు-20, అంకర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడు కాయలు-40, మొటిక్కాయలు- 25, బెండకాయలు-25, బీరకాయలు-30, కాకరకాయలు-40, క్యారెట్-50, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-25, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.40.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : మాయామాల్ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : డీజే (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: బాహుబలి-2 (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558-223078), సాయితేజ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 355 హెచ్‌పీ గ్యాస్ : 340

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ఇన్‌చార్జి ఏడీఏగా రవీంద్ర



తాడిపత్రిరూరల్: తాడిపత్రి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ ఏడీఏగా రవీంద్రను నియమించారు. ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న వెంకటకుమార్ అనారోగ్య కారణాలతో సెలవులో వెళ్లడంతో జిల్లా అధికారులు రవీంద్రను నియమించారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



దుకాణంలో మందులను పరిశీలిస్తున్న ఏడీఏ

తాడిపత్రిటౌన్: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం అనంతపురం ఏడీఏ విద్యావతి, ఇన్‌చార్జి ఏడీఏ రవీంద్ర తనిఖీ చేశారు. వారు దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. కొన్ని నమూనాలను పరీక్షలనిమిత్తం సేకరించారు. త్వరలో ఈపోస్ ద్వారా విత్తనాలను, ఎరువులను పంపిణీ చేస్తామని తెలిపారు. వీరివెంట వ్యవసాయాధికారి ప్రతాప్ ఉన్నారు.

మట్కాబీటర్ల అరెస్టు



మట్కా బీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

తాడిపత్రిరూరల్: మండలంలోని సజ్జలదిన్నె క్రాస్‌వద్ద శుక్రవారం మట్కారాస్తున్న వారిని అరెస్ట్ చేసి రూ.6500 స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. మట్కారాస్తున్న వారిలో పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన లాలెప్ప, పోతులయ్యపాలెంకు చెందిన ఓబులేసు, గంగరాజు, కర్నూల్ జిల్లా అవుకు మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన కాశీం ఉన్నారన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

చట్టాలను చేతిలోకి తీసుకోకండి : సీఐ

తాడిపత్రిటౌన్: చట్టాలను చేతిలోకి తీసుకోవద్దని స్థానిక హెచ్‌పీ, బీజేపీ నాయకులకు సీఐ భాస్కర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయా సంఘాల నాయకులతో సీఐ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్యలుంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. చట్టాలను చేతిలోకి తీసుకుండా సహకరించాలన్నారు. గోవులపై ప్రత్యేక నిఘావుంచి ప్రత్యేకచర్యలు చేపడతామన్నారు. ఎవరూ ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, వీహెచ్‌పీ రాయలసీమ అధ్యక్షుడు రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీరంగయ్య, రామాంజి, గణేష్ పాల్గొన్నారు.



బీజేపీ, వీహెచ్‌పీ నాయకులతో మాట్లాడుతున్న సీఐ, ఎస్ఐ

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

తాడిపత్రి : లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వాటర్‌ప్లాంట్ యజమానులు, ట్యాంకర్ డ్రైవర్లతో సీఐ, ఎస్ఐ ఆంజనేయులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు కచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

యాడికిలో : నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవని ఎస్ఐ కత్తి శ్రీనివాసులు వాహనదారులకు సూచించారు. శుక్రవారం మండలపరిధిలోని రాయలచెరువు గ్రామంలో ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు, సీటుబెల్ట్ ధరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐతో పాటు సిబ్బంది వెంకట్రాముడు, రామయ్య, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : మండలంలోని సమస్యాత్మక గ్రామమైన దిమ్మగుడి గ్రామంలో శుక్రవారం ఎస్ఐ రమణారెడ్డి తన సిబ్బందితో రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరప్రవృత్తిని విడనాడి శాంతియుతంగా జీవించాలని సూచించారు. ఎవరైనా నేరాలకు పాల్పడితే తమదైన శైలిలో వ్యవహరించాల్సి వస్తుందన్నారు. గ్రామంలో మద్యం, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.




వాటర్‌ప్లాంట్ యజమానులతో మాట్లాడుతున్న పోలీసులు, దిమ్మగడి గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ

యాడికిలో ఓ మోస్తరు వర్షం



వంకలో ప్రవహిస్తున్న నీరు

యాడికి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. అరకొర పదునుకే విత్తనం వేసుకొన్న పంటలకు ఈ వర్షంతో మేలు జరుగుతుందని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షానికి మండలంలోని పలు నీటికుంటలు నిండాయి. వాగులు, వంకలు ప్రవహించాయి.

అమ్మవారికి వెండిపరాతం వితరణ



అమ్మవారికి వెండిపరాతాన్ని అందజేస్తున్న దాతలు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి శుక్రవారం దాతలు వెండిపరాతాన్ని వితరణ చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన పద్మనాభరెడ్డి, క్రిష్ణవేణి దంపతులు పరాతాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరిశే చంద్రశేఖర్, అర్చకులు సహదేవశర్మ, చంద్రస్వామి, జగదీష్ ఉన్నారు.


విద్యార్థులే ప్రార్థనలు చేయిస్తున్న దృశ్యం

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

టీచర్లు లేకుండానే విద్యార్థుల ప్రార్థనలు

పెద్దవడుగూరు: మండలఫరిధిలోని చింతలచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు. ప్రార్థన సమయానికి ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులే ప్రార్థనలు చేశారు. ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలనుంచి వస్తుండటంతో సమస్యగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు చొరవ చూపి ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రైతుసేవలో రెవెన్యూశాఖ


అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ యల్లమ్మ

తాడిపత్రిరూరల్ : రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ యల్లమ్మ కోరారు. మండలంలోని గంగాదేవిపల్లి, పులిప్రొద్దటూరు గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల వద్దనుంచి 2 అర్జీలు రాగా వాటిని అక్కడే పరిష్కరించినట్లు తహసీల్దార్ తెలిపారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యాడికిలో : స్థానిక మండలపరిషత్ సమావేశపు హాల్లో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రైతులు తమ భూముల సమస్యలు, ఆన్‌లైన్‌లో మార్పులు, చేర్పులు, సర్వే తదితర వాటిపై వినతిపత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ వాసుదేవరావు, విఆర్వోలు పవిత్ర, రమేష్, శ్రీధర్, శాంత కుమారి, నరసింహులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ, గాయత్రీ దేవి, లలితమ్మ, రాజరాజేశ్వరీ, చింతలవెంకటరమణ, నందలపాడులోని సరస్వతీ ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు ప్రత్యేక అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆయా దేవాలయాలకు పెద్దఎత్తున తరలి వచ్చి వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. కుంకుమార్చన, అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా దేవాలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.


ప్రత్యేక అలంకరణలో గాయత్రి అమ్మవారు


లలితమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ర్యాగింగ్ భూతాన్ని తరిమివేద్దాం : వీసీ

ఎస్కేయూ: ర్యాగింగ్ భూతాన్ని తరిమివేసి ఎస్కేయూను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దుతామని వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూలో భారత జాతీయ విద్యార్థి సంఘం(ఎన్ఎస్‌యూఐ)ఆధ్వర్యంలో వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు.



పెద్దవడుగూరు, యాడికిలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్న అధికారులు, రైతులు

ఎన్టీఆర్ గృహాల మంజూరుకు గ్రామసభలు

తాడిపత్రిరూరల్ : మండలంలోని తేరన్నపల్లి, దిగువపల్లి గ్రామాల్లో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చలపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ గృహాల మంజూరుకు గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసాధికారిక సర్వేలో ఇళ్లు లేనివారు ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. లబ్ధిదారుల జాబితా వచ్చిందన్నారు. ఎంపికైన లబ్ధిదారుల్లో అర్హులు ఎవరని విచారణ చేసి పేర్లు నమోదు చేస్తామన్నారు.

పెద్దవడుగూరులో : అర్హులైనవారికి ఎన్‌టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని ఎంపీపీ దేవమ్మ అన్నారు. మండలంలోని లక్షుంపల్లి గ్రామంలో ఎంపీపీ దేవమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇళ్లలేని వారిని గుర్తించి మం జూరు చేయించడంతో పాటు త్వరగతిన ఇళ్లు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లు మంజూరు కావాలంటే అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రజలవద్దకే ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. ప్రజల వద్ద నుంచి 350 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు మాధవి, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ, శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ అలివేలమ్మ, టీడీపీ నాయకులు బాలిరెడ్డి, నాగరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

యాడికిలో : ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసేందుకు సొంత ఇల్లు లేని అర్హుల జాబితాను తయారు చేస్తున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలపరిధిలోని కమలపాడు గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. గతంలో చేసిన సాధికారిక సర్వే వివరాల ఆధారంగా లబ్ధిదారులు సొంతింట్లో, లేక అద్దె ఇంట్లో ఉంటున్నారా అని ఆరాతీశారు. కార్యక్రమంలో సర్పంచు భీమేశ్వరరెడ్డి, వీఆర్వో సుధాకర్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు పంపిణీలోనూ కక్కుర్తి!

● ట్యాంకర్ల ద్వారా అరకొరగా నీటి సరఫరా ● పని చేయని జీపీఎస్ ● బోర్లు వేయకుండానే నిధుల స్వాహా

పుట్లూరు : ప్రజలు తాగే నీటిలోనూ కొందరు కక్కుర్తి పడుతున్నారు. తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ట్యాంకులతో నీటిని సరఫరా చేస్తోంది. సకాలంలో వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. మండలంలో తాగునీటి కష్టాలు అధికమయ్యాయి. వీటి ని ఆసరాగా చేసుకున్న కొందరు సర్పంచులు, నా యకులు తక్కువ ట్యాంకులు సరఫరా చేసి రికార్డుల్లో ఎక్కువ సరఫరా చేసినట్లు బిల్లుల కాజేస్తున్నారు. మండలవ్యాప్తంగా 42 గ్రామాలు ఉండగా 16 గ్రామాల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రతినెలా రూ.15లక్షలు నీటికోసం వెచ్చిస్తున్నా ప్రజల దాహార్తిని తీర్చలేకున్నారు. ప్రతి మనిషికి 40 లీటర్లు, పశువులకు 20 లీటర్ల చొప్పున నీటిని అందించాల్సి ఉంది. ఎక్కడా సంపూర్ణంగా అందించిన దాఖలాలు లేవు.


ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న ప్రజలు

తాగునీటిని సరఫరా చేసే గ్రామాలివే..: మండలంలోని అరకటవేములకు 8 ట్యాంకులు, సూరేపల్లికి 5, గొల్లపల్లి 5, కడవకల్లు 12, చెర్లోపల్లి 6, కుమ్మనమల 2, కొండుగారికుంట 4, రంగమనాయునిపల్లి 5, తక్కళ్లపల్లి 6, పుట్లూరు 12, గోపురాజుపల్లి 4, కోమటికుంట్ల 16, గరుగుచింతలపల్లి 7, బాలాపురం 6, చింతలపల్లి 6, చింతకుంట 8ట్యాంకులు సరఫరా చేయాల్సి ఉంది. కానీ కొన్ని గ్రామాల్లో 2 ట్యాంకర్లు సరఫరా చేసి 4 ట్యాంకర్లు సరఫరా చేశామని, మరో గ్రామంలో ఒక ట్యాంకు సరఫరా చేసి 6 ట్యాంకర్ల సరఫరా చేశామని రికార్డుల్లో రాస్తున్నట్లు సమాచారం.

బోర్లు వేయకుండా రూ.లక్షలు వృథా : తాగునీటి అవసరాలను ఆసరాగా చేసుకున్న కొందరు ప్రజాప్రతినిధులు తమ గ్రామంలో నీరు పుష్కలంగా ఉన్నా బోర్లు మాత్రం వేయరు. బోర్లు వేస్తే ట్యాంకర్లతో రవాణా చేసేందుకు వీలుండదని వారి ఆలోచన. దీంతో అధికారులకు కుంటిసాకులు చెబుతున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ నిధులను సర్పంచ్‌లకే బదలాయించడంతో ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారనే విమర్శ ఉంది. నీటికోసం కేటాయించిన గ్రాంటును సర్పంచులు సిమెంటు రోడ్లు, మురుగుకాలువలు, ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు. నెలకు రూ.15లక్షల చొప్పున నీటికోసం ఖర్చుచేస్తున్నా ఉపయోగం లేదు. అధికారులు మాత్రం బోర్లు వేస్తామంటున్నా ప్రజాప్రతినిధులు సహకరించడంలేదని వాపోతున్నారు.

పనిచేయని జీపీఎస్ యంత్రాలు : గ్రామాల్లో తక్కువగా సరఫరా చేసి ఎక్కువ బిల్లులు పెట్టుకుంటున్నారన్న విమర్శలపై ప్రభు త్వం ట్యాంకర్లకు జీపీఎస్ యంత్రాలను అమర్చింది. వీటిని అమర్చిన కొద్దిరోజులకే పక్కన పెట్టారన్న ప్రచారం ఉంది. కొన్ని చోట్ల ఆ యంత్రాలను అమర్చకుండా సరఫరా చేస్తున్నారు. అధికారులు తనిఖీలకు వచ్చినపుడు మాత్రమే వాటిని అమర్చుతారని తెలిసింది.

త్వరలోనే బోర్లను వేయిస్తాం
ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులు

మండలంలో తాగునీటి సమస్య రాకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నాం. ఏ ఆరోపణలు నా దృష్టికి రాలేదు. వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. త్వరలోనే ప్రతిపాది త బోర్లు కూడా వేయిస్తాం. ఇప్పటికే పలు గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో బోర్లు వేయించాం. గ్రాం టు తక్కువగా ఉన్నందునే ఆలస్యమవుతోంది.

ధర్నాలు చేసినా స్పందించరు
సీపీఎం నాయకులు రామాంజి



తాగునీటి అవసరాల కోసం బోర్లు వేయాలని కార్యాలయాల ముందు ధర్నాలు చేసినా ఎవరూ స్పందించరు. తక్కళ్లపల్లి, అరకటవేముల గ్రామాల్లో సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నా రాజకీయ జోక్యం అవసరమా అంటూ ప్రశ్నిస్తున్నారు. బోర్లు వేయకుంటే మరిన్ని ఆందోళనలు చేస్తాం.

సినిమా గైడ్

ఉరవకొండ

మల్లేశ్వరి	:	ఫిదా
వెంకటేశ్వర	:	దువ్వాడ జగన్నాథమ్
బాలాజీ	:	గౌతమ్‌నంద

దోనేకల్లులో తల్లిపాల వారోత్సవాలు

విడపనకల్లు: మండలంలోని డోనకల్లు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రా ల్లో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపాలన్నారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లల్లో శారీరక పెరుగుదల ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు



మాట్లాడుతున్న ఎస్‌ఐ

ఉరవకొండ: కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్‌ఐ నాగే శ్‌బాబు పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. సీనియర్స్, జూని యర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉం డాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయ కులు వన్నూర్‌సాబ్, కృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, మణి, నవీన్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉరవకొండ: ప్రభుత్వ ఐటీఐ కళాశాల లో రెండవ విడతలో మిగిలి పోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నందకు మార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి వి ద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకో వచ్చున్నారు. ఈ నెల 15వ తేదీ సాయం త్రం 5 గంటలలోపు దరఖాస్తులను కళా శాలలో అందజేయాలన్నారు.

థ్యాంక్యూ కేశవ్ సార్ ..!

ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు

ఉరవకొండ: మండలకేంద్రంలో ఈ నెల 1వ తేదీన నిర్వహించిన జాబ్‌మే ళాలలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు థ్యాంక్యూ కేశవ్ సార్ అంటూ శుక్రవారం ప్లకార్డులను ప్రదర్శించారు. టీవీఆర్ ఎంట ర్‌ప్రైజెస్ కంపెనీలో 117 మంది ఉద్యోగా లు పొందినట్లు హెచ్ఆర్ తెలిపారు. వీ రందరూ తమిళనాడులోని తిరువళ్లూరు మొబైల్ అసెంట్ కంపెనీలో పని చేస్తార న్నారు. ఉద్యోగం పొందిన వారంతా శుక్ర వారం తమిళనాడుకు బయలుదేరారు. జా బ్‌మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిం చిన పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కుమార్, మండల తెలుగు యువత నాయకుడు చిన్నరాయుడు, నూర్, చెన్నకేశవులు, మణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన పయ్యావుల శ్రీనివాసులు

కూడేరు: మండలంలోని చోళసము ద్రం గ్రామానికి చెందిన టీడీపీ నాయ కుడు మురళి కుమార్తె వివాహానికి టీడీపీ నేత పయ్యావుల శ్రీని వాసులు శుక్రవారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్ చౌదరి, వీరాంజినేయులు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తమ్మినేని పవన్, కుసాల నాగరాజు, మల్లోబులు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, కవ్వకుంట్ల మారెప్ప, విజయ భాస్కర్ గౌడ్ తదిత రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రారంభం కాని ఆదర్శ వసతి గృహం

- నిర్మాణం పూర్తయినా అందుబాటులోకి రాని వైనం
- ఇబ్బంది పడుతున్న గ్రామీణ బాలికలు

వజ్రకరూరు: ఆదర్శ పాఠశాలలో వసతి గృహం పూర్తయినా దాన్ని ప్రారంభించకపో వడం గ్రామీణ బాలికలకు సమస్యగా మా రింది. ప్రభుత్వం గత సంవత్సరం రూ. 1.25 కోట్లను వెచ్చించి బాలికల వసతి గృహాన్ని ని ర్మించింది. ఈ భవనం పనులు పూర్తి అయి నా ప్రారంభించక పోవడంతో వృథాగా ఉం డిపోయింది. ఈ భవనానికి ప్రహరీ, తాగు నీటి తొట్టి ఏర్పాటు చేస్తే పూర్తి స్థాయిలో భవనాన్ని వినియోగించుకోవచ్చు. వసతి గృహం అందు బాటులో ఉంటే గ్రామాల నుంచి పాఠశాలకు ఆటోలు, బస్సుల్లో వచ్చే అవస్థలు తప్పుతాయని విద్యార్థినుల తల్లిదం డ్రులంటున్నారు.

ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న తొమ్మిది, పది, ఇంటర్ విద్యార్థినులకు వసతి గృహంలో ప్రవేశముంటుంది. 180 మంది చదువుకునే అవకాశమున్న ఈ ఆదర్శ వసతి గృహం ప్రారంభం కాకపోవడంతో విద్యార్థినుల తీవ్ర ఇబ్బం దులు పడుతూ బస్సులు, ఆటోలను ఆశ్రయిస్తూ పాఠశాలకు వస్తున్నారు.



ప్రారంభానికి నోచుకోని ఆదర్శ పాఠశాల నూతన వసతి గృహం

ప్రహరీ, తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది



గత ఏడాది నిర్మాణ పనులు చేపట్టి హాస్టలుకు పూర్తిస్థాయిలో భవనా న్ని నిర్మించారు. భవనానికి ప్రహరీ, తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. ఈ విష యంగా ఉన్నతాధికారులకు విన్నవించాం. వీలయినంత త్వరలో ఈ వసతి గృహాన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి.

- గంగాధర్, ప్రిన్సిపాల్

రోజా ఆటోలో ఇబ్బందే



ఆదర్శ పాఠశాలలో ఇంటర్ చదువుతు న్నా. మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో మా గ్రామం ఉంది. పాఠశాల కు ప్రతి రోజు ఆటోలోనే వెళ్తున్నా. ఆటో రాకపోతే ఆ రోజు పాఠశాలకు వెళ్లడం మానుకోవాల్సి వస్తోంది. వసతి గృహం ప్రారంభమైతే ఈ బాధలు తప్పుతాయి.

- భరణి, ఇంటర్ విద్యార్థిని

కాలినడకన వచ్చి బస్సు ఎక్కాలి



వీసీ ప్యాపిలి తండా నుంచి రోజు బస్సు కోసం ఉరవకొండ-గుంతకల్లు ప్రధాన రహదారి వరకూ నడచి వచ్చి బస్సు ఎక్కాల్సి వస్తోంది. ఇలా రావడం రోజూ ఇబ్బందే. వసతి గృహం ప్రారంభమైతే బస్సు, ఆటోల కోసం నిరీక్షణ తప్పుతుంది. అధికారులు స్పందించి వసతి గృహాన్ని ప్రారంభించాలి.

- అమరీ బాయి, ఇంటర్ విద్యార్థిని

ఘనంగా వరలక్ష్మి వ్రతం

ఉరవకొండ: మండల కేంద్రంలోని ఈశ్వరమ్మ దేవాలయంలో శుక్ర వారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర మ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళ లు పెద్ద సంఖ్యలో వచ్చి అ మ్మవారిని దర్శించుకు న్నారు.



అమ్మవారిని అలంకరించిన దృశ్యం, బెళుగుప్ప తండాలో పూజాలంకరణలో మహాలక్ష్మి దేవి

బెళుగుప్ప: మండలం లోని బెళుగుప్పతండాలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. మండల ంలో బెళుగుప్ప తండాలో మాత్రమే మహ లక్ష్మి ఆలయం ఉండడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లి పూజల్లో పాల్గొన్నారు. బెళుగుప్పలోని కొల్హాపురి మహాలక్ష్మికి కూడా పూజలు నిర్వహించారు.

రైతులకు జిప్సం పంపిణీ

వజ్రకరూరు: స్థానిక వ్య వసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు శు క్రవారం జిప్సంను పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు లను వ్యవసాయ అధికా రులకు చూపి రెండు బస్తా ల జిప్సం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏఓ మధుకర్ మాట్లాడుతూ రైతులు చౌ డు భూముల్లో జిప్సం చల్లుకోవాలన్నారు. దీంతో పంటలు బాగా పండుతాయన్నారు. మండలానికి 50 టన్నుల జిప్సం వచ్చిం దన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భరత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జిప్సం పంపిణీ చేస్తున్న ఏఓ

నేడు సంజప్పతాత రథోత్సవం

ఉరవకొండ: మండలంలోని మోపిడి గ్రామంలో శనివారం సంజప్ప తాత రథో త్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమి టీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. రథోత్సవం సందర్భంగా ఉద యం గంగపూజ, గణపతి పూజ, కలశ స్థాపన, సంజప్ప తాత విగ్రహానికి పం చామృ తాభిషేకం నిర్వహిస్తామన్నారు. సామూ హిక వివాహాలు జరుగుతాయ న్నారు.

రాతి దూలం లాగుడు పోటీలు

సంజప్ప తాతా రథోత్సవం సందర్భం గా రాతి దూలం లాగుడు పోటీలు నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. గెలుపొందిన వృషభాల య జమానులకు మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు, మూడవది రూ. 5 వేలు అందజేస్తామన్నారు.

గడేకల్లులో రైతు సదస్సు

విడపనకల్లు: మండలంలోని గడేక ల్లు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ సద స్సు కార్యక్రమాన్ని తహసీల్దారు శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు శంకరయ్య మా ట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించే దుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. భూ సమస్యలపై అర్జీలు ఇస్తే పరిష్కరిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్ పంపిణీ



వజ్రకరూరు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



అంతరగంగ గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

వజ్రకరూరు: సానిక కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు శుక్ర వారం ఎమ్మార్ టీకా వేశారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు తీ సుకుని వచ్చి ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించు కోవాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. కా ర్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓలు శ్రీరాములు, వెంకటే శ్వర్లు, సూపర్‌వైజర్లు మెహరున్నిసా, శ్రీనివా సులు, ఆరోగ్య కార్యకర్తలు పద్మావతి, గాయ త్రి, గ్రేసి, పద్మలత, సుకన్య జ్యోతి, లక్ష్మి, ఆరో గ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కూడేరు: చిన్నారుల్లో మీజిల్స్, రూబెల్లా వ్యాధి రాకుండా ఎంఆర్ వ్యాక్సిన్ ఎంతో ఉ పయోగపడుతుందని డాక్టర్ తిప్పయ్య చిన్నా రులు తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవా రం మండలంలోని అంతరగంగ, అరవకూరు, బ్రాహ్మణపల్లి, గొట్టుకూరు లెప్రసి కాలనీ తదితర గ్రామాల్లో ఈ వ్యాక్సిన్ చిన్నారులకు వేశారు. ఆయా గ్రామాల్లో తొమ్మిది నెలల సంవ త్సరాల పిల్లల నుండి 15 సంవత్సరాల వయ స్సుగల పిల్లల వరకు వ్యాక్సిన్ వేయించుకో వాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో దాదాపు 220 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ తిప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయనతోపాటూ సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు నాగేంద్రప్రసాద్ సరోజమ్మ, శాంతకుమారి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.